


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

16-11-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 286, పేజీలు : 10+4 వెల : 6.50


**జమ్ము లోయలో పడిన బస్సు: 36 మంది మృతి**

**కేదార్‌నాథ్ ఆలయం తలుపులు మూసివేత**

5లో

# పర్యాటకానికి కొత్తఊపు

## అంబేద్కర్ స్మృతివనంతో విజయవాడకు విశ్వఖ్యాతి

### విశాఖలో టన్నెల్ ఆక్వేరియం, స్కైటవర్

### తిరుపతి, గండికోట, విశాఖ, హార్సిలీహిల్స్‌లో ఒబెరాయ్ రిసార్ట్‌లు: సిఎం జగన్



**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పర్యాటక రంగరాన్ని అభివృద్ది చేయడం ద్వారా ఆర్ధికంగా ఆదాయాన్ని వృద్ది చేసుకోవడంతో పాటుగా ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామని సీఎం జగన్ స్పష్టం చేసారు.పర్యాటక అతిధేయ రంగాల్లో ఇప్పటికే ఏపీలో వివిధ ప్రముఖ హోటల్స్,రిసార్ట్ నిర్వహణా సంస్దలు సుమారు రూ.5వేల కోట్లు మేరకు పెట్టుబడులకు ముందుకు వచ్చినట్లు సమాచారం.ఈక్రమంలో ప్రతి గుర్తింపు ఉన్న పట్టణాన్ని, నగరాన్ని టూరిజంస్పాట్లుగా తీర్చిదిద్దాలని సీఎం జగన్ ఆదేశించారు. ఆయా నగరాల సుందరీకరణ, ఇతర దేశాల, రాష్ట్రాల ప్రతినిధులను ఆకర్శించే దిశలో నిర్మాణాలు చేయాలని ఆదేశించారు. ఆయా ప్రదేశాల్లోని నదులు, ఉపనదులు,ట్యాంకుల తీరాలను ఆధునీకరించి,ఉద్యానాలు ఏర్పాటు చేయాలని నిర్దేశించారు.అన్ని ప్రాధాన్యతఉన్న పుణ్యతీర్దాలున్న పట్టణాలు,నగరాల్లో భక్తులు,పర్యాటకులకు విశేష సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.అంతే కాకుండా టూరిజంకు సంబంధించి ప్రత్యేక కోర్సులు అందుబాటులోకి తీసుకుని వస్తున్నారు. అరకు,లంబసింగి లాంటి ప్రాంతాలను విశేషంగా అభివృద్ధి చేస్తారు.పర్యాటకులను ఆకట్టుకునే అవకాశాలున్న ప్రాంతాలన్నింటిని గుర్తించి వాటిని టూరిజం సెంటర్లుగా తీర్చిదిద్దుతున్నారు. పర్యాటక ప్రాంతాల్లో మౌలికవసతులు, రవాణా, బోటింగ్ సౌకర్యాల మెరుగుతో పాటు పర్యాటక హోటళ్ల నిర్వాహణను మెరుగుపర్చి ఆన్‌లైన్, సోషల్ మీడియా వేదికగా వాటికి మంచి ప్రాచుర్యాన్ని కల్పించేందుకు ప్రణాళికా బద్దంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.పరిశుభ్రతకు, భద్రతకు, ఆనందానికి, ఆహ్లాదానికి కేంద్రాలుగా పర్యాటక హోటళ్లను తీర్చిదిద్దుతామని, అవకాశం ఉన్నచోట్ల ఫ్లోటింగ్ రెస్టారెంట్లను, రోప్ వేలను ఏర్పాటు చేస్తామని, ట్రెక్కింగ్ సౌకర్యాన్ని కల్పిస్తామని, ఉభయ గోదావరి జిల్లాల్లో దీవులను ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి పరుస్తామని, ప్రస్తుతం ఉన్న పర్యాటక హోటళ్లను తీర్చిదిద్దుతామని, అవకాశం ఉన్నచోట్ల ఫ్లోటింగ్ రెస్టారెంట్లను, రోప్‌వేలను ఏర్పాటు చేస్తామని, ట్రెక్కింగ్ సౌకర్యాన్ని కల్పిస్తామని, ఉభయ గోదావరి జిల్లాల్లో దీవులను ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి పరుస్తామని, ప్రస్తుతం ఉన్న పర్యాటక ప్రాంతాలకు అదనంగా మరికొన్ని కొత్త ప్రాంతాలను గుర్తిస్తామని అన్నారు. విశాఖపట్టణం,తిరుపతి,గండికోట,హార్సి లీహిల్స్,పిచ్చుకలంకలో విఖ్యాత కంపెనీ ఒబెరాయ్ ఆధ్వర్యంలో రిసార్టులు ఏర్పాటు చేస్తామన్నారు. ఒబెరాయ్ విలాస్ బ్రాండ్‌తో రిసార్టులు, విశాఖపట్టణం శిల్పారామంలో హయత్ ఆధ్వర్యంలో స్టార్ హోటల్ కన్వెన్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ≫2



ఆటలో

# ప్రపంచకప్ ఫైనల్‌కు భారత్

**70 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌పై భారీ విజయం**

**వన్డే సెమీస్‌లో చెలరేగిన రోహిత్ జట్టు, కోహ్లీ, శ్రేయస్ శతకాల హోరు**



## చంద్రబాబు బెయిల్‌పై విచారణ నేటికి వాయిదా

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో విపక్షనేత చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టు విచారణను ఈ నెల 16కి వాయిదా వేసింది.బుధవారం ఈ కేసు విచారణ సమయంలో అప్పటికే హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు చంద్రబాబు కంటికి ఐవోఎల్ శస్త్రచికిత్స,ఆరోగ్య పరిస్దితి వివరాలను ఆయన తరపు న్యాయవాదులు ధర్మాసనానికి అందజేసారు.వైద్యుల సూచనల మేరకు నివేదికను న్యాయవాదులు మెమె ద్వారా హైకోర్టుకు సమర్పించారు.ఎ చంద్రబాబు కుడి కంటికిఇ శస్త్రచికిత్సను నిర్వహించాం,ఆయన కోలుకోవడానికి తప్పని సరిగా మందులు వాడాలి,ఐదు వారాల పాటు ఐ చెకప్ కోసం షెడ్యూల్ ఇచ్చాం, కంటికి 5 వారాలపాటు ఇన్‌ట్రా ఆక్యులర్ ప్రెజర్ చెక్‌చేసుకోవాల్సి ఉంటుంది.5 వారాలపాటు కంట్లో చుక్కల మందులు వేసుకోవాలి, చంద్రబాబు గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్నారు.గుండె పరిణామం పెరిగింది.గుండెకు రక్తం సరఫరా చేసే రక్తనాళాల్లో సమస్యలున్నాయి.మధు మేహం అదుపులోనే ఉంది. జాగ్రత్తలు పాటించాలి. ఆయనకు తగినంతవిశ్రాంతి అవసరం అనివైద్యులు తమ నివేదికలో ≫2

## గత పదేళ్లలో ఎపికి ఒరిగిందేమీ లేదు

### హక్కుల సాధన కోసం కేంద్రాన్ని డిమాండ్ చేయలేని రాష్ట్ర సర్కార్

### ఇడి, సిబిఐలంటే భయం వల్లనా?

### అమెరికాకు జూనియర్ పార్ట్‌నర్‌గా ఇండియాను తయారు చేసిన ప్రధాని మోడీ

### విజయవాడ ప్రజారక్షణ భేరి సభలో సీతారాం ఏచూరి



బుధవారం విజయవాడలో ప్రజారక్షణభేరి సభలో మాట్లాడుతున్న సీతారామ్ ఏచూరి,చిత్రంలో రాఘవులు, మధు తదితరులు

# విభజన హామీల అమలు ఏదీ?

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** అమెరికాకు జూనియర్ పార్టనర్‌గా ఇండియాను ప్రధాని నరేంద్రమోడీ తయారు చేసారని సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆరోపించారు.గత పదేళ్లలో ఏపీకి జరిగిందేమీ లేదని,విభజన హామీలు అమలు చేయడంలో కేంద్రం శ్రద్ధచూపాలేదన్నారు.కేంద్రంపై హక్కులసాధన కోసం రాష్ట్ర ప్రభుత్వాల పరంగా జరిగిన ఒత్తిడి లేదన్నారు.విజయవాడలో సీఎంఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజారక్షణ భేరి కార్యక్రమం జరిగింది. ఈ సందర్బంగా సీపీఎం పార్టీ కార్యకర్తలు,సానుభూతిపరుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జరిగింది. అనంతరం విజయవాడ ఎంబీ స్టేడియంలో జరిగిన ప్రజారక్షణభేరి బహిరంగ సబలో సీతారాం ఏచూరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేకవిధానాలను ఏపీలో స్థానిక పార్టీలు నిలదీయలేని స్థితిలో ఉన్నాయన్నారు.వారికి ఈడీ, సీబీఐ అంటే భయమా అని ప్రశ్నించారు. మోదీ అంటే రుచి ఉందా మీకు అని ఆయన ఏద్దేవా చేసారు.దేశవ్యాప్తంగా ప్రతి రోజు హింసాత్మక సంఘటనలు మహిళలపై జరుగుతున్నానయన్నారు.మణిపూర్ ఘటనలపై స్పందించిన దుర్మార్గపు స్థితిలో మోడీ ప్రభుత్వం ఉందన్నారు. పాలస్తీనా వారికి వారి దేశాలను ఇవ్వాల్సి ఉండాలన్నారు.ఈ విషయంలో ఇండియా తన వాదనను విన్పించలేని పరిస్థితుల్లో ఉందన్నారు.మోడీ అంతర్జాతీయంగా అమెరికన్ సామ్రాజ్యవాద దుర్మార్గాలకు మద్దతుదారుడిగా మారాడన్నారు.గవర్నర్‌లు శాసన సభ చట్టాలు తప్పు అనడం సరికాదని సుప్రీం కోర్టు స్పష్టం చేసిందన్నారు.తమళినాడు గవర్నర్ శంకరయ్యకు గౌరవ డాక్టరేట్ డిగ్రీ ఇవ్వడానికి ఫైలు పెట్టుకున్నాడన్నారు.శంకరయ్య ఇవాళ గౌరవ డాక్టరేట్ అందకుండానే మరణించారన్నారు. ఒక ప్రజల మనిషిని గౌరవించుకోవాల్సిన సంస్కారంలేని దిశలో కేంద్రం చేతిలో కీలు బొమ్మలు వంటి గవర్నర్లు వ్యవహరిస్తున్నారు.ప్రజా సంక్షేమ అంశాల విషయంలో గవర్నర్ల జోక్యం సరికాదన్నారు. ప్రజా ఉద్యమాలను బలపర్చడం ద్వారా మోడీని గద్దె దింపాలన్నారు.ఇప్పుడు ఉన్న అనాధికారిక అత్యావసర పరిస్థితి నుంచి బయటపడాలంటే మోడీని గద్దె దించాలన్నారు.ఇందిరాగాంధీ ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తూ ఎమర్జెనీ పెట్టారన్నారు.ప్రజలు ఆమెను ఓడించి ప్రజలు ప్రజాస్వామ్యాన్ని కాపాడారన్నారు.హెచ్‌డీపీ,జీడీపీలలో జి-20దేశాల్లో ఇండియా అందరికంటే కింద ఉందన్నారు.ఏపీకి విభజన సమయంలో 10యేళ్ల పాటు ప్రత్యేక హోదా అమలు చేస్తామన్న భారతీయ జనతాపార్టీ మాట తప్పిందన్నారు.రాష్ట్రంలో అసమానతలు లేని అభివృద్ధి కోసం సీపీఎం రూపొందించిన ప్రజా ప్రణాళికను ఈ సభలో సీతారాం ఏచూరి వేదికపై ఉన్న సీపీఎం నేతలందరితో కలిసి ఆవిష్కరించారు. సీపీఎం ≫2

## రాష్ట్రానికి తుఫాను గండం!

**విశాఖపట్నం, నవంబరు 15, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రానికి మిధిలీ తుఫాను గండం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. బంగాళాఖాతంలో అల్పపీడనం వాయుగుండంగా బలపడుతోంది. గురువారం నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనంగా మారే అవకాశం ఉందని, పశ్చిమ వాయువ్య దిశగా పయనించే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. గురువారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఇదీ పశ్చిమ- వాయువ్య దిశగా కదులుతూ వాయుగుండంగా మారే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. తుఫానుగా బలపడితే దీనికి మిధిలీ అని నామకరణం చేశారు. ఈ సారీ తుఫానుకు పేరును మాల్దీవులు సూచించింది. ఈ మిధిలీ తుఫాను వాయువ్యదిశగా పయనించి 16న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలోఆంధ్రప్రదేశ్ తీరానికి అనుకుని తీవ్ర అల ్పపీడనంగా మారుతుందని వాతావరణ సంస్థ తెలిపింది. ఈశాన్య దిశగా సాగి నవంబర్ 17న ఒడిశా తీరానికి అనుకుని వాయువ్య బంగాళాఖాతంలోకి తుపానుగా మారుతుందని హెచ్చరించింది.దీని ప్రభావంతో తీరంవెంబడి బలమైన గాలులు వీయనున్నాయి. ≫2



## పులివెందుల పునాదులు కదులుతున్నాయ్..

### టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్

**అమరావతి, నవంబర్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్‌కు కళ్లముందు తన దారుణ ఓటమి కన్పిస్తోందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. జగన్ ప్రజావిశ్వాసం కోల్పోయారని, చివరికి సొంతనియోజకవర్గం పులివెందులలో కూడ ప్రజలు అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. కడప జిల్లాలో పులివెందులలో జగన్ పునాదులు కదులుతున్నాయని అన్నారు. ఈ ఫ్రస్టేషన్‌లో జగన్ అక్రమ కేసులతో టిడిపి నేతలను అరెస్టు చేస్తున్నారని మండిపడ్డారు. కడప జిల్లాలో ప్రొద్దుటూరు టిడిపి ఇన్‌చార్జి ప్రవీణ్‌కుమార్ రెడ్డి పులివెందుల ఇన్‌చార్జి బిటెక్ రవిల అరెస్టుతోనే ప్రతిపక్షం అంటే జగన్ ఎంతగా భయపడుతున్నారో అర్థమవుతోందన్నారు. పులివెందులలో టిడిపి ≫2

# అభివృద్ధి గడ్డగా పౌరుషాల పల్నాడు



### రూ.340కోట్లతో వరికపూడిశెల ఎత్తిపోతలకు శంకుస్థాపన

### దశలవారీగా మాచర్ల, వినుకొండ, ఎర్రగొండపాలెం దాకా తీసుకెళ్తాం

### మాచర్ల బహిరంగ సభలో సిఎం జగన్

**అమరావతి, నవంబర్15, ప్రభాతవార్త ప్రతినిధి:** పౌరుషాల పల్నాడు గడ్డను అభివృద్ధి గడ్డగా మారుస్తామని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. పల్నాడుకు కృష్ణమ్మ జలాలు అందించబోతున్నామని ఆయన తెలిపారు.పల్నాటిసీమ రూపురేఖలను సమూలంగా మార్చే దిశగా అడుగులువేస్తూ పల్నాడుజిల్లా మాచర్ల వద్ద వరికపు డిశెల ఎత్తిపోతల పథకం పనులకు శంకుస్థాపన చేశామని పేర్కొన్నారు. బుధవారం మాచర్ల నియోజకవర్గంలో వరికపుడిశెల ఎత్తిపోతల పథకం పనులకు ఆయన శంకుస్థాపనచేశారు. ఈసందర్భంగా సిఎం మాట్లాడారు. ఎలాంటి అనుమతులు లేకుండా గత పాలకులు ఈ ప్రాజెక్టును చేపట్టారని అన్నారు. ప్రస్తుతం అన్ని అనుమతులువచ్చిన తర్వాతే ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశామని సిఎం తెలిపారు. ఏదైనా పనిచేయాలంటే పాలకులకు చిత్తశుద్ధి ఉండాలని సిఎం తెలిపారు. ఈ ప్రాజెక్టును దశలవారీగా మాచర్ల, వినుకొండ, ఎర్రగొండపాలెం వరకు తీసుకెళ్తామన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా మంచినీరు, సాగునీరు అందించబోతున్నామని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీతోపాటు మహిళా సాధికారతకు కృషి చేశామని సిఎం తెలిపారు. రూ. 2లక్షల 40వేల కోట్లు అక్క, చెల్లెమ్మల ఖాతాల్లోకి వెళ్లాయని, డిబిటి నాన్‌డిబిటి ద్వారా రూ.4లక్షల 10వేల కోట్లుఅందించామని ≫2

# పోరాట యోధులు మన గిరిజన వీరులు

**అరకులోయ, నవంబర్ 15, ప్రభాతవార్త:** గిరిజనులు ఆర్థికాభివృద్ధి, శ్రేయస్సుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ సూచించారు. బుధవారం అరకులోయలో పర్యటించిన గవర్నర్ రవ్వలగుడ క్రీడా మైదానం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగసభ వద్ద బిర్సా ముండా జయంతి సందర్భంగా జన జాతీయ గౌరవ్ దివస్, విక్షిత్ భారత్ సంకల్ప యాత్రను లాంఛనంగా ప్రారంభించారు. ఇదే కార్యక్రమాలను ప్రధాన మంత్రి నరేంద్ర మోది జార్ఖండ్ రాష్ట్రంలోని కుంతిలో ప్రారంచగా, అరకు నుంచి ఆహుతులు ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించారు. అనంతరం గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ భగవాన్ బిర్సాముండా బ్రిటీష్ వలస వ్యవస్థ, దోపిడీ వ్యవస్థలకు వ్యతిరేకంగా పోరాడారని, విప్లవం కోసం పిలుపునిస్తూ బ్రిటిష్ అణిచివేతకు వ్యతిరేకంగా ఉద్యమానికి నాయకత్వం వహించారని తెలిపారు. జన జాతీయ గౌరవ్ దివస్‌ను గిరిజన సమాజాల అద్భుత చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని గుర్తు చేసుకోవడానికి పరిరక్షించడానికి, భారతీయ విలువలు ఆతిధ్యం, జాతీయ అహంకారాన్ని పెంపొందించడానికి గిరిజనులు చేస్తున్న కృషిని గుర్తించడానికి జరుపుకుంటున్నామని వివరించారు. ఈ సందర్భంగా బ్రిటిష్ పాలకులు గిరిజనుల భూముల దోపిడికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య పోరాటంలో త్యాగం చేసిన భగవాన్ బిర్సా ముండా ఇతర గిరిజన స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు అర్పించారని చెప్పారు. నేడు జార్ఖండ్ వ్యవస్థాపక దినోత్సవాన్ని కూడా జరుపుకుంటున్నందున జార్ఖండ్ ప్రజలకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా అలుపెరగని సాయుధ పోరాటాన్ని సాగించిన మన విప్లవ స్వాత ంత్ర్య సమరయోదుడు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజును కూడా ఈ సందర్భంగా స్మరించుకుందామని గవర్నర్ కోరారు. 1882 మద్రాసు అటవీ చట్టం ఆవాసాలలో ఆదివాసీల స్వేచ్ఛా సంచారాన్ని పరిమితం చేసిందని వారి జీవన విధానానికి ముప్పు కలిగించే పోడు అని పిలువబడే వారి సాంప్రదాయ వ్యవసాయాన్ని ఆచరించకుండా వారిని నిరోదించిందని, ఆ చట్టానికి ప్రతి స్పందనగా బ్రిటిష్‌వారిని అల్లూరి సీతారామరాజు వ్యతిరేకించారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక లక్ష 54లక్షల మంది అర్హులైన గిరిజన రైతులకు మూడు లక్షల 23 లక్షల ఎకరాల అటవీ భూమిపై యాజమాన్య హక్కులు కల్పించడం, మారు మూల గిరిజన ప్రాంతాల్లో 1087కిలో మీటర్ల మేర రోడ్లనిర్మాణాన్ని పూర్తి చేయడం గొప్ప విషయమన్నారు. గిరిజన పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ మంజూరు చేసిన 28 ≫2

### బిర్సాముండా, అల్లూరికి ఘనంగా నివాళులర్పించిన గవర్నర్ నజీర్

### గిరిజనులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచన



## డిసెంబరు 28 నుంచి జాతీయ పుస్తక ప్రదర్శన

3లో



భగవాన్ బిర్సాముండా గౌరవ్‌దివస్ సందర్భంగా పార్లమెంటు భవనం వద్ద గల ఆయన విగ్రహం వద్ద నివాళులర్పించిన రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, స్పీకర్ ఓం బిర్లా

# రాష్ట్రానికి తుఫాను గండం!

అగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా తమిళనాడులో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. చైన్నె తో సహా ఉత్తరాది జిల్లాల్లో రాబోవు మూడు రోజుల్లో పలు ప్రాంతాల్లో కుండపోతగా, మరికొన్ని ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురుస్తాయని హెచ్చరించారు. జాలర్లు చేపలవేటకు వెళ్లవద్దని సూచించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం పడమటిదిశగా ఈశాన్య దిశగా కదులుతూ గురువారం ఉదయం వాయుగుండంగా మారుతుందని వాతావరణ పరిశోధన కేంద్రం తెలిపింది. ఈ వాయుగుండం ఒడిశావైపు తీరం దాటే అవకాశాలు వల్ల రాష్ట్రంలో పలు ప్రాంతాల్లోనూ వర్షాలు పడనున్నాయి. సముద్రతీర జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో చెదురుముదురుగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రంలో ఈశాన్య రుతుపవనాల వల్ల అక్టోబరు నుంచి డిసెంబర్ వరకు భారీగా వర్షాలు కురవటం అనవాయితీ. ఈ రుతుపవనాల ప్రభావిత వర్షాలే భూగర్భ జలాల నీటి మట్టాన్ని పెంచి పంటలకు సాగుజలాలను సకాలంలో అందేలా చేస్తాయి.

# పర్యాటకానికి కొత్తఊపు

వివరించారు.తాజ్ వరుణ్ బీచ్ పేరుతో విశాఖలో మరో హోటల్, రిసార్టు అపార్ట్‌మెంట్ ఏర్పాటు చేస్తామన్నారు. విశాఖపట్టణంలో టన్నెల్ ఆక్వేరియం,స్కైటవర్ నిర్మాణం చేపడతామన్నారు. విశ్వవ్యాప్తంగా ఉన్న పర్యాటకులను ఆకర్షించే దిశలో మన రాష్ట్రంలో టూరిజం స్పాట్లున్నాయన్నారు. వాటిన్నంటిని అభివృద్ధి చేయాల్సిన అవసరముందన్నారు.ఆయా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసే దిశలో ట్రావెలింగ్,హోటల్,టూరిజం రంగాల్లో అనుభవమున్న సంస్థలనుంచి పెట్టుబడులను ప్రభుత్వం తీసుకోవాల్సి వుందన్నారు.పర్యాటక రంగపరంగా విజయవాడ నగరాన్ని అందంగా తీర్చి దిద్దుతామన్నారు.పర్యాటకులను అత్యధికంగా ఆకర్షించేందుకు అనేక కీలకాంశాలు విజయవాడ నగరంలోను,పరిసరాల్లో ఉన్నాయన్నారు.విజయవాడలో హయత్ ప్యాలెస్ సెంటర్‌ను ఏర్పాటు చేసిన విషయాన్ని గమనించాలన్నారు.భవానీద్వీపంలో సఫారీ ఏర్పాటు,నగర పరిసరాల్లోని ఇతర చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాంతాలను పర్యాటకులను ఆకర్షించేదిశలో అభివృద్ధి చేసేందుకు ఒక ప్రణాళికను రూపొందించాలని అధికారులను ఆదేశించారు.ఇప్పటికే విజయవాడ నడిబొడ్డున 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్నిఏర్పాటు చేయడంతో పాటు,అత్యాధునిక విద్యావనం అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.దీని వలన నగరం విశ్వవిఖ్యాతమవుతుందన్నారు.అనంతపురం జిల్లా పెనుగొండ జాగనిరి లక్ష్మినరసింహస్వామి ఆలయ వద్ద ఇస్కాన్ చారిటీస్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేసేందుకు సీఎం జగన్మోహనరెడ్డి ఇప్పటికే అనుమతినిచ్చారు,రాష్ట్రంలో సఫారీల అభివృద్ధికి అవకాశమున్న ప్రాంతాలను గుర్తించాలని సీఎం జగన్ ఆదేశించారు.ప్రకాశం బ్యారేజ్ బాండ్ అభివృద్ధికి అవకాశాలున్నాయా అనే దిశలో దృష్టిపెట్టాలన్నారు.

దక్షణాదిలో అత్యంత ప్రాధాన్యత గల పర్యాటక ప్రాంతంగా ఆంధ్రప్రదేశ్‌నుతీర్చిదిద్దేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశాలు జారీ చేసారు. విశ్వవ్యాప్తంగా ఇక్కడి టూరిజంలుంటే ఆంధ్రప్రదేశ్ గుర్తు వచ్చే విధంగా పర్యాటక ప్రాంతాలు అభివృద్ధి జరగాలని సీఎం జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.విశాఖపట్టణంలో లండన్ ఐ తరహా ప్రాజెక్టును ఏర్పాటు చేసే దిశలో దృష్టి పెట్టామన్నారు.రాష్ట్రాన్ని రూ.2868.6 కోట్లతో పర్యాటకరంగం పరంగా అభివృద్ధి చేస్తు స్వర్ణాంధ్రతెలుగు రాష్ట్రానికి పర్యాటకులు విస్తారంగా వచ్చే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఒక్కో ప్రాజెక్టు రూ.250 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేస్తున్నామన్నారు.

# విభజన హామీల అమలు ఏదీ?

రాష్ట్రకార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రధాన రాజకీయ పార్టీలో పదవులు, కుర్చీల కోసం ఆరాటపడుతున్నారన్నారు. వారికి ప్రజా సమస్యలు పట్టడం లేదన్నారు. ప్రజా సమస్యలపై ప్రణాళికను ముందుకు తీసుకుని వెళ్ళేందుకే ఈ ప్రజారక్షణ భేరీ కార్యక్రమన్నారు. ప్రజాసేవ లక్ష్యంగా సీపీఎం ముందుకు పోతొందన్నారు.రాష్ట్రానికి మోడీ ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి అమలు చేయకపోగా ప్రజల మధ్య చిచ్చుపెడుతుందన్నారు.మతోన్మాద విధానాలను ప్రతి ఘటించడంలో రాష్ట్రంలో ప్రధాన పార్టీలు విఫలమయ్యాయన్నారు.ప్రజలు కరువుతో అల్లాడుతుంటే ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని కార్పొరేట్ యాడ్ తరహాలో ప్రచారం చేసుకుంటున్నారు.నేను ప్రశ్నించడానికి రాజకీయాల్లోకి వచ్చామన్న పవన్ కళ్యాణ్ ఎందుకు మోడీని ప్రశ్నించలేకున్నారు.సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బివి రాఘవులు మాట్లాడుతూ దేశంలోను,రాష్ట్రంలోను కొనసాగుతున్న ఆరాచక విధానాలను వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు.సీపీఎం అధికార రాజకీయాలకన్నా ప్రజా సమస్యలపై పోరాటాలకు ప్రాధాన్యతను ఇస్తోంది.సీపీఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి మధు మాట్లాడుతూ దేశంలో నరేంద్రమోడీ క్షుద్ర రాజకీయాలు అంతం కావాలన్నారు.ఏపీలో ప్రజలకు పూర్తి స్థాయిలో సంక్షేమం అందాలన్నారు.సీపీఎం సీనియర్‌నేత అబ్దుల్ గఫూర్ మాట్లాడుతూ ప్రజల పక్షాన పోరాడే విషయంలో సీపీఎం రాజీలేని వైఖరిని స్పష్టం చేసారు.సీపీఎం అమరావతి ప్రాంతకార్యదర్శి చిగురుపాటి బాబురావు మాట్లాడుతూ వామపక్ష ప్రజా తంత్ర ఉద్యమాలకు ప్రజాదరణ గణనీయంగా ఉందన్నారు.ప్రజాపాలక వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలపై స్పష్టమైన కార్యచరణతో ముందుకు వెళ్తామన్నారు..పార్టీ నేత వి.ఉమామహేశ్వరరావుతో సహా పలువురు సీపీఎం నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.సీపీఎం ప్రజారక్షణ భేరీ సభ ప్రారంభానికి ముందుసభావేదికపై ప్రజా చైతన్యగీతాలాపనలు,వివిధ ప్రాంత సంప్రదాయక నృత్యాలు ప్రదర్శించారు.

# పులివెందుల పునాదులు కదులుతున్నాయ్..

స్పీడు పెరగటంతో తన మార్కు అక్రమ కేసులతో భయపెట్టే చర్యలకు దిగజారారని అన్నారు. రాష్ట్రంలో రోజుకో నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి అరెస్టు జగన్‌లో మొదలైన అలజడికి నిదర్శనం అన్నారు. కడప జిల్లా పులివెందులలో తీవ్రవర్షాభావంతో రైతులు బాధపడుతుంటే, వారి సమస్యపై దృష్టిపెట్టని సిఎం, ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులే తనకు ప్రాధాన్యం అన్నట్టు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. సిఎంగా ఉండి సొంత నియోజకవర్గ రైతుల సమస్యలు తీర్చలేని జగన్ చివరకు పులివెందుల ప్రజల నమ్మకాన్ని కూడ కోల్పోయారన్నారు. ప్రతిపక్ష నేతలపై కేసులపై రివ్యూలు పెట్టి మీరీ, అరెస్టులు చేయిస్తున్న జగన్ ముందు రైతాంగ సమస్యలపై దృష్టిపెట్టాలన్నారు. జగన్ పెట్టే ప్రతికేసు ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెంచుతుంది తప్ప ప్రజల పక్షాన తమ పోరాటాన్ని ఆపదని లోకేష్ పేర్కొన్నారు.



బుధవారం వరికపూడిశెల ఎత్తిపోతల పథకం నమూనాను పరిశీలిస్తున్న సీఎం జగన్

# అభివృద్ధి గడ్డగా పౌరుషాల పల్నాడు

తెలిపారు. కోవిడ్ సమయంలోనూ సంక్షేమ పథకాలఅందించామని పేర్కొన్నారు.

**దశాబ్దాల నీటి ఎద్దడి నివారణ..వరికపూడిశెల:** ఈ మాచర్ల నియోజకవర్గంలో పక్కనే నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఉన్నాకూడా సాగునీటికి, మంచినీటికి దశాబ్దాలుగా ఎద్దడి మన కళ్లెదుట కన్పిస్తున్నా ఏ ఒక్కరూ పట్టించుకున్న పరిస్థితులు లేవన్నారు. ఈరోజు పుట్టిన బిడ్డకు అందని తల్లిపాల మాదిరిగానే సముద్రంలో ప్రయాణిస్తున్నవారికి దక్కని గుక్కెడు మంచినీటి మాదిరిగానే ఇన్ని దశాబ్దాలపాటు కృష్ణమ్మ పక్కనే ఉన్న ఈ ప్రాంతానికి కృష్ణానది నీరు దక్కని పరిస్థితి ఈ ప్రాంతంలో ఉందన్నారు.. ఇవాళ రూ.340 కోట్లతో వరికపూడిశెల ఎత్తిపోతల ద్వారా పల్నాడును కృష్ణమ్మనీరు అందించటం జరుగుతుందని గర్వంగా చెబుతున్నానని అన్నారు. గతంలో మీరు గమనించే ఉంటారని,ఇదే పథకానికి గతంలోఎన్నికలకు కేవలం నెల ముందు గతపాలకులు 2019 ఫిబ్రవరి, మార్చిమాసాల్లో ఈ ప్రాజెక్టుకు ఎటువంటి అనుమతులు లేకపోయినా కూడా ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూమి, ఏమాత్రం ప్రొక్యూర్ చేయకుండానే ,అందరినీ మోసం చేసేందుకు టెంకాయ కొట్టారన్నారు. ఇదే ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి ఈ నెల 6వ తేదీన అటవీశాఖ నుంచి అనుమతులు వచ్చాయని, అలాగే అభయారణ్యం కావటం వల్ల నేషనల్ బోర్డు ఆఫ్ వైల్డ్‌లైఫ్ నుంచి కూడ ఈఏడాది మే నెలలో అనుమతులు వచ్చాయన్నారు.ఈప్రాజెక్టుకు అవసరమైన భూములను కూడ వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత, ప్రొక్యూర్ చేశామని తెలిపారు. అన్నిఅనుమతులు తీసుకొచ్చిన తర్వాత పనులు ప్రారంభిస్తున్నామని సిఎంతెలిపారు. ఈ లిఫ్ట్‌ను నాలుగు పంపులతో నాగార్జునసాగర్‌కు 40 కి.మీ ఎగువన నిర్మిస్తున్నామని, వరికపూడిశెల వాగు నుంచి రోజుకు 281 క్యూసెక్కుల చొప్పున మొదటి దశలో 1.57 టీఎంసీల నీటిని తరలించటం ద్వారా 25వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. ఈ లిఫ్ట్ ద్వారా 20వేలమంది జనాభాకు మంచినీరు అందించే మంచి జరుగుతుందన్నారు. దాదాపు రూ.340 కోట్ల వ్యయంతో ఈ ప్రాంతానికి నీటిని తీసుకొస్తే కార్యక్రమం జరుగుతుందని సీఎం జగన్ తెలిపారు. ఈ ప్రాంతానికి ఈ ప్రాజెక్టు ఎంత జొఫదమో పూర్తిగా తెలిసిన వ్యక్తులో నేను ఒకరిని అని సిఎం అన్నారు. ఈ ప్రాజెక్ట్ కాకుండా ఈ పల్నాడును, ఈ పౌరుషాల గడ్డను, అభివృద్ధి గడ్డగా మార్చటానికి స్వతంత్ర్యం వచ్చిన తర్వాత ఏడు దశాబ్దాలుగా ఎవరూ సాహసం చేయని విధంగా ఈప్రాంతానికి సంబంధించిన అభివృద్ధి మీద మీ బిడ్డ ప్రభుత్వం గత 53 నెలలుగా ప్రతి అడుగు వేస్తూ వచ్చామన్నారు. నేను విన్నాను,.. నేను ఉన్నానని మాటిచ్చి మీ బిడ్డ జగన్ చెబుతున్నాని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత చెప్పిన మాటను, ఇచ్చిన ఎన్నికల ప్రణాళికలను ఒక బైబిల్‌గా, ఖురాన్‌గా, భగవద్గీతగా భావించి, అక్కచెల్లెమ్మల ఐతకులో మార్పు తీసుకురావటానికి తపిస్తూ అడుగులు వేయటం జరుగుతోందన్నారు. మీ బిడ్డ ఏ పొత్తుల్ని నమ్ముకోలేదని అన్నారు.

# విచారణ నేటికి వాయిదా

వివరించారు.ఈ కేసు విచారణ సందర్భంలో సిఐడి తరపున అదనపు అడ్వొకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు విన్పించారు.ఈ కేసులో చంద్రబాబుకు బెయిల్ కోసం అనారోగ్యసమస్యలను సాకుగా చూపిస్తున్నారని ఆయన వాదించారు.కోర్టు కోరినట్లుగానే ఆయన ఆరోగ్యస్థితిపై వైద్యుల నివేదికను అందించామని,చంద్రబాబుకు పూర్తి స్థాయి బెయిల్ ఇవ్వాలని ఆయన తరపు న్యాయవాదులు హైకోర్టులో వాదించారు. ఉభయుల వాదనలు విన్న హైకోర్టు విచారణను గురువారానికి వాయిదా వేసింది. **కోడికత్తి కేసును ఈ నెల 23కు వాయిదా వేసిన ఏపీ హైకోర్టు:** సీఎం జగన్ విపక్షనేతగా ఉన్న సందర్భంలో ఆయనపై నాలుగున్నర ఏళ్ళ కితం విశాఖ ఎయిర్‌పోర్టులో కోడికత్తితో హత్యాయత్నం చేసిన కేసులో నిందితుడు శ్రీనివాస్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విచారణ హైకోర్టు ఈ నెల 23వ తేదికి వాయిదా వేసింది. నాలుగేళ్ళకుపైగా తనకు బెయిల్ మంజూరు చేసే విషయంలో కింద కోర్టులు ప్రతికూల నిర్ణయాలు తీసుకున్నాయని పిటిషనర్ తరపున అతని న్యాయవాదులు హైకోర్టుకు వివరించారు.తన కేసులో బెయిల్ మంజూరులో జాప్యం వలన మానసికంగా,శారీరకంగా ఇబ్బంది పడుతున్నట్లు తన న్యాయవాదుల ద్వారా కోడికత్తి కేసు నిందితుడు కోర్టుకు వివరించారు.ఈ కేసులో తదుపరి విచారణను వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:15/11/23

DAY - SINGAM SERIES Dr No:213
1st Prize Rs.100000/- 818278
2nd Prize Rs.7000/- 88638
3rd Prize Rs.3500/-
03139 07901 11247 31541 35267
46019 55291 69522 82012 98765
4th Prize Rs.200/-
0884 2425 3365 3999 4165 4890 6417
8806 9006 9941
5th Prize Rs.100/-
3110 3196 3203 5759 6466 7511 7595
8602 9356 9388
6th Prize Rs.50/-
0023 1623 2682 4555 6731 7694 8934
0129 1688 3016 4629 6790 7713 8966
0153 1774 3052 4710 6818 7952 9074
0180 1792 3285 5079 7158 7962 9153
0300 1845 3307 5227 7182 8084 9199
0386 1935 3309 5281 7303 8107 9555
0406 2123 3504 5529 7357 8110 9561
0409 2149 3564 5546 7360 8121 9747
0442 2237 3829 6222 7409 8378 9871
0586 2399 3944 6394 7469 8408 9889
0905 2405 3966 6453 7494 8525
1004 2524 4244 6494 7557 8783
1142 2562 4395 6501 7562 8872
1219 2594 4400 6594 7610 8883
1305 2606 4423 6703 7656 8922

DAY - KUIL SERIES Dr No:213
1st Prize Rs.100000/- 786149
2nd Prize Rs.7000/- 58477
3rd Prize Rs.3500/-
34007 35371 42439 45754 51913
68698 71547 85531 95962 97526
4th Prize Rs.200/-
1697 1874 2598 3144 3555 3700 6617
6751 7288 7842
5th Prize Rs.100/-
2249 3915 4737 6387 6727 7159 8426
8810 8819 9956
6th Prize Rs.50/-
0035 1809 3280 4952 6418 7911 9179
0039 1945 3324 4961 6471 7959 9213
0091 2145 3489 5006 6671 7961 9334
0445 2310 3617 5123 6714 7970 9453
0465 2509 3633 5162 6828 8054 9494
0536 2571 3658 5198 7178 8193 9635
0669 2605 3868 5304 7207 8488 9648
0705 2678 3953 5549 7377 8517 9729
0773 2823 3973 5636 7569 8710 9762
0975 2845 4086 5659 7598 8805 9899
1117 2858 4138 5783 7731 8842
1289 2953 4173 6061 7737 8961
1425 2988 4478 6103 7784 8994
1522 3087 4736 6218 7864 9047
1673 3247 4740 6296 7907 9081

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:15/11/23

DAY - ROSA SERIES Dr No:213
1st Prize Rs.100000/- 134915
2nd Prize Rs.7000/- 77980
3rd Prize Rs.3500/-
04212 07026 20037 29218 60766
65749 68081 80098 82028 84584
4th Prize Rs.200/-
1151 2241 3707 4981 5296 5509 5951
8460 8627 9427
5th Prize Rs.100/-
0262 1522 3396 5585 5926 6875 7109
7891 8269 8741
6th Prize Rs.50/-
0110 1197 3427 4756 6207 7638 9004
0111 1777 3607 4980 6310 7687 9034
0328 1820 3812 5161 6523 7807 9127
0335 1891 3832 5165 6526 7855 9199
0419 2054 3838 5269 6681 7873 9202
0493 2152 3878 5270 6711 7878 9224
0505 2157 4084 5592 6787 8071 9385
0593 2684 4093 5622 6913 8189 9555
0601 2715 4218 5731 6936 8266 9650
0618 2988 4288 5762 7032 8487 9753
0715 3087 4302 5771 7099 8488
0727 3088 4401 5911 7274 8573
0749 3102 4458 5967 7405 8745
1044 3260 4665 5975 7424 8811
1152 3325 4699 6024 7563 8837

DAY - DEAR SERIES Dr No:213
1st Prize Rs.100000/- 633636
2nd Prize Rs.7000/- 19428
3rd Prize Rs.3500/-
01775 08518 19061 20336 20591
29088 72876 73946 74405 77917
4th Prize Rs.200/-
2470 3171 4300 4481 5536 6181 6370
6706 7286 8459
5th Prize Rs.100/-
0345 1033 2889 3794 5122 5302 7272
8790 9504 9732
6th Prize Rs.50/-
0137 1584 3268 4428 6088 7239 9033
0201 1787 3508 4442 6262 7302 9209
0277 1829 3546 4539 6297 7392 9302
0663 2046 3651 4616 6395 7680 9399
0792 2061 3657 4881 6406 8069 9413
0812 2263 3716 4892 6514 8109 9427
0888 2485 3814 4966 6516 8174 9650
0908 2541 3910 5209 6530 8378 9811
1141 2555 4049 5318 6613 8418 9824
1240 2587 4109 5518 6634 8427 9930
1243 2866 4130 5549 6659 8510
1265 2921 4262 5599 6867 8633
1424 3028 4274 5704 6953 8654
1490 3036 4289 5895 6986 8850
1511 3092 4329 5945 7087 9009

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:15/11/23

DAY - THANGAM SERIES Dr No:213
1st Prize Rs.100000/- 528885
2nd Prize Rs.7000/- 09593
3rd Prize Rs.3500/-
15436 20289 39017 57764 59853
70279 78646 79078 84154 97587
4th Prize Rs.200/-
0899 1380 2121 2554 3100 3135 4820
6373 6565 9913
5th Prize Rs.100/-
1880 1907 2064 2381 4116 5497 6770
8495 9295 9377
6th Prize Rs.50/-
0038 1739 3057 4502 5847 7626 9335
0186 1780 3093 4589 5850 7852 9410
0390 1928 3237 4634 5916 7887 9473
0426 2001 3403 4640 6109 7925 9506
0451 2017 3408 4977 6272 7943 9513
0467 2123 3803 5029 6363 8146 9522
0840 2144 3902 5067 6448 8512 9601
0877 2260 3908 5199 6523 8524 9848
0895 2396 3959 5226 6690 8552 9856
1250 2454 4124 5235 6755 8643 9960
1326 2534 4131 5284 6995 8731
1363 2557 4190 5379 7058 8790
1435 2560 4224 5414 7308 8984
1544 2732 4259 5659 7365 9241
1586 2926 4321 5694 7622 9308

DAY - VAIRAM SERIES Dr No:72
1st Prize Rs.50000/- 386971
2nd Prize Rs.7000/- 59193
3rd Prize Rs.3500/-
25495 27749 34250 46107 47452
58362 62130 80080 87941 90565
4th Prize Rs.200/-
2066 3013 4585 4708 4890 5876 6484
6987 7965 8247
5th Prize Rs.100/-
0039 0924 1263 3130 5012 5220 6096
7644 9414 9793
6th Prize Rs.50/-
0250 1787 3437 5284 6243 7747 8950
0310 1820 3457 5366 6415 7754 9272
0313 1831 3514 5377 6556 7931 9408
0353 1938 3592 5409 6821 7966 9532
0356 2141 3687 5522 6966 8234 9726
0366 2178 3761 5532 6998 8274 9768
0552 2372 4140 5542 7091 8297 9794
0788 2626 4141 5633 7096 8385 9874
1004 2768 4448 5704 7406 8390 9882
1076 2961 4581 5814 7420 8505 9923
1126 3010 4755 5894 7455 8587
1148 3127 4821 5999 7473 8637
1163 3226 4829 6009 7478 8733
1282 3283 5116 6145 7564 8763
1577 3412 5210 6183 7731 8873

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:15/11/23

DAY - NALLANERAM SERIES Dr No:213
1st Prize Rs.50000/- 534187
2nd Prize Rs.7000/- 66391
3rd Prize Rs.3500/-
02827 22711 24489 37802 40565
54378 73380 85857 91586 94581
4th Prize Rs.200/-
0968 1386 2745 2883 2945 3457 7002
7707 7853 9539
5th Prize Rs.100/-
3201 4377 4634 5036 5358 5602 5932
6269 6410 8547
6th Prize Rs.50/-
0056 1600 3646 4960 6262 8091 9265
0064 1796 3661 4961 6357 8110 9298
0167 1848 3714 5204 6542 8189 9365
0239 1856 3861 5241 6605 8452 9417
0274 1915 3989 5287 6642 8573 9435
0435 1923 4100 5369 6801 8826 9448
0626 1944 4149 5374 6829 8830 9491
0629 2299 4312 5472 7041 8844 9569
0725 2419 4328 5542 7182 8922 9718
0753 2430 4546 5562 7238 9145 9918
0961 2451 4630 5770 7374 9162
0994 2852 4791 5870 7599 9163
1221 3209 4859 6093 7858 9172
1514 3526 4900 6111 7921 9181
1563 3528 4934 6199 7990 9213

DAY - MANI SERIES Dr No:72
1st Prize Rs.50000/- 831850
2nd Prize Rs.7000/- 12223
3rd Prize Rs.3500/-
05175 06368 15170 42719 49321
53783 61863 77366 79003 95817
4th Prize Rs.200/-
0269 2367 3174 3481 4847 5460 6758
7282 9260 9909
5th Prize Rs.100/-
0639 0876 0922 3625 4179 4273 4301
4816 4897 7381
6th Prize Rs.50/-
0078 1338 2489 4410 5971 7565 8998
0095 1359 2633 4560 6008 7663 9242
0099 1374 2790 4721 6089 8062 9301
0122 1393 3126 4800 6145 8071 9314
0422 1460 3258 4803 6233 8094 9554
0481 1744 3434 5099 6475 8255 9564
0515 1916 3454 5112 6500 8320 9584
0625 1922 3506 5148 6506 8401 9768
0691 2042 3640 5222 6643 8449 9817
0882 2128 3662 5267 6647 8475 9936
0913 2181 3992 5363 6710 8569
1009 2266 4016 5448 6949 8615
1077 2290 4141 5554 7221 8697
1159 2443 4156 5692 7229 8861
1268 2470 4208 5871 7398 8986

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:15/11/23

DAY - KUMARAN SERIES Dr No:213
1st Prize Rs.50000/- 332518
2nd Prize Rs.7000/- 45937
3rd Prize Rs.3500/-
23286 23946 39149 52075 70660
77167 79474 83381 88660 96905
4th Prize Rs.200/-
0927 2234 2841 3252 4102 5368 5683
6139 6670 8635
5th Prize Rs.100/-
0458 0495 1204 1637 1868 3439 3474
5965 7086 8852
6th Prize Rs.50/-
0032 2172 3553 4925 5685 6787 8205
0084 2181 3565 4993 5723 6896 8311
0210 2446 3575 5008 5761 7077 8651
0503 2481 3583 5048 5801 7393 8687
0620 2548 3745 5051 5809 7396 8741
0961 2620 3859 5077 5835 7462 8932
0974 3064 4046 5138 5885 7672 9490
1196 3082 4057 5161 5898 7811 9502
1413 3105 4116 5278 5927 7846 9542
1429 3161 4137 5409 5975 7944 9994
1573 3237 4143 5515 6157 7959
1945 3396 4552 5526 6389 7979
1946 3440 4627 5569 6620 7995
1980 3536 4790 5582 6624 8023
2071 3538 4911 5648 6625 8095

DAY - VISHNU SERIES Dr No:213
1st Prize Rs.50000/- 168451
2nd Prize Rs.7000/- 85631
3rd Prize Rs.3500/-
23238 30148 30567 51795 51858
64530 66420 68562 86389 93707
4th Prize Rs.200/-
1142 1557 2302 2490 3321 4255 4561
4922 6257 7882
5th Prize Rs.100/-
0193 0916 1189 1638 3759 6114 7031
7337 7531 7697
6th Prize Rs.50/-
0300 1687 3222 4105 5905 6949 8402
0397 1732 3260 4113 5924 6974 8475
0455 1887 3294 4153 5958 6978 8613
0484 2009 3408 4333 5984 7046 8733
0497 2181 3526 4462 6018 7048 8872
0502 2301 3621 4660 6043 7053 9006
0524 2388 3686 4827 6157 7091 9378
0658 2638 3734 4917 6194 7100 9886
1036 2754 3771 5098 6509 7266 9918
1058 2789 3876 5129 6515 7589 9957
1083 2825 3934 5487 6549 7600
1112 2902 3989 5617 6567 7712
1250 2912 4015 5802 6660 7908
1283 2937 4037 5813 6889 7939
1404 3181 4038 5895 6898 8272

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:15/11/23

SWARNALAXMI SERIES Dr No:213
1st Prize Rs.50000/- 454625
2nd Prize Rs.7000/- 19346
3rd Prize Rs.3500/-
14258 18906 24745 34742 45685
69632 73345 83675 91264 99425
4th Prize Rs.200/-
1753 2333 3185 5652 7511 9071 9356
9407 9745 9778
5th Prize Rs.100/-
0799 2031 2507 2733 3120 3484 4485
4624 4674 6483
6th Prize Rs.50/-
0145 2197 3098 4727 5805 7167 8659
0180 2288 3125 4760 5809 7369 8758
0200 2320 3397 4837 5906 7531 8795
0857 2361 3486 4841 6052 7537 8978
1020 2375 3531 4850 6062 7593 9053
1057 2511 3567 4913 6126 7838 9114
1131 2522 3644 4956 6263 7901 9297
1331 2547 3814 5026 6385 7970 9495
1355 2614 3884 5116 6400 8074 9760
1611 2753 3907 5118 6523 8182 9995
1716 2755 3939 5310 6632 8219
1733 2758 3984 5349 6652 8421
1758 2761 4082 5364 6795 8525
1768 3052 4147 5467 6804 8554
2165 3065 4362 5729 6850 8648

DAY - LION SERIES Dr No:72
1st Prize Rs.50000/- 929359
2nd Prize Rs.7000/- 64982
3rd Prize Rs.3500/-
13465 24705 39326 45454 46367
59317 68947 75891 88423 96810
4th Prize Rs.200/-
0617 1358 1780 5081 6938 7275 7376
7951 7968 8071
5th Prize Rs.100/-
0761 3055 3287 5719 6260 6271 6589
7211 9006 9827
6th Prize Rs.50/-
0404 1660 2680 4770 6256 7460 9073
0409 1671 2922 4773 6265 7545 9146
0580 1693 2945 4790 6379 7612 9171
0803 1730 2955 4897 6390 7665 9215
0907 1742 3119 5029 6438 7884 9221
0988 1831 3528 5115 6461 7920 9242
1009 1841 3569 5258 6733 8066 9320
1024 1894 3577 5384 6791 8297 9366
1142 1904 3663 5474 6952 8383 9790
1272 1982 3706 5492 7011 8617 9968
1302 2052 3764 5782 7091 8637
1321 2171 3768 5853 7208 8708
1403 2174 3836 5929 7381 8784
1455 2359 4583 6022 7424 8925
1527 2476 4619 6172 7457 9072

# పోరాట యోధులు మన గిరిజన వీరులు

ఏకలవ్య పాఠశాలల్లో ,24 గిరిజన ప్రాంతాల్లో స్థాపించబడ్డాయని తెలిపారు. ఈ సందర్భంగా మారుమూల పిహెచ్‌సి దారకొండకు రెడ్ క్రాస్ ద్వారా అందజేసిన అంబులెన్స్ ను గవర్నర్ ప్రారంభించారు. ఇదిలా ఉండగా ప్రసంగానికి ముందు గవర్నర్ తెలుగులో సంభోదించి అందర్నీ ఆకర్షించారు. మరో రెండు వాక్యాలు తెలుగులో మాట్లాడి ఆంగ్లంలో ప్రసంగాన్ని కొనసాగించారు. సభా ప్రాంగణానికి చేరుకునే ముందు సభాస్థలిలో ఒక మొక్కను నాటారు. అలాగే అక్కడ వన్ ధన్ మార్ట్, జిసిసి ఉజ్వల యోజన, సికిల్ సెల్ అనీమియా పరీక్ష కేంద్రం, చాయాచిత్ర ప్రదర్శన స్టాల్సును తిలకించారు. ఈ సందర్భంగా గవర్నర్ కు ఐటిడిఏ తరుపున జ్ఞాపికను బహుకరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ గిరిజన సాంప్రదాయాలు, హక్కులు పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు చేపడుతున్నాయని చెప్పారు. స్వాతంత్ర సమర యోధులు భగవాన్ బిర్సాముండా జయంతి సందర్భంగా భారత ప్రధాని గిరిజనాభివృద్ధికి ఇంకా మరిన్ని కార్యక్రమాలు అమలు చేయడానికి ప్రధామ మంత్రి యోచన చేస్తున్నారని చెప్పారు. బిర్సాముండా ఆదివాసీల హక్కులు కోసం బ్రిటిష్ వారిపై పోరాటం చేసారని చెప్పారు. దేశంలో 115 గిరిజన జిల్లాలు ఉన్నప్పటికీ అల్లూరి సీతారామరాజు జిల్లా కు రాష్ట్ర గవర్నర్ ముఖ్య అతిదిగా విచ్చేసారని తెలిపారు. గిరిజన ప్రాంతం అభివృద్ధికి కొత్త జిల్లాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు పోడు పట్టాలిచ్చి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 13 వేల ఐదు వంత రైతు భరోసా అందిస్తున్నట్లు చెప్పారు. గిరిజన ప్రాంతంలో మెడికల్ కాలేజి నిర్మాణం చేసి గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అబివృద్ధి సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఏజెన్సీలో కాఫీ సాగు, గిరిజన రైతులకు అటవీ హక్కు పత్రాలు పంపిణీ , రైతు భరోసా, ఉపాధి హామీ పనులు , రహదారుల నిర్మాణాలు , గృహ నిర్మాణ పథకాలను లబ్ధిదారులకు అందిస్తున్నామని చెప్పారు. జిల్లా లో మూడు ప్రచార వాహనాలు 430 గ్రామ పంచాయతీలలో పర్యటిస్తాయని చెప్పారు. జిల్లా లో 87 శాతం గిరిజన జనాబా ఉన్నారని చెప్పారు. రెండు లక్షల 50 వేల మంది పివిటిజి గిరిజనులున్నారని అన్నారు. అరకులోయ శాశన సభ్యులు చెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ నియోజక వర్గంలో 600 కోట్ల తో 317 రోడ్లు నిర్మించామని చెప్పారు. ఇంజరి, బూసిపుట్టు , గిన్నెల కోట, కుంతర్ల వంటి మారుమూల గ్రామాలకు రోడ్లు నిర్మించామని తెలిపారు. దుంబ్రిగుడ మండలంలో 17 కోట్లతో మూడు వంతెలను నిర్మించినట్లు చెప్పారు. రెండు వందల సెల్ టవర్లు ను నిర్మించి మారుమూల గ్రామాలకు కమ్యూనికేషన్ సదుపాయాలు కలిప్ంచామన్నారు. కొత్తగా డిఎస్‌సి ని నిర్వహించాలని కోరారు. కార్య క్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ జల్లిపల్లి సుభద్ర, పాడేరు ఎమ్మెల్యే కె భాగ్యలక్ష్మి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు జె మురళి , సంయుక్త కలెక్టర్ జే శివ శ్రీనివాసుల, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్, ఎస్పీ తుహిన్ సిన్హా, ఏఎస్పి ధీరజ్, ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్ కాస్టింగ్ సహాయ సంచాలకులు మహ్మమద్ సఫి, ట్రైకార్ డైరెక్టర్ ఇ రవీంద్రబాబు, ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అదికారులు వివిఎస్ ప్రభాకర్ రావు, ఎం వెంకటేశ్వరావు, డిఆర్‌పిఓ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపికి విజయశాంతి రాజీనామా

## 17న రాహుల్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్15:** రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీకి మరో షాక్ తగిలింది. ఇప్పటికే ఆ పార్టీ నుంచి మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి,ఏనుగు రవీందర్‌రెడ్డి తదితరులు కాంగ్రెస్ గూటికి చేరిన విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు ఆ జాబితాలోకి బిజెపి సీనియర్ నేత, మాజీ ఎంపీ విజయశాంతి చేరనున్నారు. తాజాగా బిజెపికి ఆమె రాజీనామా చేశారు.ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి తన రాజీనామా లేఖను పంపించారు. కాంగ్రెస్ నేతలు విజయశాంతితో ఫోన్‌లో మాట్లాడి కాంగ్రెస్ పార్టీలో చేరాల్సిందిగా సాదరంగా ఆహ్వానించినట్లు సమాచారం. పలువురు సీనియర్ నేతలు గురువారం ఆమె నివాసానికి వెళ్లి కాంగ్రెస్‌లో చేరాల్సిందిగా అధికారికంగా ఆహ్వానం పలుకుతారని సమాచారం. 17న రాహుల్‌గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రాహుల్ శుక్రవారం నుంచి తెలంగాణలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. తర్వాత ఆమె ఏఐసిసి జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 16-11-2023, గురువారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
తదియ మ.12.34, మూల రా.2.16
వ.రా.12.43-2.16,
దు.ఉ.9.58-10.44
2) మ.2.30-3.15
శుభసమయం ఉ.7.50-8.20 విశాఖ కార్తె
రాహుకాలం మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఈ రోజు మీ శక్తికి మించిన కార్యక్రమాలు నిర్వహించ వలసి వస్తుంది. అధికంగా శ్రమిస్తారు.

**వృషభం :** గౌరవనీయ స్థానాలలోని వారితో సాన్నిహిత్యం ఏర్పడుతుంది. దైవ దర్శనం

**మిథునం :** స్థిరాస్తి వ్యవహారాలు సానుకూల పడతాయి. ఆర్థిక పరిపుష్టిని సాధించగలుగుతారు.

**కర్కాటకం :** నిజమైన శ్రేయోభిలాషులు ఎవరన్నది తెలుసుకొనగలుగుతారు.

**సింహం :** వ్యాపారస్తులకు మధ్యస్తంగా ఉంటుంది. అసత్యమైన ఆరోపణలను త్రిప్పికొట్టగలుగుతారు.

**కన్య :** ధైర్యసాహసాలను కనబరుస్తారు. దృఢసంకల్పంతో అడుగులు ముందుకు వేస్తారు.

**తుల :** కోర్టు కేసులు వాయిదాలలో ఉంటాయి. ఇతరుల నుండి వాగ్దానాలను తీసుకుంటారు.

**వృశ్చికం :** మీకు చెడు చేయాలనుకునే వారికి కాలం తగిన గుణపాఠం చెబుతుంది. బదిలీ సూచనలు.

**ధనుస్సు :** ఉన్నతాధికారుల మెప్పును సాధిస్తారు. బ్యాంక్ ఋణాలు మంజూరవుతాయి.

**మకరం :** మానసిక వత్తిడిని కలిగి ఉంటారు. ధన వ్యయాన్ని కలిగి ఉంటారు. అవకాశాలు లభిస్తాయి.

**కుంభం :** మనసుకు ఊరట కలిగించే శుభవార్తలను వింటారు. కీళ్ళనొప్పులు బాధించే సూచనలు.

**మీనం :** ఇంచుమించుగా అన్ని పనులు సానుకూల దిశలోనే ఉంటాయి. స్వగృహ యోగ సూచన.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# జగన్మోహన్‌రెడ్డి పాలనకు త్వరలోనే చరమ గీతం

## - మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు

**విశాఖపట్నం నవంబర్ 15, ప్రభాతవార్త** కడపలో కూడా పునాదులు కదులు తుంటే ప్రొద్దుటూరు ప్రవీణ్‌కుమార్ పై అక్రమ కేసులు మరువక ముందే పులివెందల ఇన్‌చార్జి బీ టెక్ రవి లు పై అక్రమ కేసులు , చంద్రబాబు నాయుడు అరెస్టుని ఖండిస్తూ ప్రజలు ఎలా రోడ్ పైకి వచ్చారో చూశాక కూడా




జగన్మోహన్‌రెడ్డికి బుద్ధి రాలేదని అతి త్వరలో జగన్మోహన్‌రెడ్డి పాలనకు చరమ గీతం పాడే రోజు వుందని మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. 10సంవత్సరాలు బెయిల్ పై వుండి ముఖ్యమంత్రి అయ్యాడు అని తన మురికి అందరిపై వుండాలి అనే ఉద్దేశ్యంతో చంద్రబాబునాయుడు పై అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేశారన్నారు. జగన్మోహన్‌రెడ్డికి అబద్రత భావం చాలా ఎక్కువ గా ఉందన్నారు. సంక్షేమ పథకాలు ప్రారంభించిన ఘనత టీడీపీకీ వుందన్నారు. సంపద సృష్టించి పేద వాడికి పంచాలి అనేది టీడీపీ ఆలోచన , సంపద సృష్టించి పేద వాడికి పంచాలి అనేది టీడీపీ ఆలోచన అని అన్నారు. సంపద వద్దూ అప్పులు చేసేద్దాం అనేది వైసీపీ నిర్ణయం సంక్షేమ పథకాలు అమలు పై సవాల్ ఎవరైన డిబేట్ కి రండి నవరత్నాలు 99శాతం అమలు చేశామని చెప్పడం బూటకం అని అమ్మ వడి ఎంత మంది వున్నా అందరికీ అని చెప్పి ఇప్పుడు ఒక్కరికే ఇస్తున్నారు. 15వేలు కు 2 వేలు తగ్గించారు. పెన్షన్ లు 200వుండగా 1800పెంచి 2000 చేసుకున్నాం....దానిని జగన్ 2750కి మాత్రమే పెంచారు. అందరికీ ఇళ్ల పేరిట 7000కోట్లు వైసీపీ నేతలు మింగేశారన్నారు. 16లక్షల మంది కీ ఫీజ్ రీయెంబరె స్మెంట్ ఇస్తే జగన్ 9లక్షలు మందికి మాత్రమే ఇచ్చారన్నారు. మద్యపాన నిషేదం కి తూట్లు పొడిచారు జలయజ్ఞం ఆనాడు చంద్రబాబు నాయుడు ఇరిగేషన్ కి 62వే లకోట్ల రూపాయలు టీడీపీ హయాంలో ఖర్చు పెట్టాం, ప్రతి సోమవారం పోలవరం కి కేటాయించిన 72శాతం పూర్తి చేస్తే జగన్ ప్రభుత్వం ఒక్క శాతం కూడా చేయలేదు. ఆరోగ్య శ్రీకి కూడా తూట్లు పొడిచారు. అర్నాబ్ గో స్వామి వంటి జర్నలిస్టుకి అనర్గళంగా సమాధానం చెప్పిన మా నాయకుడు లోకేష్ భాషపై జగన్ మోహన్‌రెడ్డి కామెంట్స్ చేయడం విడ్డూరంగా వుందన్నారు. జగన్ అయితే ఒక్క ప్రశ్నకకి కూడా సమాధానం చెప్పలేదు ఈనెల 27నాటికి హాస్పిటల్ ల బిల్లు లు పే చేయకపోతే ఆరోగ్య శ్రీ వైద్యం ఆపేస్తామని చెప్పారు. అంటే పరిస్థితి అర్థం అవుతుందన్నారు.ఏపీ హేట్స్ జగన్ పోస్టర్ ని ఆవిష్కరించిన టీడీపీ, జనసేన పార్టీలు టీడీపీ జనసేన ఉత్తరాంధ్ర సమన్వయక సమావేశం ఏర్పాటు చేశారు. ఆరు అంశాలు మ్యానిఫెస్టోలో పెట్టాం దాని ప్రకారం ఇంటి ఇంటికి తిరిగి ప్రచారం చేస్తాం అని అన్నారు రాష్ట్ర వ్యాప్తంగా 25లక్షల దొంగ ఓట్లు వున్నాయి, అని ఎలక్షన్ కమిషన్ చెప్పిందన్నారు. దీనిపై టిడీపీ జనసేన ప్రత్యేక దృష్టి సారించాం...అధికారులు కలుస్తాం దొంగ ఓట్లు తొలగించేలా చర్యలు తీసుకుంటాం అని వివరించారు.



## జీయర్‌ను కలిసిన పాపా రాయుడు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , నవంబర్ 15, ప్రభాతవార్త :
విజయవాడలో శ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామిని ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల వికాస్ తరంగిణి అధ్యక్షులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపా రాయుడు బుధవారం కలిశారు. స్వామి వారి తిరు నక్షత్రం సందర్భంగా స్వామి వారిని కలిసి ఆశీస్సులు అందుకున్నారు. జియ్యర్ స్వామి వారి జన్మస్థలం మండపేట మండలం ఆర్తమురు కావడంతో స్వామి వారు గ్రామ యోగక్షేమాలు పాపా రాయుడిని అడిగి తెలుసుకున్నారు. పేరు పేరున అక్కడి వారిని అడిగారు. గ్రామం సుభిక్షంగా ఉంటుందని జియ్యర్ స్వామి ఆశీర్వదించారు.

# తిరుమల సమాచారం

## స్వర్ణరథంపై సిరులతల్లి

**తిరుపతి,నవంబర్ 15 ప్రభాతవార్తప్రతినిధి :** శ్రీమహాలక్ష్మి అంశమైన తిరుచానూరులో కొలువైన పద్మావతిదేవి కార్తీకబ్రహ్మోత్సవాల్లో బుధవారం సాయంత్రం సిరులతల్లి స్వర్ణరథాన్ని అధిరోహించి భక్తులకు దర్శనభాగ్యమిచ్చారు. సంధ్యా సమయంలో చల్లటిగాలులు వీస్తుండగా స్వర్ణరథోత్సంపై శ్రీవారిదేవేరి పద్మావతి వేంచేపుచేసి దర్శనమివ్వడంతో మహిళా భక్తులు గోవింద నామస్మరణలతో భక్తిని చాటారు. దాసభక్తుల నృత్యాలు ఆకర్షణీయంగా కనువిందుచేశాయి. స్వర్ణరథంమీద కొలువుదీరి ఊరేగిన అమ్మవారిని దర్శించిన భక్తులు గోవిందనామంతో పునీతులయ్యారు. స్వర్ణరథాన్ని మహిళా భక్తులు అశ్వాలుగా లాగారు. స్వర్ణరథోత్సవంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సతీమణి, జెఇఒ వీరబ్రహ్మం దంపతులు,ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజన్, ఈఈ నరసింహ



మూర్తి, డిప్యూటీ ఈఈ రామ్మూర్తి, విజిఒ బాలిరెడ్డి, సూపరింటెండెంట్ వాణి, భక్తులు ,మహిళా ఉద్యోగినులు తదితరులు పాల్గొన్నారు.

## గరుడవాహనంపై గజలక్ష్మి



**తిరుపతి,నవంబర్ 15 ప్రభాతవార్తప్రతినిధి :** శ్రీవేంకటేశ్వరస్వామి దేవేరి శ్రీపద్మావతిఅమ్మవారు కార్తీక బ్రహ్మోత్సవాల్లో బుధవారం రాత్రి తనకెంతో ఇష్టమైన గరుడవాహనాన్ని అధిరోహించి భక్తులను కటాక్షించారు. 108వైష్ణవ దేశాలలో ఎంతో ప్రాధాన్యత ఉన్న గరుడసేవకు భక్తులు అశేషంగా తరలిరావడం పరిపాటి.పద్మావతి అమ్మవారు కొలువైన తిరుచానూరు ఆలయ మాడవీధులు భక్తులతో నిండిపోయాయి. వేలాదిమంది రావడంతో టిటిడి అధికారులు ,పోలీసులు ముందస్తు భద్రతా ఏర్పాట్లు చేయడంతో ప్రశాంతంగా ముగిసింది. గరుడవాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజులు, విఎస్ఒ బాలిరెడ్డి, పాంచరాత్ర ఆగమసలహాదారుడు శ్రీనివాసాచార్యులు, కంకణభట్టార్ మణికంఠస్వామి, అర్చకులు బాబుస్వామి, వేంపల్లి శ్రీనుస్వామి ,భక్తులు పాల్గొన్నారు. ఈ రోజు ఉదయం సర్వభూపాల వాహనంపై సర్వాంతర్యామి అలిమేలుమంగ ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు.

## 23నుండి అలిపిరిలో శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హోమం

**తిరుమల,నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిది** కలియుగ వైకుంఠవాసుడు శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన సప్తగిరులచెంత తిరుపతి అలిపిరిలోని సప్తగోప్రదక్షిణమందిరంలో ఈనెల 23నుండి నిర్వహించనున్న "శ్రీనివాస దివ్యానుగ్రహ విశేషహోమం"కోసం ఆన్‌లైన్‌లో టిక్కెట్లు విడుదల చేస్తోంది. తిరుమలతిరుపతిదేవస్థానం హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో హిందూ సనాతన ధర్మప్రచారంలో భాగంగా 23వతేదీ నుండి నిరంతరాయంగా జరపతలపెట్టిన ఈ విశేష హోమంలో పాల్గొనే భక్తులు వెయ్యిరూపాయలు చెల్లించి టిక్కెట్ కొనుగోలుచేయాలి. ఇందుకు గురువారం మధ్యాహ్నం 2గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్న పరిమిత టిక్కెట్లను భక్తులు "టిటిదేవస్థానమ్స్.ఎపి.జిఒవి.ఇన్"వెబ్‌సైట్‌లో బుక్‌చేసుకోవాలి. ఒక టిక్కెట్‌పై ఇద్దరిని అనుమతినిస్తారు. తొలివిడతగా జరుపతలపెట్టిన ఈ శ్రీనివాస దివ్యానుగ్రహ విశేషహోమం నిరంతరాయంగా కొనసాగుతుంది. లోకక్షేమం ఆకాంక్షిస్తూ అలిపిరి సప్తగోప్రదక్షిణ మందిరంలో ఈ హోమం కోసం టిటిడి ఏర్పాట్లు చేస్తోంది. ఈ హోమం కోసం చేపట్టిన ఏర్పాట్లు, పనులను బుధవారం సాయంత్రం టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఎస్వీవేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, డిప్యూటీ సిఎఫ్ శ్రీనివాస్, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఉద్యానవనవిభాగం ఉపసంచాలకుడు శ్రీనివాసులు పాల్గొని పరిశీలించారు. హోమం నిర్వహణ, భక్తులు సాఫీగా కూర్చునేందుకు వీలుగా తగిన ఏర్పాట్లు చేపడుతున్నారు.

## సోమవారాల్లో కార్తీకదీపోత్సవం

### 3వేలమంది గృహస్థులకు అవకాశం

**తిరుమల,నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం హిందూ సనాతన ధర్మప్రచారంలో భాగంగా పవిత్రమైన కార్తీక మాసంలో వచ్చే సోమవారాల్లో కార్తీక దీపోత్సవాల ఏర్పాట్లు భక్తిభావం ఉట్టిపడేలా ఉండాలని టిటిడి జెఇఒ సదాభార్గవి అధికారులను ఆదేశించారు. ఈనెల 20వతేదీ తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం వెనుక ఉన్న మైదానంలో కార్తీక దీపోత్సవాలు నిర్వహించనున్నామన్నారు. అలాగే నవంబర్ 27న కర్నూలులోని ఏపిఎస్‌పి మైదానంలో, డిసెంబర్ 11వతేదీ విశాఖపట్నంలోని ఆర్‌కె బీచ్‌లోని కాళీమాత ఆలయానికి ఎదురుగా దీపోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. రెండేళ్ళుగా దాతల సహకారంతో దీపోత్సవాలు నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది కూడా తిరుపతిలో 2వేలమంది, మిగిలిన రెండు చోట్ల 3వేలమంది గృహస్థభక్తులకు అవకాశం కల్పిస్తామని అంచనా వేస్తున్నామన్నారు. కార్తీకమాస సోమవారం దీపోత్సవాలు నిర్వహణపై బుధవారం పద్మావతి విశ్రాంతి గృహంలో తిరుమల ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, డిప్యూటీ ఇఒలు లోకనాథమ్, సుబ్రమణ్యం, విజిఒ బాలిరెడ్డి, ధార్మికప్రాజెక్టుల ప్రోగ్రామ్‌అధికారి రాజగోపాల్, డిప్యూటీ సిఎఫ్ శ్రీనివాస్, ఉద్యానవనవిభాగం డిడి శ్రీనివాసులుతో కలసి ఆమె సమీక్షించారు. పవిత్రమైన కార్తీకమాసంలో భక్తితో నిర్వహించే దీపోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులకోసం ఎస్వీబిసిలో ప్రత్యక్షప్రసారం చేస్తుందన్నారు. ఆయా రోజుల్లో సాయంత్రం 5.30గంటలకు స్వస్తితో దీపోత్సవం ప్రారంభమవుతుందని, అనంతరం దీపప్రశస్తి, విశ్వక్సేనపూజ,పుణ్యాహవచనం, విష్ణుసహస్రనామ పారాయణం, మహాలక్ష్మిపూజ, దీపలక్ష్మి నృత్యరూపకం, చివరగా కుంభ హారతితో రాత్రి 8.30గంటలకు దీపోత్సవం ముగుస్తుందని వివరించారు. ఈ కార్యక్రమాలు సజావుగా జరిగేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

## దేవేరి పద్మావతికి శ్రీవారి స్వర్ణపాదాలు

**తిరుమల,నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ధరించే స్వర్ణ పాదాలను తనదేవేరి పట్టపురాణి తిరుచానూరు పద్మావతిఅమ్మవారికి బ్రహ్మోత్సవాల్లో గరుడసేవకు అలంకరించేందుకు బుధవారం ఉదయం తిరుమలనుండి ఊరేగింపుగా తీసుకెళ్ళారు. ఆనంద నిలయంలో కొలువైన శ్రీనివాసుడుకి అలంకరించే స్వర్ణపాదాలను మంగళవాయిద్యాల నడుమ ఛత్రచామరలతో తిరుచానూరుకు పంపారు. ఈ స్వర్ణపాదాలను మొదట తిరుచానూరులోని పసుపు మండపంవద్దకు చేర్చారు. అక్కడ అర్చకులు ప్రత్యేక



## ప్రేమ పేరుతో వేధింపులు ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య పోలీసుల అదుపులో నిందితుడు

**విశాఖ క్రైం - ప్రభాతవార్త** విశాఖలో ప్రేమ వేధింపుల కారణంగా ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. ఈ విషాధ ఘటన పీఎం పాలంఎ పోలీస్ స్టేషన్ పరిధిలో సాయిరాం కాలనీలో బుధవారం తెల్లవారు జామున జరిగింది. స్థానికుల సమాచారం మేరకు విశాఖ నగరంలోని కొమ్మాది సాయిరాం కాలనీలో గుర్రం శ్రావణి తులసి (16) తల్లిదండ్రులతో ఉంటుంది. ఈమె చైతన్య కాలేజీలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతుంది. గత కొంత కాలంగా శ్రావణి తులసిని ప్రేమించాలంటూ భరత్ అనే యువకుడికి వేధిస్తూ వచ్చాడు. దీంతో ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు తమ కుమార్తె వెంట పడవద్దని భరత్‌ను మందలించారు. అయినప్పటికీ కూడా భరత్ పట్టించుకోకుండా శ్రావణి కళాశాలకు వెళ్లి వచ్చేటప్పుడు వెంటపడి వేధిస్తూ వచ్చాడు. దీంతో మనస్థాపానికి గురైన శ్రావణి బుధవారం వేకువ జామున ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యులు ఉదయం లేచి చూసే సరికి విగతజీవిగా తమ కుమార్తె వ్రేల్లాడుతూ ఉండడాన్ని గమనించారు. దీంతో పోలీసులకు సమాచారం తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న పీఎం పాలెం పోలీసులు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలపై మృతురాలి కుటుంబ సభ్యులు స్థానికులను పోలీసులు అడిగి తెలుసుకున్నారు.

## నేటి నుంచి తెలుగు రాష్ట్రాల మీదుగా శబరిమలై ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 15 ప్రభాతవార్త** కరళ రాష్ట్రంలోని శబరిమలైలో వెలసిన శ్రీ అయ్యప్ప స్వాములు వారి దర్శనార్థం వెళ్లే భక్తుల సౌకర్యార్థం రైల్వే శాఖ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సదరన్ రైల్వే ప్రయాణికుల ముఖ్య ట్రాఫిక్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వే సంబంధిత ఉన్నతాధికారులకు రైళ్ల రాకపోకలను నిర్వహించేందుకు ఈ మ ఏరకు సమ్మతి కోరినట్లు అభిజ్ఞ వర్గాల సమాచారం. కాకినాడ నుంచి కొట్టయాం వెళ్లే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 16, 23, 30 తేదీల్లోను, డిసెంబర్ 7, 14, 22, 28, జనవరి 2024లో 04, 11, 18 తేదీల్లో ప్రతి గురువారాల్లోను, తిరుగు ప్రయాణంలో కొట్టాయం నుంచి కాకినాడలో మధ్య తిరిగే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 18, 25, డిసెంబర్, 02, 09, 16, 23, 30, జనవరి 2024లో 6, 13, 20 తేదీల్లో ప్రతి శనివారాల్లో నడుపుతున్నట్లు తెలిపారు. సికింద్రాబాద్ నుంచి కొల్లాంల మధ్య తిరిగే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 19, 26 డిసెంబర్ 03, 10, 17, 24, 31 జనవరి 2024లో 07, 14 తేదీల్లో ప్రతి ఆదివారం బయల్దేరుతుండగా, తిరుగు ప్రయాణంలో కోల్లాం నుంచి సికింద్రాబాద్‌కు వెళ్లే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 19, 26, డిసెంబర్ 03, 10, 17, 24, 31 జనవరి 2024లో 07, 14 తేదీల్లో ప్రతి ఆదివారాల్లో నర్సాపూర్ నుంచి బయల్దేరుతుండగా, తిరుగు ప్రయాణంలో ఈ నెల 20, 27, డిసెంబర్ 04, 11, 18, 25 జనవరి 2024లో 01, 08, 15 తేదీల్లో కొట్టయాం నుంచి నర్సాపూర్‌కు బయల్దేరుతుంది. మచిలీపట్నం నుంచి కొల్లాంకు బయల్దేరే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు డిసెంబర్ 02, 09, 16, 23, 30 జనవరి 2024లో 06, 13 తేదీల్లో ప్రతి



శనివారాల్లో మచిలీపట్నం నుంచి కొట్టాయంకు బయల్దేరుతుంది. తిరుగు ప్రయాణంలో కొట్టయం నుంచి మచిలీపట్నంకు వెళ్లేప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు డిసెంబర్ 04, 11, 18, 25 జనవరి 2024లో 01, 08, 15 తేదీల్లో ప్రతి సోమవారాల్లో బయల్దేరుతుంది. సికింద్రాబాద్ నుంచి కొల్లాంకు బయల్దేరే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24, డిసెంబర్01, 08, 15, 22, 29 జనవరి 2024లో 05, 12, 19 తేదీల్లో సికింద్రాబాద్ నుంచి బయల్దేరుతుండగా, తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 25, డిసెంబర్ 02, 09, 16, 23, 30 జనవరి 2024లో 06, 13, 20 తేదీల్లో ప్రతి శనివారాల్లో కొల్లాం నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరుతుంది. కాచిగూడ నుంచి కొల్లాంకు బయల్దేరే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 15, 22, 29, డిసెంబర్ 06, 13, 20, 27, జనవరి 2024లో 03, 10, 17 తేదీల్లో ప్రతి బుధవారాల్లో కాచిగూడ నుంచి కొల్లాంకు బయల్దేరుతుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం న ఉంచి కాచిగూడ వెళ్లే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 17, 24 డిసెంబర్01, 08, 15, 22, 29 జనవరి 2024లో 05, 13, 20 తేదీల్లో ప్రతి శుక్రవారాల్లో కొల్లాం నుంచి కాచిగూడకు బయల్దేరుతుంది. విజయవాడ నుంచి క ఒట్టాయంకు బయల్దేరే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు డిసెంబర్ 01, 08, 15, 22, 29, జనవరి 2024లో 05, 12, 19 తేదీల్లో ప్రతి శుక్రవారాల్లో విజయవాడ నుంచి కొట్టాయంకు బయల్దేరుతుంది. ఆదిలాబాద్ నుంచి కొట్టాయంకు బయల్దేరే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు డిసెంబర్ 11, 18, 25, జనవరి 2024లో 01, 08, 15 తేదీల్లో ప్రతి సోమవారాల్లో ఆదిలాబాద్ ను ంచి కొట్టాయంకు బయల్దేరుతుంది. తిరుగు ప్రయాణంలో కొట్టాయం నుంచి ఆదిలాబాద్‌కు బయల్దేరే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు డిసెంబర్ 13, 20, 27, జనవరి 2024లో 03, 10, 17 తేదీల్లో ప్రతి బుధవారాల్లో కొట్టాయం నుంచి ఆదిలాబాద్‌కు బయల్దేరుతుంది. నాందేడ్-కొల్లాం-నాందేడ్‌ల మ ధ్య కూడా శబరిమలైన ప్రత్యేక రైలు సర్వీసులను నడిపేందుకు కారిడార్ బ్లాక్ సాంకేతిక పనులు జరుగుతున్నందున ఈ రెండు రైలు సర్వీసులను ఈ రెండు మార్గాల్లో నడిపేందుకు సాధ్యం కాకపోవచ్చు అని రైల్వే వర్గాలు పేర్కొంటున్నాయి.

## కీటక విభాగం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ చలపతిరావుకు బాప్‌రెడ్డి అవార్డు

**అంబాజీపేట , నవంబర్ 15, ప్రభాతవార్త :** అంబాజీపేట డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన పరిశోధన కేంద్రం అధిపతి, కీటక విభాగం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎన్‌బివి చలపతిరావు బాప్‌రెడ్డి అవార్డు వరించింది. ఈమేరకు బుధవారం ఆయన ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్‌లో ప్లాంట్ ప్రొటెక్షన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (పీపీఎఐ) నిర్వహించిన ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ప్లాంట్ హెల్త్ మేనేజ్మెంట్ (ఐసీపీహెచ్‌ఎం) 2023 ఇన్నోవేషన్, సస్టైనబిలిటీ 50వ గోల్డెన్ జూబ్లీ అంతర్జాతీయ సదస్సు జరిగిందన్నారు. ఈ సదస్సులో సమగ్ర సస్యరక్షణ ద్వారా కీటక శాస్త్రంలో సమగ్రమైన ప్రయోగాలు చేసినందుకు, జీవ నియంత్రణ ప్రయోగాలను విజయవంతంగా అభివృద్ధి చేసినందుకు బాప్‌రెడ్డి అవార్డు లభించినట్లు చలపతిరావు తెలిపారు. నాలుగు రోజులు పాటు జరిగిన అంతర్జాతీయ సదస్సుకి వివిధ రంగాల్లో కృషి చేసిన దేశ, విదేశ




శాస్త్రవేత్తలు హాజరయ్యారన్నారు. హైదరాబాద్ ఏపీసీ అండ్ సెక్రటరీ టు గవర్నమెంట్, అగ్రికల్చర్ అండ్ కోఆపరేషన్ డిపార్ట్మెంట్ పీజేటీఎస్‌ఏయు వైస్ చాన్సలర్ ఎం.రఘునందనరావు చేతుల మీదుగా బాప్‌రెడ్డి అవార్డును అందుకున్నానన్నారు. ఈ కార్యక్రమానికి ఎఎన్‌జీఆర్‌యు వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్.శారదా జయలక్ష్మీదేవి, న్యూఢీల్లీ ఐసీఏఆర్ ఏడీజీ డాక్టర్ సునీల్ చంద్రదుబే, గురుగ్రామ్ ధనూక అగ్రిటెక్ లిమిటెడ్ చైర్మన్ ఆర్.జి అగ్రవాల్, బైయో ఆసిసిటిక్స ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ డాక్టర్ కెఆర్‌కె రెడ్డి పాల్గొన్నారన్నారు.

చలపతిరావుకు ఈ అవార్డు రావడం పట్ల స్థానిక పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు, భోదనేతర సిబ్బంది, కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## సంక్షేమ సారధి జగన్

### ధర్మాన కృష్ణదాస్

**శ్రీకాకుళం, నవంబరు 15 (ప్రభాతవార్త ప్రతినిధి)** ప్రజలకు సంక్షేమాన్ని అందించడంలో జగన్ నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందని శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ వైసీపీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. వైసీపీ సామాజిక సాధికార బస్సు యాత్ర బుధవారం శ్రీకాకుళం జిల్లాలోని నరసన్నపేట నియోజకవర్గంలో జరిగింది. దీనికి ముందు నియోజకవర్గ పరిధిలోని మబుగాంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కృష్ణదాస్ మాట్లాడుతూ నాలుగున్నరేళ్ళ పాలనలో వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.

కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి మాట్లాడుతూ జగన్ సీఎం అయ్యాక శ్రీకాకుళం జిల్లా రూపురేఖలే మారిపోయాయన్నారు. ఉద్దానం కిడ్నీ రీసెర్చ్ సెంటర్, వంశధార ప్రాజెక్ట్, మూలపేట పోర్టు, ఉద్దానం మంచినీటి పథకం లాంటి కార్యక్రమాలతో శ్రీకాకుళం జిల్లా ప్రగతి పథంలో నడుస్తోందన్నారు.

## సమస్యలపై క్షేత్రస్థాయిలో ఐక్య పోరాటం

### - టిడిపి, జనసేన ఆత్మీయసమావేశంలో నేతలు

**తిరుపతి,నవంబర్ 15 ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్రప్రజల ఆకాంక్ష, ఆశయాల మేరకు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై నిరంతరం ప్రజాక్షేత్రంలో పోరాటం చేయకతప్పదని టిడిపి, జనసేన పార్టీల నేతలు ఉద్ఘాటించారు. రాష్ట్రంలో అధికారంలో వున్న వైసిపి నాలుగున్నరేళ్ళ పాలనలో ప్రజలు అనేక సమస్యలతో సతమవుతున్నారని, స్థానికంగా సమస్యలపై నిలదీస్తే, అక్రమ కేసులు భయపెడుతున్నారని చర్చించారు. టిడిపి,జనసేన పార్టీల ఐక్యకూటమి అనంతరం తొలిసారిగా బుధవారం తిరుపతిలోని టిడిపి కార్యాలయంలో ఆత్మీయసమా వేశమ య్యారు. టిడిపి నుండి ఇన్‌ఛార్జిలు సుగుణమ్మ, నరసింహ యాదవ్, రాష్ట్ర,జిల్లాస్థాయి కమిటీ నాయకులు పుష్పావతియాదవ్, దంపూరిభాస్కర్, బుల్లెట్ రమణ, వట్టికుంట చిన్నబాబు, శ్రీధర్‌వర్మ, సురేంద్ర కుమార్, ఆర్‌సి మునికృష్ణ, ఊట్లసురేంద్ర నాయుడు, డాక్టర్ బాల సుబ్రమణ్యం, ఆర్‌పి శ్రీనివాసులు, కంకణాల రజినీకాంత్‌నాయుడు, ఆనంద్ గౌడ్, మహేశ్‌యాదవ్, జనసేనడాక్టర్ హరిప్రసాద్, కిరణ్‌రాయల్, రాజారెడ్డి, సింధుజ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ తెలుగు మహాసభలకోసం గవర్నర్‌కు ఆహ్వానం

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** రాజమహేంద్రవరంలో వచ్చే ఏడాది జనవరి 5,6,7 తేదిల్లో అంతర్జాతీయ మహాసభలను ఆంధ్ర సారస్వత పరిషత్ సంస్థ నిర్వహిస్తోంది.ఈ సభలకు ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్‌ను ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాల్సిందిగా ఆయన స్వయంగా కలుసుకుని పరిషత్ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ ఆహ్వానించారు.ఈ సభలను చైతన్య విద్యాసంస్థలతో కలిసి పరిషత్ సంయుక్తంగా నిర్వహిస్తుందని ఆయన గవర్నర్‌కు వివరించారు. "ఆంధ్రమేవ జయతే" అనే నినాదంతో నిర్వహిస్తున్నామని తెలిపారు.శ్రీరాజరాజనరేంద్రల వారి పట్టాబిషేక మహోత్సవ సహస్రాబ్ది సందర్భంగా ఈ తెలుగు మహాసభలును రాజమహేంద్రవరంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సభల పట్ల గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్ ఆసక్తిని కనపరిచినట్లు గజల్ శ్రీనివాస్‌తో పాటు ఆయనను కలుసుకున్న చైతన్యరాజు తెలిపారు.తెలుగు మహాసభల్లో నిర్వహించే అనేకాంశాలను గవర్నర్‌కు వివరించామని,ఈ కార్యక్రమాలకు అన్ని విధాలుగా సహకరిస్తున్న చైతన్యరాజును గవర్నర్ అభినందించారు.గజల్ శ్రీనివాస్ తెలిపారు,



అంతర్జాతీయ తెలుగు మహాసభలకు గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఆహ్వానిస్తున్న గజల్ శ్రీనివాస్



## సీనియర్ అధ్యాపకుడు,పాత్రికేయుడు సూర్యదేవర సుబ్బారావు మృతి

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:**సీనియర్ జువాలాజీ అధ్యాపకుడు, పాత్రికేయుడు,న్యాయవాది సూర్యదేవర సుబ్బారావు(75) బుధవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.జంతు శాస్త్రంలో అధ్యాపకుడైన సూర్యదేవర సుబ్బారావు నందిగామ కెవిఆర్ కళాశాలల్లో సుదీర్ఘకాలం పనిచేసారు. పదవి విరమణ అనంతరం జీడీఎంఎం కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేసారు.ఆయన జంతు శాస్త్రంలో రాసిన పలు వ్యాసాలు, ఇతరాలు ఎంసెట్ విద్యార్థులకు ఉపకరణగా ఉండేవి. అధ్యాపకునిగా పనిచేస్తునే ఒక ఆంగ్లదిన పత్రికకు కాలమిస్ట్‌గా, కరస్పాండెంట్‌గా పనిచేసారు. కొంత కాలంగా ఆయన స్థానిక న్యాయస్థానాల్లో అడ్వోకేట్‌గా సేవలు అందిస్తున్నారు. ఆయన ఈ రోజు ఉదయపునడకకు వెళ్ళి వస్తుండా ఒక యువకుడు ద్విచక్రవాహనంపై వేగంగా వచ్చి ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఆయనను హుటాహుటిన విజయవాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.ఆయన అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు.భారత పూర్వపు ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడుతో సహా పలువురు ప్రముఖులు సన్నిహితులు.

సూర్యదేవర మృతిపట్ల ఆయన విద్యార్థి స్థానిక ఎంఎల్ఏ డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, ఎంఎల్‌సీ డాక్టర్ అరుణ్‌కుమార్,స్థానిక అధ్యాపక,న్యాయవాదుల.పాత్రికేయ,విద్యార్థి ,నడక మిత్రుల సంఘాలు తీవ్ర విచారాన్ని వ్యక్తం చేసాయి.

వార్త


లోకజ్ఞానంతో కూడిన అనుభవమే అదృష్టం.

- మాథ్యూగ్రీన్

# అమలుకు నోచుకోని చట్టాలెందుకు?

మానవజాతిని పట్టిపీడిస్తున్న మద్యపానం, ధూమపానాన్ని పారద్రోలే విషయంలో పాలకులకు ఆరాటమేకానీ పోరాటం త్రికరణశుద్ధి లేదనేచెప్పాలి. ఈ రెండు వ్యసనాలు ఎన్నో కుటుంబాలను ఛిద్రం చేస్తున్నాయి. దేశవ్యాప్తంగా కోట్లాది మంది మంచానికే పరిమితమై కృంగి కృశించిపోతున్నారు. లక్షలసంఖ్యలో మరణాలు సంభవిస్తున్నాయి. ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో,ఎంతటి మారణహోమం సృష్టిస్తున్నాయో పాలకులకు తెలియందికాదు. చట్టాలు చేస్తున్నారు. ఉపన్యాసాలు ఇస్తున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రకటనలు ఇస్తున్నారు. కానీ త్రికరణశుద్ధిగా వీటిని నియంత్రించేందుకు ప్రయత్నం చేయడం లేదు. కొందరిని కొంతకాలం మోసం చేయొచ్చు. అందరిని కొంతకాలం మోసం చేయొచ్చు కానీ అందరిని ఎల్లకాలం మోసం చేయాలంటే అది భ్రమే అవుతుంది. అలా ప్రజలను మోసం చేసినవారు, వేధించిన వారు ఎందరో చక్రవర్తులు,రాజులు కాలగర్భంలో కలిసిపోయారు. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి ప్రజావసరాలను గుర్తించి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని వారి ఆదరాభిమానం పొంది వారి హృదయాల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించుకున్న నాయకులెందరో ఉన్నారు. మద్యం విషయంలో ఆదాయాన్ని పెంచుకునేందుకు పాలకులు వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్యవాదుల్లో ఆవేదన వ్యక్తమవుతున్నది. మద్యం సరే. సారాను నిషేధించారు. కానీ ఏమాత్రం అమలవుతున్నదో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. తెలుగు రాష్ట్రాల్లో మంచినీరు దొరకని గ్రామాలు ఉన్నాయేమోకానీ సారా దొరకని గ్రామం లేదు. గుడుంబ, నాటుసారా ఒక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. అక్రమ సారాను నిరోధించలేక చీప్ లిక్కర్లను ప్రవేశపెట్టారు. బెల్ట్‌షాపుల పేరుతో చీప్ లిక్కర్‌ను సరఫరా చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో అమ్ముడవుతున్న మద్యంలో అధికశాతం చీప్‌లిక్కరే. ఈ చీప్ లిక్కర్ తాగి లక్షలాది మంది రకరకాల వ్యాధులకు లోనవుతున్నారు. దేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం వాహన చోదకులు మద్యం మత్తులోనే ఉన్నట్లు దర్యాప్తులలో వెలుగు చూసింది. ఇక హత్యలు, అత్యాచారాలు లాంటి తీవ్ర నేరాలకు పాల్పడినవారిలో అధికశాతం మద్యం మత్తులో ఉన్నవారేననేది పోలీసుల గణాంకాలే వెల్లడిస్తున్నాయి.వీటన్నింటిని విస్మరించి మద్యాన్ని ప్రోత్సహించడం ఏమాత్రం సమంజసమో విజ్ఞతతో ఆలోచించాలి. ఒకనాడు వందల్లో ఉన్న ఆదాయం నేడు వేలాది కోట్లకు చేరుకున్నది. రాబోయే యేడాది ఒక్క తెలంగాణలోనే నలభైవేల కోట్ల రూపాయలకుపైగా మద్యం ఆదాయం ఉండవచ్చునని అంచనాలు వెలువడుతున్నాయి. మద్యపానం, ధూమపానం రెండూ మానవజాతిని పట్టిపీడిస్తున్న భూతాలు. మద్యపానాన్ని ఆదాయం కోసమే పెంచిపోషిస్తున్నట్లు పెద్దలు ధూమపానాన్ని నియంత్రించేందుకు కొన్ని చర్యలు చేపడుతున్నారు. నిబంధనలు పెడుతున్నారు. అవేమీ వీటిని నిరోధించలేకపోతున్నాయి. మద్యపానం కంటే ధూమపానం ప్రజారోగ్యానికి అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నది. ఊపిరితిత్తుల కేన్సర్, గుండెజబ్బులు లాంటి ఎన్నో వ్యాధులకు ధూమపానం కేంద్ర బిందువుగా మారుతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా కేన్సర్‌ను విస్తరింపచేయడంలో ధూమపానం అగ్రస్థానంలో ఉందని చెప్పొచ్చు.పొగతాగేవారే కాదు వారుతాగి వదిలిన పొగను పీల్చే చుట్టుపక్కల ఉన్నవారు కూడా రకరకాల వ్యాధులకు లోనవుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా 130కోట్ల మందికిపైగా ధూమపానంలో మునిగితేలుతున్నారని అంచనా. భారతదేశానికి సంబంధించి ఇరవైకోట్ల మందికిపైగా పొగాకుకు అలవాటుపడ్డారు. బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల వయసులోనే పొగ తాగడం ఆరంభంకావడం ఆందోళన కలిగించే అంశం. సిగరెట్ పొగలో నాలుగువేల ఎనిమిదివందలకుపైగా ప్రమాదకర విషవాయువులు ఉన్నాయని, అవి అనేక రోగాలకు కారణాలవుతున్నాయని వైద్యనిపుణులు ఏనాటి నుంచో హెచ్చరిస్తూనే ఉన్నారు. పొగాకును నిషేధించేందుకు గత రెండు దశాబ్దాలుగా ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. చట్టాలు చేస్తున్నారు.బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగడం నిషేధించే ఉత్తర్వులు కూడా జారీ చేశారు. కానీ అవేమీ అమలు కావడం లేదు. ఎవరు అమలు చేస్తారో స్పష్టత లేదు. ఆ చట్టంలో కూడా ఎన్నో లొసుగులు ఉన్నాయి. దీనికితోడు ఈ బీడి పరిశ్రమ ప్రత్యక్షంగానో పరోక్షంగానో కోట్లాదిమందికి బతుకు తెరువుఇస్తున్నమాట కాదనలేని సత్యం. అడవుల్లో ఉన్న లక్షలాదిమంది గిరిపుత్రులకు బీడీఆకుల సేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. ఈవాస్తవాలు పట్టించుకోకుండా బీడీ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నం చేయడం అవివేకం అనిపిస్తున్నది. పొగాకు సాగుపై ఆధారపడి లక్షలాది మంది జీవనం సాగిస్తున్నారు. యేటా దాదాపు నలభైవేల కోట్ల రూపాయలపైగా పొగాకు వ్యాపారం జరుగుతున్నది. మరెంతోమంది కూలీలు పొగాకు సాగుపై ఆధారపడి ఉన్నారు. ఈ కుటుంబాలు వీధిపాలు కాకుండా చూడాల్సిన బాధ్యతను పాలకపెద్దలు విస్మరించి కాగితాల్లో నిషేధాన్ని ప్రకటించి చేతులు దులుపుకున్నారు. అందుకే అది ఆచరణకు నోచుకోవడం లేదు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే జీవనోపాధి కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయం చూపి పొగాకు ఉత్పత్తులను, అమ్మకాలను, వినియోగాన్ని భూటాన్ దేశంలోలాగా పూర్తిగా నిషేధించాలి. దీనికి అప్పుడే పరిష్కారం దొరుకుతుంది. ధూమపానానికి కొంతవరకైనా ఫుల్‌స్టాప్ పెట్టించినవారవుతారు. అంతేకానీ ఆచరణ సాధ్యంకాని, అమలు చేయలేని చట్టాలు చేస్తే ప్రభుత్వమే నవ్వులపాలుకాక తప్పదు.

మనలోని సహజశక్తులే మన అనారోగ్యానికి నిజమైన ఔషధాలు.



హిపోక్రేట్స్

ఒక కంటితో నిద్రపోతూ మరో కంటితో శత్రువులను కనిపెట్టి ఉండే ఎలుగుబంటిలా రాజు శత్రువుల పట్ల ఎప్పుడూ జాగ్రత్తగా ఉండాలి.



శ్రీ కృష్ణదేవరాయలు

## ప్రజావాక్కు

### మొక్కలు నాటేందుకు జాతీయ సెలవు

తూర్పు ఆఫ్రికాఖండ దేశమైన కెన్యా పర్యావరణ పరిరక్షణలో ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచింది. దేశ విస్తీర్ణంలో ప్రస్తుతం ఏడు శాతంగా ఉన్న అడవులను రాబోవు పదేళ్లలో 10 శాతానికి పెంచడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందులో భాగంగా ఈ నెల13న దేశవ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో దేశ ప్రజలందరూ విధిగా పాల్గొనడానికి ఆరోజును జాతీయ సెలవుదినంగా ప్రకటించింది. కెన్యా ప్రభుత్వం 2032 నాటికి దేశవ్యాప్తంగా 15 బిలియన్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. ప్రతి కెన్యాపౌరుడు కనీసం రెండు మొక్కలు విధిగా నాటాలని పర్యావరణ మంత్రి పిలుపునిచ్చారు. పర్యా వరణ మార్పులు, అడవుల నరికివేత, వాయుకాలుష్యం, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు తదితర సమస్యల నుంచి కొంత మేర బయటపడడానికి ఈ మొక్కలు నాటే కార్యక్రమం ఎంతగానో ఉపకరిస్తుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

### డిఎస్సీ నోటిఫికేషన్ ఇంకెప్పుడు?

ప్రభుత్వం ఏర్పడి నాలుగున్నర యేళ్ల పూర్తయినా ఇప్పటి వరకు ఒక్కడిఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించకపోవడం నిరుద్యోగులను ఆందోళనలో ముంచివేసింది. వయస్సు మీరి అభ్యర్థులు ఏంచేయాలో తెలియని పరిస్థితిలో ఉన్నారు. అదిగో ఇదిగో అంటూ విద్యాశాఖ మంత్రి పొంతనలేని మాటలు, ఎన్నికల ముందు జగన్మోహన్‌రెడ్డి మెగా డిఎస్సీ అంటూ ఇప్పుడు నోరు మెదపకపోవడం, కనీసం మినీడిఎస్సీ అయినా ప్రకటించకపోవడం తో నిరుద్యోగ అభ్యర్థులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. 2024 ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని అయినా టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయాలి.

-తూలుగు రమణారావు, విజయనగరం జిల్లా

### ఆలోచించి ఎన్నుకోండి!

రాజకీయాలు ప్రజాస్వామ్యంలో చాలాకీలకమైనవి. డెమోక్రసీగురించి అందరికీతెలియాలి.రాజకీయ పార్టీలు తమకు మేలు చేయాలని అందరూ కోరుకుంటారు. కేవలం కాలయాపనచేసి, దిగిపోయి ఎక్స్ ఎమ్మెల్యే, మినిస్టర్ అని చెప్పుకునే వారికి చెల్లుచీటిపడాలి. నిరుద్యోగం, పేదరికం, నిరక్షరాస్యతతో దేశం ముందుంది.ఆత్మహత్యలు, హత్యలు కూడా లెక్కలేనన్ని జరుగుతున్నాయి. ప్రజా సమస్యలను పట్టించుకునే నాయకులను మాత్రమే ఎన్నుకోవాలి.

- ఎం.చంద్రకాంత్‌గౌడ్, హైదరాబాద్

### ఉపాధ్యాయుల కుటుంబాలను ఆదుకోవాలి

కొవిడ్ కారణంగా మరణించిన ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయుల కుటుంబాలకు మానవతా కారణాలతో కుటుంబంలో అర్హతగలవ్యక్తికి కారుణ్య నియామకాల అవకాశంఇవ్వాలి.ఈ యేడాది జులైలో ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వం సాధారణ పరిపాలన శాఖ వారి ఉత్తర్వులు 1473ప్రకారం మరణించిన ఉద్యోగుల కుటుంబాలలో అర్హతగల వారికి గ్రామ, వార్డు సచివాలయాల్లో కారుణ్య నియామకాలు ఇచ్చేందుకు అవకాశం కల్పించింది. కాని ఆదర్శ పాఠశాలలకు వర్తింపచేయడంలో సాంకేతిక కారణాలు అడ్డు తగులుతున్నాయి.తగు సవరణలద్వారా ఆదర్శపాఠశాలల ఉపాధ్యాయులు కుటుంబాలకు కూడా కారుణ్య నియామకాలు వర్తింపచేసే అవకాశాన్ని ప్రభుత్వంఇవ్వాలి. 164 ఆదర్శపాఠశాలలు ప్రస్తుతం రాష్ట్రప్రభుత్వం ఆధీనంలోనే నడుస్తున్నాయి. ఇందులో రెగ్యులర్ ప్రిన్సిపల్స్ పిజిటిలు, టిజిటిలు డిఎస్‌సీ ద్వారా ఎంపికైన సిబ్బంది పనిచేస్తున్నారు. 2014 నుండి 2023 మధ్యకాలంలో ఇతర కారణాలతో చనిపోయిన సిబ్బంది కుటుంబాలు కూడా కారుణ్యనియామకాల కోసం ఎదురు చూస్తునారు.

-బడగల సురేశ్, శ్రీకాకుళంజిల్లా

### మెరుగైన సేవలు అందించాలి

సెల్‌ఫోన్ కంపెనీలు ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో పూర్తిగా విఫలమవుతున్నాయి.ప్రతి సెల్‌ఫోన్ కంపెనీలు రీచార్జ్ ఛార్జీలు పెంచి వేస్తున్నాయి. రీచార్జ్ పేరుతో అధిక డబ్బులు వస్తున్నప్పటికీ సేవలు అందించడంలో విఫలమవుతున్నాయి. వినియోగదారులు పెరిగిపోవడంతో సెల్ సిగ్నల్స్ అందకపోవడం, మొబైల్ ఫోన్ ఆన్‌లో ఉన్నప్పటికీ స్విచ్ ఆఫ్ అని కూడా వస్తుంది.పెరుగుతున్న సెల్‌ఫోన్ వినియోగదారులను దృష్టిలో ఉంచుకొని అందుకు తగ్గట్టు సెల్‌టవర్లు పెంచి మెరుగైన సేవలు అందిస్తే హర్షించదగ్గ విషయం అవుతుంది.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### ప్రజల కోసం పనిచేయాలి

ప్రతి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసంపనిచేయాలి. తమ సొంతలాభాల కోసంకాదు. చాలామంది మంత్రులు కోట్లాది రూపాయలు ప్రజలధనాన్ని కొల్లకొట్టి వారి పొట్టనింపుకుంటున్నారు. నిరుద్యోగులకు ఉపాధి పథకాలు, వితంతువు పింఛన్లు వగైరా వారికి అందకుండా మధ్యలోనే స్వాహా చేస్తున్నారు. ఇలావారు పదవిపోయినప్పుడు ఇవి బయటకు వస్తున్నాయి. పదవిలో ఉండగా పెద్ద మనుషుల్లా చెలామణి అవుతున్నారు. పాలకుల ధోరణిలో మార్పు రావాలి.

-ఇ.వి సుందరి, కంచరపాలెం, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పెరుగుతున్న కాలుష్యాలతో జీవ మనుగడకు ముప్పు!

**హరిత వాయువుల విడుదలకు కారణమయ్యే పరిశ్రమలను మూసి వేయాలి. పరిశ్రమల నుండివచ్చే వాయుకాలుష్య కారకాలను తగ్గిం చేటట్లు చూడాలి. పరిశ్రమలపై కార్బన్ పన్నులు విధించాలి. రసా యన ఎరువులవాడకం తగ్గించాలి.పరిమితికి మించి గనులు తవ్వ కూడదు. మొక్కలను పెంచాలి. అడవుల నిర్మూలను అడ్డుకోవాలి. కాగితం వాడకం తగ్గించి డిజిటల్ రంగానికి మారాలి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్లను నిషేధించాలి. నీటి కాలుష్యాన్ని ఆపాలి.నదులు అనుసంధానం చేయడం వలన వరదలు తగ్గించవచ్చు. ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రజల్లో చైతన్యం కలిగించాలి. పర్యావరణ పరిరక్షణపై విస్తృత ప్రచారం కొనసాగించాలి. అందరూ సామాజిక బాధ్యతగా పర్యావరణాన్ని ఆరోగ్యంగా ఉంచాలి.**

దుంగ జయరాం

జీవం ఉన్న మనుషులు, జంతువులు, మొక్కలతోపాటుగా జీవం లేని గాలి, నీరు, నేల, వాతావరణాల సమాహారాన్నే పర్యావరణం అని అంటారు. మన చుట్టూ ఉండే పర్యావరణం ఎంత ఆరోగ్యంగా ఉంటే మనం శారీరకంగా, మానసికంగా అంత ఆరోగ్యంగా ఆనందంగా ఉంటాం.ఒక నిర్దిష్ట ప్రాంతం రసాయన, భౌతిక, సాంస్కృతిక వాతావరణాన్ని ఆప్రాంత పర్యావరణం ఆరోగ్యం అని అంటారు. ఇది ఆ ప్రాంత కాలుష్యస్థాయి, జీవావరణంలో వైవిధ్యం పరిశుభ్రమైన తాగునీరు అందుబాటు, పారిశుధ్యం పరిస్థితులు, వ్యవసాయ ఉత్పాదకత మీద ఆధారపడి ఉంటుంది. మానవాళి జీవనానికి పర్యావరణానికి దగ్గర సంబంధం ఉంది. ఆరోగ్యం అనేది ప్రజారోగ్యంలోని అతిపెద్ద రంగాలలో ఒకటి. ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ సమస్యలకారణంగా ప్రతి సంవత్సరం ఒక కోటి అరవై లక్షలకుపైగా మరణాలు సంభవించడమే గాక 100 కంటే ఎక్కువ అనారోగ్యాలు నేరుగా పర్యావరణ ఆరోగ్య సమస్యలతో ముడిపడి ఉంటాయని, కనీసం 155దేశాలు తమ పౌరులకు జాతీయ చట్టం లేదా అంతర్జాతీయ ఒప్పందాల ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించే హక్కును కలిగి ఉన్నా కూడా భూమి, వాయు, జల, రసాయనిక కాలుష్యం వంటి పర్యావరణ ప్రమాదాలతో ముడిపడి ఉన్న సమస్యలతో ప్రపంచవ్యాప్తంగా మొత్తం మరణాల్లో 23శాతం మరణాలు సంభవిస్తున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికలో నివేదించబడింది. పర్యావరణంలో మార్పులు ప్రజల జీవనోపాధి, ఆహార భద్రతకు ముప్పుతెస్తుంది. గత పదిసంవత్సరాల నుండి చూస్తే వాతావరణం వేడి పెరుగుతూవస్తుంది. శిలాజ ఇంధనాల వాడకం పెరిగిన కారణంగా భూతాపం పెరుగుతోంది. ఈ యేడు ప్రపంచ సగటు ఉష్ణోగ్రత 1.15 డిగ్రీల సెంటీగ్రేడ్ పెరిగింది. అడవులు తగలబడడం, అకాల వరదలు, తుఫానులు, సాధారణం అయిపోయాయి. పర్యావరణంలో మార్పులు సూక్ష్మజీవుల మనుగడను ప్రభావితం చేయడమే కాకుండా వైరస్‌ల వ్యాధిని సులభతరం చేస్తుంది.180 దేశాల పర్యావరణ పనితీరుకు సంబంధించి యేల్, కొలంబియా విశ్వవిద్యాలయాలు 40 సూచీల ప్రామాణికంగా ఆయా దేశాల ర్యాంకులను ప్రపంచ పర్యావరణ పనితీరు సూచీ (ఎన్విరాన్మెంటల్ పెర్ఫార్మెన్స్ ఇండెక్స్ -ఇ.పి.ఐ) 2022ను ప్రకటించాయి. ఈ నివేదికలో మొదటి ఐదు స్థానాల్లో డెన్మార్క్ 77.90 స్కోరుతో మొదటిస్థానంలో నిలువగా యునైటెడ్ కింగ్‌డమ్, ఫిన్లాండ్, మాల్టా,స్వీడన్ దేశాలు తరువాత నాలుగు స్థానాలలో నిలిచాయి. ఆయా దేశాల స్కోరులు 72.70 నుండి 77.90 మధ్యలో ఉన్నాయి. ఇండియా 18.9 స్వల్ప స్కోరుతో చిట్టచివర స్థానాన్ని పొందింది. మనముందు మయన్మార్ 179, వియత్నాం 178, బంగ్లాదేశ్ 177, పాకిస్థాన్ 176వ స్థానాలలో ఉన్నాయి. మే 2023 నాటికి వాతావరణంలో కార్బన్ డై ఆక్సైడ్ 420 పార్ట్స్ పర్ మిలియన్ ఉంది. ఇది గ్లోబల్ వార్మింగ్‌కు దారితీస్తుంది.అంటార్కిటికాలో ఉష్ణోగ్రతలు 20డిగ్రీల సెంటిగ్రేడ్ కంటే




ఎక్కువ పెరిగాయి. ఆర్కిటిక్ ప్రాంతాలలో మంచు కరుగుతుంది. క్షీరదాలు, చేపలు, పక్షులు, సరీసృపాలు, ఉభయచరాల సంఖ్య 1970, 2016 మధ్య సగటున 68శాతం క్షీణించాయని ప్రపంచ వణ్యప్రాణి నిధి (వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్) ఇటీవల ఒక నివేదికలో తెలిపింది. వీటి తగ్గుదల వలన జీవవైవిధ్యం దెబ్బతినే ప్రమాదం ఉంది. పట్టణీకరణ, పంటలు, పశువుల పెంపకానికి, కాగితాలు తయారు చేయడానికి ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఒక కోటి హెక్టార్లకు పైగాచెట్లను నరకడం వలన అటవీ ప్రాంతం తగ్గుతుంది. ప్రతి గంటకు 300 ఫుట్‌బాల్ మైదానాల పరిమాణంలో అడవులు నరికివేయబడుతున్నాయి. ఇది ఇలా కొనసాగితే 2030 నాటికి ఇప్పుడున్న అడవులలో 10 శాతం మాత్రమే కలిగి ఉండవచ్చు. ఇదిఇలా కొనసాగితే రాబోయే 100 సంవత్సరాల్లో అడవులన్నీ నాశనమయ్యే ప్రమాదం ఉంది. పర్యావరణ సమస్యలలో వాయుకాలుష్యం ఒకటి. దీని కారణంగా ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 42 లక్షల నుండి 70 లక్షల మంది మరణిస్తున్నారు. ప్రతి పదిమందిలో తొమ్మిదిమంది అధిక స్థాయి కాలుష్య కారకాలను కలిగి ఉన్న గాలిని పీల్చుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. సముద్రాలు ఇప్పుడు సంవత్సరానికి సగటున 3.2 మి.మీ మట్టం పెరుగుతున్నాయి. ఈ శతాబ్దం చివరి నాటికి వీటి మట్టం దాదాపు 0.7 మీటర్ల వరకు పెరిగే అవకాశం ఉందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ పెరుగుదల తీర ప్రాంత ముంపునకు కారణమై అక్కడ నివాసముండే 34 నుండి 48 కోట్ల ప్రజలు సురక్షితమైన ప్రాంతాలకు వలసవెళ్లడం జరుగుతున్నది. దీని కారణంగా వీరు వెళ్లేప్రాంతాల్లో జనాభా పెరగడమే కాకుండా అక్కడ ఉండే వనరులు అధిక వినియోగానికి గురవుతున్నాయి. మహాసముద్రాలు భూమి వాతావరణంలోకి విడుదలయ్యే కార్బన్ డైయాక్సైడ్‌లో 30శాతాన్ని గ్రహిస్తున్నాయి. వాతావరణంలోని అధిక కార్బన్ డయాక్సైడ్ వలన సముద్ర జలాలు ఆమ్లీకరణ అవడం వలన జలచరాలకు ముప్పుతోపాటుగా 2050నాటికి పగడపు దిబ్బలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు పరిశోధనలలో తేల్చారు. దీనివలన సముద్రాలలో మార్పులు చోటు చేసుకుంటాయి. ఆరోగ్యకరమైన నేలలో కనీసం 3-6శాతం సేంద్రీయ పదార్థం ఉంటుంది. అయితే ప్రపంచంలో దాదాపు ప్రతిచోటా ఉండవలసిన దానికంటే చాలా తక్కువగా ఈ పదార్థం ఉంది. ఇది నేల కోతకు సంకేతం. నేల కోత వలన నేల కాలుష్యం ఏర్పడుతుంది. వాహనాలకు వాడే పెట్రోలులో ఇథనాల్ శాతం పెంచాలి.విద్యుత్ ఆధారిత వాహనాలను విరివిగా వాడాలి. హరిత వాయువుల విడుదలకు కారణమయ్యే పరిశ్రమలను మూసివేయాలి. పరిశ్రమల నుండివచ్చే వాయుకాలుష్య కారకాలను తగ్గించేటట్లు చూడాలి. పరిశ్రమలపై కార్బన్ పన్నులు విధించాలి. రసాయన ఎరువులవాడకం తగ్గించాలి.పరిమితికి మించి గనులు తవ్వకూడదు. మొక్కలను పెంచాలి. అడవుల నిర్మూలను అడ్డుకోవాలి. కాగితం వాడకం తగ్గించి డిజిటల్ రంగానికి మారాలి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్లను నిషేధించాలి. నీటి కాలుష్యాన్ని ఆపాలి.నదులు అనుసంధానం చేయడం వలన వరదలు తగ్గించవచ్చు. ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రజల్లో చైతన్యం కలిగించాలి. పర్యావరణ పరిరక్షణపై విస్తృత ప్రచారం కొనసాగించాలి. అందరూ సామాజిక బాధ్యతగా పర్యావరణాన్ని ఆరోగ్యంగా ఉంచాలి. ●

# సమస్యల పరిష్కారానికి సహనమే శరణ్యం

ఐ.ప్రసాదరావు

హత్యలు, ఆత్మహత్యలు,దాడులు, ప్రతిదాడులు, ఘర్షణలు, సంఘర్షణలు, యుద్ధాలు, ప్రచ్ఛన్నయుద్ధాలు ఇటువంటి అన్ని సంఘటనలకు ప్రధాన కారణం సహనం లేకపోవడమే. కుటుంబ సమస్యలు మొదలుకొని ప్రపంచ దేశాల సమస్యల వరకూ సాధారణంగా కనిపించే కారణం సహనం లేకపోవడమే. భార్యాభర్తల మధ్య గొడవలు, విడాకులు, కుటుంబ సభ్యుల మధ్య అనైక్యత,వివిధదేశాల మధ్య ఘర్షణలకు కారణం సహనం లేకపోవడమే అని గ్రహించాలి.సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారీ విధానం,ఆర్థిక అరాచకాలకు, అహంకారానికి, మూర్ఖత్వానికి, నియంతృత్వ విధానాలకు రకరకాల ఇగోల వలన ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన అనేక సమస్యలకు కారణం. తాజాగా రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్-పాలస్తీనాపై దాడులకు కారణాలు కూడా సహనం లేకపోవడమే. అదుపులేని దాడుల ద్వారానే సంభవిస్తున్న అనేక మరణాలకు, విపత్తులకు కారణం అవుతుంది. మానవాళి మనుగడకు ప్రమాదం అడుగడుగునా వెంటాడుతూనేఉంది. ఇటువంటి పరిస్థితుల్లో భారతదేశానికి శాంతి,అహింస,సత్యంవంటి ఆయుధాల ద్వారాస్వాతంత్య్రం సాధించిన మహాత్మాగాంధీ ఆశయాలు ప్రపంచానికి చాటిచెప్పాలనే ఉద్దేశంతోనే ఐక్యరాజ్యసమితి నవంబర్ 16వ తేదీనప్రపంచ సహన దినోత్సవం జరుపుతుంది. అందరూ ఆచరించినప్పుడు మాత్రమే ఈ జగత్తు అంతా 'సర్వే జనా సుఖినోభవంతు' అనే భావన వర్ధిల్లుతుంది. భార్య టి.వి ఛానల్ మార్చలేదు అని భర్త ఆత్మహత్య చేసుకోవడం, తల్లి మందలించిందని కూతురు ఆత్మహత్య చేసుకోవడం, ఉపాధ్యాయుడు మందలించాడని విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం, పెళ్లైన మూడు రోజులకే విడాకులు వంటి వార్తలు తరచూ ఇటీవలకాలంలో అనేక సామాజికమాధ్యమాల్లో చూస్తున్నాం, వింటున్నాం. ఎంత బాధాకరం.చిన్న చిన్న విషయాలకు తెగతెంపులు, మరణమే మార్గం అనే భావన నేటి సమాజంలో పెరిగిపోవడానికి ప్రధాన కారణం సహనం లేకపోవడమే.దీనికి ప్రధానకారణం వివేచన కోల్పోవడం. మంచి చెడుల మధ్య వ్యత్యాసం గమనించకపోవడం.శారీరక శ్రమతగ్గి,మానసిక ఒత్తిడి పెరగడం అనిఅందరూ గ్రహించాలి. ప్రస్తుత ప్రపంచంలో చిన్న వయస్సునుంచే చదువు పేరుతో, ర్యాంకులు గ్రేడులు అనే లక్ష్యంతో ఒత్తిడికి గురిచేయడం జరుగుతుంది. తదుపరి లక్షలు సంపాదించుటయే జీవితగమ్యంగా మారడంతో అసలు సమాజంలో ఎలా బతకాలి? తోటివారితో కలిసి మెలిసి ఎలా జీవించాలి. కష్టసుఖాలు ఎలా ఎదుర్కోవాలి. అనేభావన లేకుండా నేటితరం ఎదగటమే అనేక సమస్యలకు కారణం అనిగ్రహించాలి.కుటుంబ సభ్యుల మధ్య తల్లిదండ్రులు, పిల్లలకు మధ్యసంబంధాలు బలహీనపడటమే అసహనానికి కారణం అని అందరూ గ్రహించాలి. సహనం, సర్దుబాటు ద్వారానే సమస్త సమస్యలకు పరిష్కారం అని గుర్తించాలి.నీతికథలు, నైతిక విలువలు, మానవీయ విలువలు నేర్పాలి. సామాజిక శాస్త్రాలను అధ్యయనం చేయాలి. సిలబస్‌లో వీటిప్రాధాన్యత పెంచాలి. నేడు ప్రపంచవ్యాప్తంగా అనేక యుద్ధాలకు,దాడులకు కూడా ప్రధాన కారణం సహనం లేకపోవడమే. పాలకులు శాంతి,సహనం ద్వారా సమస్యలకు పరిష్కారం చేయకుండా,ఏకపక్షంగా యుద్ధాలకు పాల్పడటం, ఇటువంటి దేశాలకు సామ్రాజ్యవాద దేశాలు సహకరించడం వలన ప్రతీరోజూ ప్రపంచంలో ఏదో ఒకచోట దాడులు అణిచివేతలు, హింసలు జరుగుతున్నాయి. రెండవ ప్రపంచ యుద్ధానంతరం అంతర్జాతీయ స్థాయిలో ఏర్పాటు చేసిన ఐక్యరాజ్యసమితి కూడా నిస్సహాయంగా చూస్తూ ఉన్నపరిస్థితి మనం అందరం ప్రత్యక్షంగాచూస్తూనే ఉన్నాం.భవిష్యత్తు ఆధిపత్య దేశాల చేతుల్లో ఇతర దేశాల ప్రజలు బలైపోవడమేనా?ఇకనైనా అన్ని దేశాలు అంతర్జాతీయ న్యాయసూత్రాలు ఆచరించాలి. సమస్యలు పరిష్కారానికి శాంతి,సహనం, సర్దుబాటు, స్నేహ సంబంధాలే మార్గాలు అని గ్రహించాలి. పాటించాలి. కళింగయుద్ధంలో విజయం సాధించిన అశోకుడుకూడా యుద్ధాలవలన కలిగే ప్రయోజనం శూన్యం అని గ్రహించి, సమస్త మానవాళికి శాంతి, సహనం వంటి అంశాల ప్రచారానికి ప్రాముఖ్యత ఇచ్చిన మాట మరువరాదు. మై లైఫ్ ఈజ్ మై మెసేజ్ అని చాటి చెప్పిన మహాత్మాగాంధీ మాటలు ప్రతీఒక్కరూ ఆచరించాలి. పుట్టిన ప్రతిజీవి ఈ భూమిపై శాంతియుతంగా జీవించాలంటే సహనం ద్వారానే సాధ్యమని గ్రహించాలి.అలాగే మానవుడు మానసిక ఒత్తిడికి గురికావడం జరుగుతుంది. దీన్ని నుంచి ఉపశమనం పొందడానికి వ్యాయామం, యోగా, ధ్యానం, మెడిటేషన్ వంటివి ఆచరించాలి.నిద్రకు తగిన సమయం కేటాయించాలి. కుటుంబ సభ్యుల మధ్యసంబంధాలు మెరుగుపడాలి. హింసను ప్రేరేపించే సీరియల్స్, సినిమాలను నిషేధించాలి. పిల్లల స్నేహాలపై, సామాజిక మాధ్యమాలు, అలవాట్లు,ప్రవర్తనలపై తల్లిదండ్రులు అజమాయిషీ ఉంచాలి. సంపాదనకంటే శాంతి, సహనం, సర్దుబాటు, సమాజంలో ఆనందంగా జీవించడానికి, మానవ నైతిక విలువలు పాటిస్తూ ఉత్తమ సమాజ నిర్మాణానికి, అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ కృషిచేయడమే ఈ సహన దినోత్సవ పరమార్థం అని గ్రహించాలి. ●

# బస్తర్‌లో మావోల ప్రభావం తగ్గేనా?



పుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

ఛత్తీస్‌గడ్ రాష్ట్ర శాసనసభకు ఈ నెల 17న రెండవ విడత పోలింగ్ జరగనున్నది. తొలివిడత పోలింగ్ ఈ నెల 7న జరిగింది. కాంగ్రెసు, బిజెపి, సిపిఐ, ఆమ్ ఆద్మీపార్టీ, అజిత్ జోగి కుమారుడు అవిత్ నేతృత్వంలోని పార్టీ ఎంతో ఉత్సాహంగా ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటున్నాయి. మెజార్టీ ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ పార్టీల ప్రచారహోరు జోరులో మావోయిస్టులు ఎన్నికల బహిష్కరణ పిలుపు వెలవెలబోయింది. మావోల కంచుకోటగా భావించే బస్తర్‌లోని 12 నియోజకవర్గాల్లో జరిగిన తొలివిడత పోలింగ్‌లో ఆదివాసీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 71శాతం ఓట్లు పోలైనట్టు అధికారులు ప్రకటించారు. భానుప్రతాప్ పూర్‌లో ఏకంగా 79 శాతం పోలింగ్ జరిగింది. ఆ రకంగా బస్తర్‌లో సమాంతర ప్రభుత్వం కొనసాగుతోందన్న మావోయిస్టుల ప్రాభవం, ప్రభావం పూర్తిగా మసకబారిన విషయం స్పష్టంగా కనిపిస్తోంది. అయితే తమ ఉనికిఏదో మేరకు ప్రదర్శించాలనుకుని పోలింగ్ రోజు కొన్ని హింసాత్మక సంఘటనలకు తెగబడ్డారు. ఐఈడి బాంబు పేల్చగా కొందరు భద్రతా సిబ్బంది గాయపడ్డారు. ఇన్‌ఫార్మర్ల పేర ముగ్గురు అమాయక ఆదివాసీలను హత్యచేశారు. ఓ బిజెపి నాయకుడిని కాల్చి చంపారు. అడవుల్లో ఎన్‌కౌంటర్ జరిగినా ఎక్కడా పోలింగ్ ప్రక్రియ ఆగలేదు. నవంబర్ 2న ప్రధాని మోడీ బస్తర్ ప్రాంతంలో ప్రచారం నిర్వహించారు. అదేరోజు మావోలు పోలీసు ఇన్‌ఫార్మర్లు అంటూ ముగ్గురు గ్రామీణుల్ని కాల్చిచంపారు. అలాగే నారాయణపూర్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు దూబేను హతమార్చారు. ఈ ఘటనల అనంతరం భద్రతా బలగాలు గాలింపు జరపగా మావోల డంప్ ఒకటి బయటపడింది. అందులో మావోయిస్టు సాహిత్యం, వివిధ డాక్యుమెంట్లతోపాటు కొంత సామాగ్రి లభ్యమై నట్టు పోలీసులు ప్రకటించారు. అందులోని 'విస్తార్' పేర బస్తర్‌లో ఎలా విస్తరించాలో, ఎలా దూసుకుపోవాలో తెలిపే డాక్యుమెంట్ కీలకమైనదిగా భావిస్తున్నారు. రెడ్‌జోన్‌ను మరింత పటిష్టపరిచే ప్రణాళిక సైతం వారికి లభించిందని తెలుస్తోంది.వాస్తవానికి బస్తర్ తమ కంచుకోటగా, విముక్తి ప్రాంతాలున్న ప్రదేశంగా అబూజ్ మార్చ్ ఉన్న శత్రుదుర్భేధ్య అడవిగా భావిస్తూ బయటి ప్రపంచానికి బస్తర్‌లో తమ (మావోల సమాంతర) ప్రభుత్వమే కొనసాగుతోందని, దాని పరిధి ప్రతి సంవత్సరం విస్తరిస్తోందని ఆ విస్తరణను మరింత వేగవంతం చేస్తున్నామని అదే విస్తార్ ప్రణాళిక అని ఎంత గొప్పలు చెప్పుకున్నా అదంతా డొల్ల అనిమొన్నటి పోలింగ్ సరళి తెలియచేస్తోంది. 71 శాతం పోలింగ్ జరిగిందంటే మావోల ఎన్నికల బహిష్కరణ నినాదం ఏమాత్రం పనిచేయలేదని ప్రధాని మోడీ స్వయంగా బస్తర్ ప్రాంతంలో ప్రచారం చేశారంటే ఇక మావోల సమాంతర ప్రభుత్వం ఉనికి ఎక్కడఉన్నట్టు? ఎన్నికల పోరు-హోరు అంతటా మార్మోగుతుండగా తొలిసారి పెద్దసంఖ్యలో లోతట్టు అడవి బిడ్డలు పోలింగ్‌లో ఉత్సాహంగా పాల్గొన్న దృశ్యాలు వివిధ ప్రచార ప్రసార మాధ్యమాల్లో చక్కర్లు కొడుతుంటే మావోయిస్టులు చెప్పుకుంటున్న మాటలకు గొప్పలకు మాన్యత



ఎక్కడుంటుంది? నిజానికి మావోలు భ్రమల్లో బతుకుతున్నారనిపిస్తోంది. ఊహాలోకాల్లో జీవిస్తున్నారని భావించాల్సి వస్తోంది. వర్తమానంలో దేశంలోని ఐదురాష్ట్రాల్లో ప్రజాస్వామ్య పద్ధతిలోప్రజలు తమ ప్రభుత్వాలను ఎన్నుకునే ప్రక్రియలో ఎంతో క్రియాశీలంగా పాల్గొంటున్న విషయాన్ని గమనిస్తూనే, ప్రజాస్వామ్యంలో ప్రజల నిర్ణయాధికారం అంతిమం అని రాజకీయ పార్టీలన్నీ ఘోషిస్తుంటే మావోయిస్టులు ఇలా ఎన్నికల్ని బహిష్కరించి సాయుధ పోరాట ఉద్యమాల్లో సమీకృతం కావాలని ఆదివాసీలను రెచ్చగొడితేఅదెలా వాస్తవిక సమకాలీన సామాజిక రాజకీయ ప్రాధాన్యతగల అంశం అవుతుంది? అలాంటి వాతావరణం దేశంలో టార్చ్‌లైట్ వేసి వెతికినా ఎక్కడ కనిపించదు. ప్రపంచమంతటా ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతూ ఆ ప్రక్రియ మరింత చిక్కబడుతున్నవేళ మావోయిస్టులు అడవుల్లో ఉంటూ, సాయుధంగా తిరుగుతూ ఎన్నికల్ని బహిష్కరించాలని, ఓటువేసిన వారి చూపుడు వేలు నరికేస్తామని తీవ్ర హెచ్చరికలు జారీ చేస్తూ తమ ఫత్వాను ఖాతరు చేయనివారిని పోలీసు ఇన్‌ఫార్మర్ పేర కాల్చిచంపడం ఎంతవరకు సమంజసం? ఈ రకమైన చర్య ఏవిధంగా ఆమోదనీయమవుతుంది? ప్రజలే సుప్రీం అని రాజకీయం చేసే వారు ఇలా ప్రజల ప్రాణాలనే బలిగొంది. దశాబ్దాలుగా ఆ రాక్షసక్రీడను కొనసాగించడం ఆధునిక యుగంలో పూర్తిగా నిందనీయం! మానవ హక్కులు, రాజ్యాంగ హక్కులు జీవించే స్వేచ్ఛ భావవ్యక్తీకరణకు పెద్దపీట వేస్తూ గౌరవిస్తున్న వర్తమాన తరుణంలో అదేపనిగా హత్యాకాండకు తెగబడుతూ, ఇది ప్రజల రాజ్యాధికారం కోసమేనని బుకాయిస్తే అదెలా పవిత్రతను పొందుతుంది? ఏ చైనామోడల్ విప్లవం ముందుపెట్టుకుని దండకారణ్యంలో గెరిల్లా దళాలు నిర్మిస్తున్నారో ఆ ఆలోచన పూర్తిగా కాలంచెల్లిందన్న స్పృహ లేకపోవడం విడ్డూరం.చైనా విప్లవం వంద సంవత్సరాల క్రితంనాటిది. ఈ వందేళ్లలో ప్రపంచంలో మూడుపారిశ్రామిక విప్లవాలు వెలుగుచూసి వాటి ఫలితాలు పూర్తిగా ప్రజాపరమవుతున్న వాస్తవాన్ని తమ సౌకర్యార్థం విస్మరించి ఇంకా కార్మికుడు- శ్రమజీవి -పెట్టుబడిదారు, వారి మధ్య వర్గ వైరుధ్యం వైషమ్యం,ద్వేషం పతాకస్థాయికి చేరుకుని గొప్పశ్రామిక-కార్మికవిప్లవం పురుడు పోసుకుంటుందని తాము మంత్రసానితనం నెరపడానికి సిద్ధంగా ఉన్నామని అబూజ్‌మాడ్‌లో శిబిరాలు,రహస్య గుహల్లో కేంద్రాలు ఏర్పాటుచేసుకుని కలలు కనడంచూస్తేవారివన్నీ రంగులకలలని సాధారణ రాజకీయ జీవికి సైతం తెలుస్తోంది. సైన్స్-టెక్నాలజీ, కమ్యూనికేషన్స్ గరిష్ఠంగా అభివృద్ధి సాధించి కృత్రిమ మేథ, డిజిటల్ విప్లవం ప్రజల జీవితాల్లో భాగమై పరిఢవిల్లుతున్న చిత్రం కళ్లకు కనిపిస్తుండగా మావోల కలలు ఎలా నిజమయ్యే అవకాశముంది? ప్రపంచమంతటా జ్ఞానసమాజం కనిపిస్తోంది. దీన్ని కాదని కార్మికవర్గ నియంతృత్వంలో సమసమాజాన్ని నిర్మిస్తామని సాయుధ దాడులకు తెగబడితే, సిద్ధాంత గంతలు కట్టుకుని సమకాలీన సమాజాన్ని చూస్తే ప్రజల ఆకాంక్షలు ఆలో చనల 'నాడీ' ఎలా పట్టుకోగలుగుతారు? సమకాలీన సాంకేతిక పరిజ్ఞానాన్ని పట్టించుకోకుండా, ప్రజలపై, వారి జీవితాలపై, వారి ఆలోచనల ప్రక్రియపై అదెలా ప్రభావం చూపుతుందో పట్టించుకో కుండా గతంలో కాంగ్రెసు (మహాసభ)లో తీసుకున్న నిర్ణయాలే శిలాశాసనమని, శిరోధార్యమని భావిస్తూ బస్తర్ అడవుల్ని ఇలా ఎర్రబార్చడం, ఎన్నికలవేళ మరింతగా ఎర్రబార్చేందుకు యత్నిం చడం పూర్తిగా రాజకీయ అవివేకం తప్ప అద్భుతం అనిపించు కోదు.ప్రజల జీవితాలను తమ విశ్వాసాలకు, కాలం చెల్లిన సిద్ధాంతాలకు బలి ఇవ్వడం న్యాయంకాదు. అందులో పేద ప్రజల, శ్రామిక వర్గాల మేలుదాగున్నదని ఇంకా ఎన్ని దశాబ్దాలు బుకాయిస్తారు? శ్రామిక -కార్మికవర్గం నిర్వచనం పూర్తిగా మారిం దన్న స్పృహ లేకుండా విశృంఖలంగా వ్యవహరించడం విషాదం తప్ప విజ్ఞత అనిపించుకోదు. ●



## జమ్మూకాశ్మీర్ లోయలో పడిన బస్సు

# 36మంది దుర్మరణం

**శ్రీనగర్,నవంబరు 15:** బస్సు లోయలో పడి 36 మంది దుర్మరణం చెందిన ఘటన జమ్మూ కశ్మీర్‌లో చోటు చేసుకుంది. జమ్మూ కశ్మీర్‌లో ప్రయాణికులతో వెళ్తున్న బస్సు ఘోర ప్రమాదానికి గురైంది. కిష్త్వాఢ్ నుంచి జమ్మూ వెళ్తున్న ఓ బస్సులోయలో పడిపోయిన ఘటనలో 36 మంది దుర్మరణం చెందారు. మరో 19 మంది గాయపడ్డారు. వీరిలో ఆరుగురి పరిస్థితి విషయమంగా ఉన్నట్లు కేంద్రమంత్రి జితేంద్రసింగ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం జమ్మూలోని డోడాజిల్లాలో బటోత్-కిష్త్వాఢ్ జాతీయరహదారిపై ఈ ఘోరం చోటుచేసుకుంది. కిష్త్వాఢ్‌నుంచి సుమారు 50 మంది ప్రయాణికులతో బుధవారంఉదయం బస్సు బయలుదేరింది. ఈ క్రమంలో తృంగాల్ అస్సార్ ప్రాంతానికి చేరుకోగానే దాదాపు 300అడుగుల లోయలో బస్సు జారిపడింది. ఈ సమాచారం తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికితరలించి చికిత్స అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అక్కడి పరిస్థితులను ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

డోడా బస్సు దుర్ఘటనపై ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుంటుం బాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగాకోలుకోవాలని ఆకాంక్షించారు. మృతులకు ప్రధానమంత్రి సహాయనిధి నుంచి రూ.2లక్షలు, క్షతగాత్రులకు రూ.50వేలు చొప్పున ఎక్స్‌గ్రేషియో ప్రకటించారు.



## ఆరునెలలు కేదార్‌నాథ్ ఆలయం తలుపులు మూసివేత


**డెహ్రాడూన్, నవంబరు 15:** ఉత్తరాఖండ్‌లో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన కేదారీశ్వరుడి ఆలయ తలుపులు మూసివేశారు. కేదార్‌నాథ్ అత్యధికంగా సందర్శించే మతపరమైన ప్రదేశాలలో ఒకటిగా ప్రసిద్ధిచెందింది. ఈ ఆలయాన్ని సందర్శించేందుకు నిత్యం లక్షలాది మంది భక్తులు తరలివస్తుంటారు. కేదార్‌నాథ్ ఆలయాన్ని ప్రతి యేటా దీపావళి రెండు రోజులు తరువాత మూసివేయడం జరుగుతుంది. ఈ యేడాది కూడా అదే పద్ధతిని, అదే సంప్రదాయాన్ని కొనసాగించారు. ఆలయం మూసివేత కార్యక్రమంలో ఎంతో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని చూసేందుకు కూడా భారీసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయ మూసివేత కార్యక్రమం ఇండియన్ ఆర్మీ ఆధ్వర్యంలో జరిగింది. బుధవారం ఉదయం ఎనిమిది గంటలకు ఈ కార్యక్రమాన్ని ఆలయపూజారులు ఎంతో సంప్రదాయంగా వేదమంత్రాలను పఠిస్తూ ఆలయ తలుపులు మూసివేశారు. ఈ కేదార్‌నాథ్ ఆలయ ప్రాముఖ్యత ఏంటంటే ఆలయ తలుపులు తెరిచే కార్యక్రమం ఎంత ఘనంగా నిర్వహిస్తారో, అలాగే ఆలయ మూసివేత కార్యక్రమం ఉంటుంది. ఆరునెలలపాటు ఈ ఆలయాన్ని మూసివేస్తారు. ఈ ఆరునెలలు శివయ్య పంచముఖీ దేవత విగ్రహాన్ని ఉఃమత్‌కు మారుస్తారు. ఈసారి కూడా అదే పద్ధతిన ఎంతో వైభవంగా జరిపారు. భక్తుల కోలాహలంతో ఆ ప్రాంగణమంతా హరహరమహదేవా అంటూ శివనామస్మరణతో మారుమోగింది. యాత్రికులు ఎంతో భక్తిశ్రద్ధలతో విగ్రహాన్ని ఉఃమత్‌కు మార్చడం జరిగింది. ఆ సమయంలో వేలాదిమంది భక్తులు శివనామస్మరణ చేసుకుంటూ నడిచారు. ఇక, ఈ ఆరునెలలు ఉఃమత్‌లోని భోలేనాథ్‌కు పూజ కార్యక్రమాలు చేస్తారు. ఈ ఆరునెలలు ముగిసిన అనంతరం ఎవరైతే ఈ పవిత్ర స్థలాన్ని సందర్శించాలనుకుంటారో ముందుగా అధికారిక వెబ్‌సైట్ నుంచి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత అదే వెబ్‌సైట్ నుండి తమ ఇ పాస్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి.

అయితే కొత్త మార్గదర్శకాల ప్రకారం, ప్రతిరోజు నిర్దిష్ట సంఖ్యలో మాత్రమే సందర్శకులను అనుమతించడం జరుగు తుంది. ఆ ఆలయం గౌరీకుండ్ నుండి సుమారు 18కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. శీతాకాలంలో భారీ హిమపాతం కారణంగా ఆలయానికి వెళ్లే అన్ని మార్గాలు ఆరునెలలపాటు మూసివేస్తారు. తిరిగి ఏప్రిల్, మేనెలల్లో ఈ ఆలయ తలుపులు, మార్గాలు తీయడం జరుగుతుంది.

## రాజస్థాన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి గుర్మీత్‌సింగ్ కన్నుమూత

## 25న ఓటింగ్ రద్దు

**జైపూర్, నవంబరు 15:** త్వరలో జరగబోయే రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున బరిలోకి దిగిన గుర్మీత్‌సింగ్ కున్నార్ కన్నుమూసారు. శ్రీగంగానగర్ జిల్లాలోని శ్రీకరణ్‌పూర్ అసెంబ్లీ స్థానం నుంచి ఆయన ఎన్నికల బరిలో నిలిచారు. గుర్మీత్‌సింగ్ కున్నార్ ఢిల్లీలోని ఎయిమ్స్ ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు. గుర్మీత్‌సింగ్ కున్నార్ కుమారుడు రూబీకున్నార్ తండ్రి మరణవార్తను మీడియాకు తెలిపారు. 75 యేళ్ల గుర్మీత్ సింగ్ కున్నార్ అనారోగ్యంతో ఈ నెల 12న ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చేరారు. గుర్మీత్‌సింగ్ మృతితో కుటుంబసభ్యులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, మద్దతుదారుల్లో విషాద ఛాయలు అలముకున్నాయి. ఎన్నికలకు ముందు అభ్యర్థి మృతి చెందడంతో శ్రీకరణ్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఈ నెల 25న జరగాల్సిన పోలింగ్ వాయిదా పడింది. శ్రీకరణపూర్ అసెంబ్లీస్థానానికి 2018లో జరిగిన ఎన్నికల్లో



కాంగ్రెస్ అభ్యర్థి గుర్మీత్‌సింగ్ కున్నార్ విజయం సాధించారు. స్వతంత్ర అభ్యర్థి పృథ్వీపాల్ సింగ్ సంధు రెండో స్థానంలో నిలవగా, బిజెపికి చెందిన సురేంద్రపాల్‌సింగ్ టీటీ మూడోస్థానంలో నిలిచారు. ఇప్పుడు ఈ ముగ్గురూ మళ్లీ ముఖాముఃగా తలపడేందుకు సిద్ధం అయ్యారు. కాగా సంధు ఆమ్ ఆద్మీ పార్టీ టిక్కెట్‌పై పోటీ చేస్తున్నారు. అయితే త్వరలో జరగబోయే రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు గుర్మీత్‌సింగ్ కున్నార్ కన్నుమూశారు.

# ఆల్ షిఫా ఆసుపత్రి కింద హమాస్ కమాండ్ సెంటర్: అమెరికా



**వాషింగ్‌టన్,నవంబరు 15:** గాజాలోని అల్-షిఫా ఆస్పత్రి కింద హమాస్ కమాండ్ సెంటర్ ఉందని అమెరికా ప్రకటించింది. ఇన్నాళ్లు ఆస్పత్రి చుట్టుకప్కల దాడులు చేసిన ఇజ్రాయెల్ దళాలు నేడు.. మరో అడుగు ముందుకేశాయి. దీంతో అల్‌షిపా వద్ద పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. గాజాలోని అతిపెద్ద ఆస్పత్రి అయిన అల్-షిఫాపై అమెరికా తొలి సంచనల ప్రకటన చేసింది. ఆ ఆస్పత్రి కింద హమాస్ కమాండ్ సెంటర్ ఉందని తమకు ఇంటెలిజెన్స్ సమాచారం లభించిందని పేర్కొంది. ఈ మేరకు అమెరికా నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కోఆర్డినేటర్ జాన్ కిర్బీ ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ అల్-షిఫా ఆస్పత్రి కింద హమాస్ భారీగా ఆయుధాలను భద్రపర్చిందని వివరించారు. ఆ ఆస్పత్రిని చుట్టుముట్టిన తర్వాత తొలిసారి అమెరికా నుంచి ఇజ్రాయెల్ దళాలకు మద్దతు లభించింది. ఓ పక్క పౌరఆస్పత్రులను రక్షించాలని ఇజ్రాయెల్‌పై అంతర్జాతీయ ఒత్తిడి పెరుగుతున్న సమయంలో ఈ ప్రకటన వెలువడగం గమనార్హం. హమాస్, ఇస్లామిక్ జిహాద్ సంస్థలు గాజాలోని ఆస్పత్రుల కింద సొరంగాలను సైనిక కార్యకలాపాలకు, బందీలను దాచేందుకు వాడుతున్నట్లు వివిధ మార్గాల్లో వచ్చిన ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగానే గుర్తించామన్నారు. హమాస్, పాలస్తీనా ఇస్లామిక్ జిహాద్ సంస్థలు గాజాలోని ఆస్పత్రుల కింద సొరంగాలను సైనిక కార్యకలాపాలకు, బందీలను దాచేందుకు వాడుతున్నట్లు వివిధ మార్గాల్లోవచ్చిన ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగానే గుర్తించామన్నారు. హమాస్, పాలస్తీనా ఇస్లామిక్ జిహాద్ సంస్థలు గాజాలోని అల్‌షిఫా ఆస్పత్రి నుంచి కమాండ్ అండ్ కంట్రోల్ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. అక్కడ వారు ఆయుధాలను దాచారు. ఇజ్రాయెల్ దాడులకు బదులిచ్చేందుకు సిద్ధమవుతున్నారు. వారు ప్రజల్లో పూర్తిగా కలిసిపోయే కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. అమాయక ప్రజలు ఉన్నచోట వైమానిక దాడులు చేయడాన్ని, కాల్పులు జరపడాన్ని మేము సమర్థించం.ఆస్పత్రులు, పేషంట్లను కచ్చితంగా కాపాడాలి.హమాస్ చర్యలు గాజ పౌరులను రక్షించాల్సిన బాధ్యత నుంచి ఇజ్రాయెల్‌ను దూరం చేయలేవు. ఈ విషయాన్ని మేం చాలా సందర్భాల్లో చెప్పాం అని కిర్బీ చెప్పారు. మరోవైపు శ్వేత సౌధం ప్రకటనపై హమాస్ స్పందిస్తూ.. ఆస్పత్రులపై తీవ్రమైన చర్యలు తీసుకోవడానికి, గాజా వైద్య వ్యవస్థను ధ్వంసం చేయడానికి శ్వేతసౌధం ఇజ్రాయెల్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని ఆరోపించింది. హమాస్ కమాండ్ సెంటర్ ఉన్నట్లు చెబుతున్న అల్-షిఫా ఆస్పత్రిలోకి ఇజ్రాయెల్ దళాలు ప్రవేశించాయి. ప్రత్యేక్ష సాక్షుల కథనం ప్రకారం ట్యాంకులు, సైన్యం ఆస్పత్రిలోకి చేరుకొని అత్యవసర విభాగంలోకి ప్రవేశించాయి. ఆస్పత్రిలో దాక్కొన్న హమాస్ దళాలు లొంగిపోవాలని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ హెచ్చరికలు జారీ చేసింది. అంతకు ముందే ఈ ఆస్పత్రిలో కచ్చితమైన సమాచారంతో లక్ష్యలపై దాడులు చేసినట్లు ఐడీఎఫ్ పేర్కొంది. ఈ దాడిలో వైద్యసిబ్బంది, అరబిక్ భాష తెలిసిన వారిని వెంట తీసుకెళ్లినట్లు ఐడీఎఫ్ పేర్కొంది. ఇక్కడ దాడి నిర్వహించడం కోసం దళాలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు తెలిపింది. మరోవైపు అల్-షిఫా ఆస్పత్రిలో పరిస్థితి దారుణంగా ఉందని అక్కడ సహాయకులు చెబుతున్నారు.హమాస్ ఆధ్వర్యంలోని గాజా ఆరోగ్యశాఖ ప్రతినిధి డాక్టర్ ఆల్ ఖుద్రా స్పందిస్తూ వేలమంది నిరాశ్రయులు తలదాచుకొంటున్నారని పేర్కొన్నారు. అంతర్జాతీయ పరిశీలకులు ఈ ఆస్పత్రికి రావచ్చని ఆహ్వానించారు. ఇజ్రాయెల్ దళాల ఆపరేషన్‌కు మూడు గంట ముందు ఈప్రకటన వెలువడింది. ఈ ఆస్పత్రిలో 1500మంది వైద్య సిబ్బంది, 7000 మంది నిరాశ్రయులు ఉన్నారని అల్‌ఖుద్రా వెల్లడించారు.

### దాడులను ఆపండి, చిన్నారులు చనిపోతున్నారు:జస్టిన్ ట్రూడో

**టోరోంటో,నవంబరు 15 :** హమాస్ లక్ష్యంగా గాజాపై ఇజ్రాయెల్ జరుపుతున్న దాడుల్లో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. మృతుల్లో చిన్నారులు కూడా ఉండటం బాధాకరం. ఇజ్రాయెల్ చర్యలపై కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో స్పందించారు. హమాస్‌ను సమూలంగా నాశనం చేసేందుకు గాజాపై ముప్పేట దాడులను చేస్తోంది. ఈ దాడులో ఎంతో మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడంపై యావద్ ప్రపంచం ఆందోళన వ్యక్తం చేస్తోంది. యుద్ధం కారణంగా గాజాలో చిన్నారులు, మహిళలు మృత్యువాత పడడంపై కెనడా ప్రధానమంత్రి జస్టిస్ ట్రూడో స్పందించారు. స్థానిక మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ ప్రభుత్వం సంయమనం పాటించాలని కోరుతున్నా. యుద్ధం కారణంగా కుటుంబాల నుంచి విడిపోయిన వారిని తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లల్ని చూస్తున్నాం. మహిళలు, చిన్నారుల హత్యలను కూడా చూస్తున్నాం. దయచేసి తక్షణమే ఈ చర్యలను ఆపాలి అని ట్రూడో కోరారు. అంతేకాకుండా, హమాస్‌ను ఉద్దేశించి ట్రూడో కీలక వ్యాఖ్యలు చేశారు. యుద్ధంలో అమాయక పాలస్తీనా ప్రజలను అడ్డుపెట్టుకుని ఉగ్రవాదులు రక్షణ పొందడం సరికాదన్నారు. వారి వద్ద బందీలుగా ఉన్న ఇజ్రాయెల్ పౌరులను విడిచిపెట్టాలన్నారు.ట్రూడో వ్యాఖ్యాలపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నేతన్యాహు ఎక్స్ వేదికగా ఘాటుగా స్పందించారు. తమ పౌరులపై హమాస్ జరిపిన మారణహోమాన్ని గుర్తుచేశారు. పౌరులను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ దాడులు జరపడం లేదు. హమాస్ ఉద్దేశపూర్వకంగా పౌరులకు హాని కలిగించేందుకు ప్రయత్నిస్తోంది. ప్రస్తుత చర్యలకు బాధ్యత వహించాల్సింది ఇజ్రాయెల్ కాదు. అన్యాయంగా సామాన్యపౌరులను ఊచకోత కోశారు. గాజా ప్రజలకోసం ఇజ్రాయెల్ మానవతా కారిడార్లు, సేఫ్‌జోన్లను అందిస్తుంటే హమాస్ వాటిని అడ్డుపెట్టుకుని నేరాలకు పాల్పడుతోంది. హమాస్‌ను ఓడించేందుకు అన్ని దేశాలు ఇజ్రాయెల్‌కు మద్దతు ఇవ్వాలి అని కోరారు. ఇదిలా ఉండగా గాజాలోని అతి పెద్ద అల్-షిఫా ఆస్పత్రి కేంద్రంగా ఇజ్రాయెల్ దళాలకు, హమాస్ మిలిటెంట్లకు మధ్య భీకర



పోరు సాగుతోంది. దీంతో ఆస్పత్రిలో జనరేటర్ పనిచేయకపోవడంతో ముగ్గురు శిశువులతోపాటు నలుగురు రోగులు మృతిచెందారు.

ఇజ్రాయెల్ చర్యలను ట్రూడో తప్పుబట్టారు. గాజాపై ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులను సోషల్ మీడియా ద్వారా ప్రపంచమంతా చూస్తోంది.

## గిరిజనుల సంక్షేమానికి రూ.24,000కోట్లతో కొత్త పథకం

**భోపాల్, నవంబరు 15:** గిరిజనుల సంక్షేమం కోసం రూ.24,000 కోట్లతో కొత్త పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించబోతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెప్పారు. మధ్యప్రదేశ్‌లోని బేతుల్ జిల్లాలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోడీ ప్రసంగించారు. రాష్ట్రంలో బిజెపి ఘనవిజయం సాధించడం ఖాయమని పునరుద్ఘాటించారు. తమ పార్టీ సభలకు జనం భారీ ఎత్తున తరలివస్తున్నారని చెప్పారు. మధ్యప్రదేశ్‌లో మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు తమ పార్టీ పట్ల అపూర్వమైన విశ్వాసం, మమకారం చూపుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు. బుధవారం జనజాతీయ గౌరవ్ దివస్‌ను జరుపుకోబోతున్నామని, జార్ఖండ్‌లో భగవాన్ బిర్సా ముండాకు నివాళులు అర్పించబోతున్నాని తెలిపారు. గిరిజను సంక్షేమమే ధ్యేయంగా రూ.24,000 కోట్ల పథకాన్ని ప్రకటించనున్నట్లు వివరించారు. మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష కాంగ్రెస్ పరాజయాన్ని ఇప్పటికే అంగీకరించిందని ప్రధాని మోడీ చెప్పారు. మోడీ గ్యారంటీల ముందు కాంగ్రెస్ నకిలీ హామీలు పనిచేయవని



తేల్చి చెప్పారు. ఆ విషయం కాంగ్రెస్‌కు కూడా తెలుసన్నారు. ఆ పార్టీ ఇక అదృష్టాన్ని నమ్ముకోవాల్సిందేనని స్పష్టం చేశారు. ఆర్టికల్ 370 రద్దు, త్రిపుల్ తలాఖ్ రద్దు, అయోధ్యలో రామమందిర నిర్మాణం గురించి కాంగ్రెస్ ఏనాడు ఆలోచించలేదని తప్పుబట్టారు. వాటన్నింటినీ తమ ప్రభుత్వం ఆచరణలో చేసి చూపించిందని పేర్కొ న్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఖచ్చితంగా అమలు చేస్తామని, ఇది మోడీ ఇస్తున్న గ్యారంటీ అని వ్యాఖ్యానించారు. ప్రజల జేబుల్లో మేడ్ ఇన్ చైనా ఫోన్లు మాత్రమే కనిపిస్తున్నాయంటూ కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్య లను ప్రధాని మోడీ తిప్పికొట్టారు. మొబైల్ ఫోన్ల తయారీలో మనదేశం ప్రపంచంలోనే రెండో స్థానానికి చేరుకుందని వెల్లడించారు. అలాంటి మూర్ఖుల సర్దార్ ప్రపంచంలో ఉంటారా? అని రాహుల్‌పై మండిపడ్డారు. భారత్ నుంచి ఏటా రూ.లక్ష కోట్ల విలువైన ఫోన్లు ఎగుమతి అవుతున్నాయని చెప్పారు. ఆకాశంలో విహరిస్తున్న కాంగ్రెస్ నాయకులకు వాస్తవాలు ఏమిటో తెలియవని ఎద్దేవా చేశారు. మనదేశం సాధిస్తున్న విజయాలను కళ్లతో చూడలేని జబ్బు వారికి ఉందని విమర్శించారు. భారత్ వోకల్ ఫర్ లోకల్‌గా మారిందన్నారు. స్వదేశీ ఉత్పత్తులు మార్కెట్లను ముంచెత్తుతున్నాయని, ఈ పరిణామంపై వ్యాపార, వాణిజ్య వర్గాలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నాయని ప్రధానమంత్రి వెల్లడించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే విధ్వంసమే అవుతుందని ఓటర్లను అప్రమత్తం చేశారు.

## మరో కొత్తక్షిపణిని పరీక్షించిన ఉత్తరకొరియా

**ప్యాంగాంగ్,నవంబర్15:** ఉత్తర కొరియా మరో సరికొత్త క్షిపణి ఇంజిన్‌ను పరీక్షించింది. ఆ దేశంపై ఇప్పటికే ఐరాస ఆంక్షలు ఉన్నా ఈ పరీక్ష జరగడం గమనార్హం. ఇది తమ వ్యూహాత్మక దాడి సామర్థ్యాన్ని పెంచుతుందని ఉత్తకొరియా చెబుతోంది. మిమర్శనలను లెక్కచేయకుండా ఉత్తర కొరియా క్షిపణి అభివృద్ధికార్యక్రమాన్ని కొనసాగిస్తోంది. తాజాగా కిమ్ సర్కారు ఓ మధ్యశ్రేణి బాలిస్టిక్ క్షిపణి కోసం ఘన ఇంధనం ఆధారంగా నడిచే ఇంజిన్‌ను పరీక్షించింది. ఈవిషయాన్ని ఆదేశ మీడియా కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ ప్రకటించింది. ఈ క్షిపణుల వినియోగానికి సంబంధించి ఉత్తర కొరియాపై ఆంక్షలు ఉన్నాయి. 'ఉత్తర కొరియా మరోసారి మధ్యశ్రేణి బాలిస్టిక్ క్షిపణుల (ఐఆర్‌బీఎం) కోసం సరికొత్త హైథ్రస్ట్ సాలిడ్‌ఫ్యూయల్ ఇంజిన్‌ను అభివృద్ధి చేసింది. ఇవి వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైనవి. ఈ పరీక్షతో నమ్మకమైన, ఆధారపడదగిన ఐఆర్‌బీఎంల తయారీ వేగవంతం అవుతుంది' అని కేసీఎన్‌ఏ పత్రిక పేర్కొంది. ఈ పరీక్ష నవంబర్11-14 మధ్యలో జరిగినట్లు వెల్లడించింది. ఈపరీక్షలపై కేసీఎన్‌ఏ కథనం ప్రకారం ఉత్తకొరియా జనరల్ మిసైల్ బ్యూరో స్పందిస్తూ.. 'దేశం అత్యంత దారుణమైన అస్థిర పరిస్థితులను ఎదుర్కొనే సమయంలో వ్యూహాత్మక దాడులు చేసే



సామర్థ్యాన్ని సైన్యానికి అందించడంలో ఈ పరీక్షలు చాలా కీలకం' అని పేర్కొంది. క్షిపుణుల్లో ఘన ఇంధన ఇంజిన్ల వినియోగంతో వాటి రవాణా తేలికవుతుంది. అంతేకాదు. వీటిని ప్రయోగించడం కూడా తేలిక. ఈ ఫీచర్ల కారణంగా ఈ క్షిపుణులను గుర్తించడం కూడా ప్రత్యేర్థులకు కష్టంగా మారుతుంది. ఇటీవల కాలంలో ఉత్తరకొరియా క్షిపణి పరీక్షలను వేగవంతం చేసింది. కొన్నాళ్ల క్రితమే తొలిసారి ఘన ఇంధన సాయంతో ప్రయోగించే ఖండాతర క్షిపణి, సబ్‌మెరైన్ నుంచి ప్రయోగించే మిసైల్‌ను పరీక్షించింది. వాస్తవానికి ఉత్తరకొరియా క్షిపణి పరీక్షలపై ఐరాస ఆంక్షలు ఉన్నాయి. మరోవైపు రష్యా సహజవనరుల శాఖ మంత్రి అలెగ్జాండర్ కొజెలోవ్ ప్యాంగ్యాంగ్‌లో పర్యటిస్తున్న సమయంలోనే ఈ పరీక్ష జరపడం గమనార్హం. ఆయన పర్యటన సందర్భంగా ఇరుదేశాల మధ్య వాణిజ్యం, ఆర్థిక సంబంధాలు, టెక్నాలజీ వంటి అంశాల్లో సహకారంపై చర్చలు జరుగుతున్నాయి. మరోవైపు రష్యాకు ఈ దేశం నుంచి భారీగా ఆయుధాలు సరఫరా అవుతున్నాయి. ఆగస్టులోనే దాదాపు 10లక్షల ఫిరంగి గుండ్లను ఉత్తర కొరియా పంపించి ఉండవచ్చని దక్షిణకొరియా నిఘా విభాగం ఇటీవల అంచనా వేసింది. నౌకలు, ఇతర మార్గాల ద్వారా ఈ ఫిరంగి గుండ్లు తరలించినట్లు దక్షిణ కొరియా జాతీయ నిఘా విభాగం భావిస్తున్నట్లు స్థానిక చట్టసభ్యుడు యూ సాంగ్-బుమ్ పేర్కొన్నారు.

## భారతీయ విద్యార్థులకు రష్యా స్కాలర్ షిప్‌లు



**చైన్నై,నవంబర్15:** రష్యాలోని పలు యూనివర్సిటీలు భారతీయ విద్యార్థుల కోసం ప్రత్యేక స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ అందుబాటులోకి తీసుకొచ్చాయి. ఈ విషయాన్ని చెన్నైలోని రష్యన్ హౌస్ ఓ ప్రకటనలో వెల్లడించింది. విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే భారత విద్యార్థులకు రష్యా ఓ ఆఫర్‌ను ప్రకటించింది. తమ దేశంలోని విశ్వవిద్యాలయాల్లో భారతీయ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా స్కాలర్‌షిప్‌లు అందించనున్నట్లు తెలిపింది. ఈ మేరకు చెన్నైలోని రష్యన్ హౌస్ బుధవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. 'రష్యాలో ఉన్నత విద్యనుచదవాలనుకునే భారతీయ విద్యార్థులు.. మా యూనివర్సిటీలు అందించే స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు' అని తెలిపింది. ఈ ప్రోగ్రామ్ కింద 89 ప్రాంతాల్లోని 766 రష్యన్ యూనివర్శిటీల్లో ఉన్నత విద్యను దరఖాస్తు చేసుకునే విద్యార్థులకు 200గ్రాంట్ల వరకు స్కాలర్‌షిప్ ఇవ్వనున్నారు.జనరల్ మెడిసిన్, ఫిజిక్స్, న్యూక్లియర్ పవర్, ఏరోనాటికల్ ఇంజినీరింగ్ తదితర కోర్సుల్లో ఈ స్కాలర్‌షిప్‌లను ప్రకటించారు. అండర్ గ్రాడ్యుయేట్, రీసర్చ్ ప్రొగ్రామ్‌కు దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయని రష్యన్ హౌస్ తమ ప్రకటనలో తెలిపింది. ఇందుకోసం www.education-in-russia.com వెబ్‌సైట్‌లో విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది. పూర్తి వివరాలను వెబ్‌సైట్‌నుంచి తెలుసుకోవచ్చని తెలిపింది.

# ఎపిలో సచివాలయాలను సందర్శించిన ఢిల్లీ ప్రత్యేక బృందం

### ప్రభుత్వ పథకాల అమలుపై పర్యవేక్షణ

**తొట్టంబేడు, నవంబర్ 15 ప్రభాతవార్త:** పట్టణంలోని కాసాగార్డెన్‌లో ఉన్న విస్తరణ శిక్షణ కేంద్రంలో ఎపిఎస్ఐఆర్‌డి జాయింట్ డైరెక్టర్ బుధవారం దోసిరెడ్డి సందర్శించారు. డిల్లీ నుంచి ఎంపిక చేసిన 35 మంది అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ల శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కేంద్రప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వశాఖలో పనిచేసే అసిస్టెంట్ సెక్షన్ అధికారులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలను క్షేత్రస్థాయి స్థితిగతులను తెలుసుకోవడానికి ఈశిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఎపిఎస్ఐఆర్‌డి అసిస్టెంట్ డైరెక్టర్ తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తు న్న పథకాలు గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో ఏవిధంగా అమలు జరుగుతున్నాయి వాటి స్థితిగ తులు ఏమిటి, వాటి ఫలితంగా సత్ఫలితాలు లభిస్తున్నాయా?లేదా తదితర అంశాలను అధ్యయనం చేయడానికి కేంద్రప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖలో పనిచేస్తున్న అసిస్టెంట్ సెక్షన్ అధికారులకు క్షేత్రస్థాయిలో పరిశీలనకు సంబందించి చర్చించారు.వారికి అవసరమైన మార్గదర్శకాలు సూచించారు. కేంద్రంలోని వివిధ మంత్రిత్వశాఖలో పనిచేస్తున్న ఎఎస్ఓలకు అవగాహన కల్పనలో భాగంగా 35మందిని రాయలసీమ జిల్లాలోను క్షేత్ర పరిశీలనకు పంపగా, మరోబ్యాచ్ విజయవాడలోను, 34మందిని కోస్తా జిల్లాలో పరిశీలనకు పంపామని అసిస్టెంట్ జాయింట్ డైరెక్టర్ దోసిరెడ్డి తెలిపారు. ఈనేపధ్యంలో బుధవారం తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలోని తొట్టంబేడు గ్రామాన్ని సందర్శించారు. తొట్టంబేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పక్కనే ఉన్న చెత్తనుంచి సంపద తయారీకేంద్రం, రైతు భరోసా కేంద్రం, సచివాలయాన్ని సందర్శించారు. సచివాలయంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, ప్రజలు ఎలా చేరవేస్తున్నారన్న అంశాలపై ఆరాతీశారు. ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న సేవలు, అందిస్తున్న మందులను పరిశీలించి సిబ్బందితో చర్చించి తెలుసుకున్నారు. సచివాలయంలో ఎన్ని పథకాలు అమలు చేస్తున్నారు. అవి ప్రజలకు ఎలా ఉపయోగపడుతాయో తెలుసుకున్నారు. వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజలకు పథకాలు చేరవేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం వాలంటీర్ల వ్యవస్థను ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ఇది పూర్తిస్థాయిలో సక్సెస్ అయ్యిందని డిల్లీ బృందానికి వివరించారు. అనంతరం గ్రామాల్లో పర్యటించి వారి స్థితిగతులను తెలుసుకున్నారు. భారత్ దర్శన్‌లో భాగంగా తాము ఇక్కడకు వచ్చామని అమలు చేస్తున్న పథకాలు ఎలా ఉన్నాయో తెలుసుకున్నామన్నారు.బృందంలోని సభ్యులు అంజుతన్వార్, అనిషాజైన్,దివ్యాన్సి త్రిపాఠి, సునీల్ కుమార్,మీనా,ప్రియాంక, మీనా, అరవింద్ కుమార్‌కర్వలుమాట్లాడుతూ కేంద్రరాష్ట్రాలు అమలు చేస్తున్న పథకాలు ఎలా అమలు అవుతున్నాయో తెలుసుకునేందుకు శిక్షణకు వచ్చామన్నారు. విస్తరణ శిక్షణ కేంద్రంలో తమకు అన్ని వసతులు సమకూర్చారన్నారు. ఈనెల 25 వరకు ఒక్కొక్క మండలంలో పర్యటిస్తారు. కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ దోసిరెడ్డితో పాటు, ఈటిసి ప్రిన్సిపల్ నాగ పద్మజ, ఎంపిడిఓ సురేష్‌బాబు,పంచాయతీ కార్యదర్శి అంకయ్య తదితరులు పాల్గొన్నారు.




తొట్టంబేడులో ఉన్న చెత్తసంపద తయారీ కేంద్రాన్ని సందర్శించిన ఢిల్లీ బృందం

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# జిల్లాలో సాగునీటి ఎద్దడి లేదు, రైతులు ఆందోళన పడొద్దు ఉపముఖ్య మంత్రి కొట్టు సత్యనారాయణ

భీమవరం నవంబరు 15 ప్రభాతవార్త : జిల్లాలో దాళ్వా సాగుకు నీటి ఇబ్బంది లేదని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఇందుకు అనుగుణంగా నీటి సరఫరా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఉప ముఖ్య మంత్రి, రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ స్పష్టం చేశారు. స్థానిక కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో బుధవారం సాయంత్రం జిల్లా నీటిపారుదల సలహా మండలి, వ్యవసాయ సలహా మండలి సమావేశాలను సంయుక్తంగా జిల్లా కలెక్టరుపి.ప్రశాంతి అధ్యక్షతనజరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ ఈసారి వర్షాలు తక్కువగా కురవడం, గోదావరిలో నీటి లభ్యత తక్కువగా ఉన్న కారణంగా రబీ పంట సాగుకు సాగునీటి కొరత లేకుండా చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో సాగునీటికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని జిల్లా అధికారులను మంత్రి ఆదేశించారు. వచ్చే ఏడాది మార్చి 31 నాటికి కాలువలకు సాగునీటి విడుదల నిలిపి వేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతి రైతు నారుమళ్లను డిసెంబరు 15 నాటికి పూర్తి చేయడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సకాలంలో నారుమళ్లు వేసుకుని ఉడుచుకునే విధంగా రైతులలోపూర్తి అవగాహన కల్పించాలన్నారు. అందుబాటులో ఉన్న నీటిని ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలో అనేది రైతులకు తెలియజేప్పాలన్నారు. సాగునీటి, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయ కమిటీ ఏర్పాటు చేసుకుని సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా సాగునీటి విడుదల ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. నారుమళ్ళలో జాప్యం చేస్తే జిల్లా



అంతటా ప్రభావం చూపించి సాగునీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. మండలాల వారీగా ప్రాధాన్యతను బట్టి సాగునీరు అందిస్తామని, అందుకు అనుగుణంగా నారుమడులు వేసే విధంగా ఏర్పాట్లు చేసుకోవలన్నారు.

## ఫిషర్మన్ కార్పొరేషన్ కు చైర్మన్ గా నాగరాజు
## నియోజవర్గానికి మరో పదవి తెచ్చిన ముదునూరి



ప్రభాత వార్త ...నరసాపురం : మండలంలోని వేములదీవి వెస్ట్ గ్రామానికి చెందిన తిరుమల నాగరాజుకు కార్పొరేషన్ చైర్మన్ లభించింది నరసాపురం నియోజకవర్గంలో మత్స్యకారులు ఎక్కువగా ఉన్నారు రాబోయే ఎన్నికల్లో నరసాపురం నియోజకవర్గానికి జనసేన తరఫున ఆ సామాజిక వర్గానికి చెందిన నాయకర్ పోటీ చేసే అవకాశం ఉంది దీనిని ఢీకొనేందుకు ముదునూరి ప్రసాదరాజు కృషిచేసి రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా నాగరాజుకు ఈ పదవిని తెచ్చారు రాష్ట్ర స్పెషల్ చీఫ్ సెక్రటరీ అనంత రామ్ ఈ మేరకు జీవో విడుదల చేశారు పలువురు ఆయన అభినందించారు కాగా నాగరాజు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజుకు కృతజ్ఞతలు తెలిపారు ముఖ్యమంత్రి జగన్కు ఎప్పుడు రుణపడి ఉంటాను అన్నారు.



## భారత్ క్రికెట్ సంబరాలు

ప్రభాతవార్త నరసాపురం : ఇండియా ఫైనల్ కి చేరింది బుధవారం జరిగిన న్యూజిలాండ్ సెమీఫైనల్స్ లో 70 పరుగులు తేడాతో ఇండియా పెద్ద గెలుపును కైవసం చేసుకుంది మహమ్మద్ షమీ ఈ పోరాటంలో వరల్డ్ కప్ లో రికార్డు సృష్టిస్తూ ఏడు వికెట్లు తీసుకున్నాడు దీంతో సెమీఫైనల్స్ ఇండియా విజేతగా నిలిచింది దీంతో అభిమానులు పెద్ద ఎత్తున టపాసులు కాల్చారు సంబరాలు జరుపుకున్నారు

## ఘనంగా అయ్యప్ప స్వామి ఊరేగింపు

పెనుమంట్ర, నవంబర్-15, ప్రభాతవార్త: మండలంలో పోలమూరులో శ్రీ పట్టాభిరామ్ స్వామి వారి ఆలయంలో శ్రీ మణికంఠ పీఠం వారిచే అయ్యప్ప స్వామి ఊరేగింపు, గ్రామోత్సవం గురుస్వామి పితాని సత్యనారాయణ ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. స్వాములందరు చాలా నియమ నిష్టములతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ పితాని సత్యనారాయణ గురుస్వామి, కాశీ స్వామి, సుభాష్ చంద్రబోస్, మురళి స్వామి, వీరాస్వామి, శ్రీను స్వామి, సత్యనారాయణ స్వామి, శ్రీనివాస స్వామి, నాగ వెంకట సత్యనారాయణ స్వామి, రాధాకృష్ణ స్వామి, సత్యనారాయణ స్వామి, సత్యనారాయణ రాజు స్వామి,



శ్రీను స్వామి, కే శీను కే శ్రీనివాస్, స్వామి మరియు హనుమాన్ స్వాములు హనుమాన్ స్వాములు పాల్గొన్నారు.

## దంతాలు పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది :
## వైద్యులు శ్రీహర్ష, సింధుజాలు సూచన




ప్రభాతవార్త-ఏలూరు :ప్రస్తుత రోజుల్లో ఆహార అలవాటులను బట్టి తరచుగా దంత చికిత్సల సమస్యలు ఏర్పడుతున్నాయని అందువల్ల ప్రజలు దంతాల పరిరక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎక్స్పర్ట్ డెంటల్ నిర్వాహకులు డా. శ్రీహర్ష, డా.సింధుజలు సూచించారు. మంగళవారం బాలల దినోత్సవం సందర్భంగా ఎక్స్పర్ట్ డెంటల్ కేర్ ఆధ్వర్యంలో స్థానిక డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకులం బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 200 మంది విద్యార్థినులకు వైద్యులు శ్రీహర్ష, సింధుజలు దంత పరీక్షలు నిర్వహించి తగు జాగ్రత్తలు మరియు నివారణ పద్ధతుల గురించి వివరించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు, పేస్టు అందజేశారు. ఇందులో భాగంగా చిన్నారులకు డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మేరి ఝాన్సీ రాణి, సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగుల కు ప్రేమ ఆప్యాయతలు పంచాలి :కలెక్టర్ ప్రశాంతి

భీమవరం నవంబరు 15 ప్రభాతవార్త :దివ్యాంగుల పట్ల జాలి చూపటం కాదని ప్రేమ, ఆప్యాయతలు పంచాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అన్నారు.బుధవారం స్థానిక గాలి రామయ్య మున్సిపల్ స్కూల్లోని భవిత కేంద్రం నందు పశ్చిమగోదావరి జిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో రూ.26 లక్షలు వ్యయంతో 86 మంది దివ్యాంగుల విద్యార్థులకు 86 ట్యాబ్ లను జిల్లా కలెక్టరు అందజేశారు. విద్యార్థులతో జిల్లా కలెక్టరు కాసేపు ముచ్చటించి వారి యోగక్షేమాలను, ఏమి చదువుతున్నారు అని జిల్లా కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. ఈ ట్యాబ్ లలో ఇన్ స్టాల్ చేసిన 23 యాప్ లు సహకారంతో అంధ, వినికిడి లోపం గల విద్యార్థులు సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ఈ ట్యాబ్ లు వినియోగించుకునేలా ప్రతి ఒక్కరికీ శిక్షణ ఇవ్వాలని ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టరు సూచించారు. సమగ్ర శిక్షణ ద్వారా విద్యార్థులకు ప్రత్యేక అవసరాలు కొరకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తుందని, ఉపాధ్యాయులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా విద్యార్థులకు మంచి ప్రోత్సాహం ఇవ్వాలన్నారు. జిల్లాలో 20 మండలాలు నుండి 86 మంది దివ్యాంగుల పిల్లలు ట్యాబ్ లు పంపిణీ పాల్గొనేలా చేసిన అధికారులను, సిబ్బందిని అభినందించి, తిరిగి క్షేమముగా వారు ఇంటికి చేరేలా అధికారులు



చూడాలని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్ వెంకట రమణ, సమగ్ర శిక్ష అదనపు సమన్వయకర్త పి శ్యాంసుందర్, తహశీల్దారు వై రవి కుమార్, జిల్లా సయిత సమన్వయ కర్త సిహెచ్ యస్ విసుబ్రహ్మణ్యం,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సమగ్ర శిక్ష సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## టీడీఎస్ మొత్తాన్ని సకాలంలో ప్రభుత్వానికి జమ చేయాలి




జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : వ్యాపారస్తులు, కాంట్రాక్టర్లు, ప్రభుత్వ, ప్రైవేట్ రంగ డ్రాయింగ్ ఆఫీసర్లు ఆదాయ పన్ను శాఖ నిర్దేశించిన రేట్లు ప్రకారం (టీడీఎస్) మినహాయించి చెల్లింపులు చేపట్టాలని, అలా మినహాయించిన టీడీఎస్ మొత్తాన్ని సకాలంలో ప్రభుత్వానికి జమ చేయాలని ఏలూరు ఆదాయపు పన్ను శాఖ (టీడీఎస్) అధికారి ఎన్.శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక రోటరీ కమ్యూనిటీ హాలులో బుధవారం చాంబర్ కామర్స్, ఏలూరు ఆదాయపు పన్ను శాఖ (టీడీఎస్) ఆధ్వర్యంలో ట్రాన్స్ డిటెక్టర్ విటిసోర్స్(టీడీఎస్) నిబంధనపై వ్యాపారులకు, వర్తక సంస్థ ప్రతినిధులకు, ప్రభుత్వ డ్రాయింగ్ ఆఫీసర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు వందనపు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా ఏలూరు టీడీఎస్ అధికారి ఎన్.శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ చెల్లింపులు జరిపే ముందు పాన్, టాన్ నెంబర్లను క్షుణ్ణంగా పరిశీలించి తదుపరి ప్రక్రియ చేపట్టాలని సూచించారు. ఈస ందర్భంగా ఆదాయపు పన్ను శాఖ అధికారులు టీడీఎస్కు సంబంధించిన పలు అంశాలపై సమావేశానికి విచ్చేసిన వ్యాపార ప్రతినిధులకు, ఇతరులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చార్టర్డ్ అకౌంటెంట్లు వందనపు రవికిరణ్, దాకారపు కృష్ణ, వ్యాపార సిబ్బంది, ఏలూరు ఆదాయపు పన్ను శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పాలకొల్లుకు టిడ్కో హోరు

## - వైసిపి టిడిపి శ్రేణుల హోరాహోరి
## - ఎమ్మెల్యే నిమ్మల అరెస్టు

ప్రభాతవార్త పాలకొల్లు : పాలకొల్లు పట్టణంలో బుధవారం తెలుగుదేశం వైసీపీ శ్రేణుల హడావిడితో పోలీసులు తల పట్టుకున్నారు ఇరువక్షాలను వారించడానికి విష్లయత్నం చేశారు. ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ను హౌస్ అరెస్ట్ చేసిన ఆయన మరో దారిలో అంబేద్కర్ విగ్రహం వద్ద పూలపల్లి ప్రాంతంలో ప్రత్యక్షం కావడంతో పోలీసులకు ముచ్చెమటలు పట్టాయి ఆయన అరెస్ట్ చేసి భీమవరం వైపు తరలించారు. మరోవైపు ఇదే రోజున వైసీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్చార్జ్ గుబ్బల గోపాలరావు కూడా గృహ సముదాయం వద్ద తెలుగుదేశం పార్టీ అనత్య ప్రచారానికి నిరసనగా ఆందోళనకు దిగారు. ఇరు పార్టీల వారికి అనుమతి ఇచ్చేది లేదని డిఎస్పి మనోహరాచారి పాలకొల్లు సిఐ సబ్ ఇన్స్పెక్టర్లు సంయుక్తంగా పెద్ద ఎత్తున తమ సిబ్బందితో ఈ బృందాలను చెదరగొట్టారు దీంతో పట్టణంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది పరిస్థితి నీ చక్కబట్టేందుకు పోలీసులు తీవ్రంగా కృషి చేయాల్సి వచ్చింది. కిడ్కో గృహాల లబ్ధిదారుల విషయంలో వైసిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్ లబ్ధిదారులకు తీరని అన్యాయం చేశారని అధిక వడ్డీలతో వారిని పూర్తిగా ముంచారని రామానాయుడు ఆరోపణ .అసలు ఇదంతా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండగానే వారికి తీవ్ర






అన్యాయం జరిగిందని ఇప్పుడు ఎన్నికల ముందు ఓట్ల లబ్ధి కోసం రామానాయుడు పెద్ద ఎత్తున డ్రామా నడుపుతున్నారని గోపాలరావు ఆరోపిస్తున్నారు. లబ్ధిదారులు మాత్రం అధికంగా రామానాయుడు వెంటే ఉండడం విశేషం .ఎవరి వల్ల పొరపాటు జరిగిన మునిగిపోయింది మేమే కాబట్టి న్యాయం చేయాలని మహిళల ఆవేదన ఆందోళన. ఈ నేపథ్యంలో రామానాయుడు 20 రోజులుగా లబ్ధిదారులను వెంటబెట్టుకొని నిరసన ప్రదర్శనలు వీధుల్లో బిక్షాటన రాస్తారోకోలు ధర్నాలు చేస్తున్నారు .ఇందులో ముగింపుగా బుధవారం



మంగళవారమే డిఎస్పి మనోహరాచారి రామానాయుడుకు స్పష్టం చేశారు. ఈ సందర్భంలో కూడా పోలీసులకు రామానాయుడుకు మధ్య తీవ్ర వాదన జరిగింది. చేపట్టిన కార్యక్రమాన్ని ఆపేది లేదని ఆయన శతవిధాలా ప్రయత్నించారు. పోలీసులు ఆయనను ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు ను అరెస్టు చేసి ఆందోళనకు అడ్డుకట్ట వేసి సభను భగ్నం చేశారు. వైసిపి వారి ఆందోళన కూడా పోలీసులు అనుమతి ఇవ్వలేదు .ఓ సందర్భంలో రోడ్డుపై గోపాల్ రావు తన శ్రేణులతో బయటాయింపు చేసి నిజాలను రామానాయుడు వక్రీకరిస్తున్నారని ఆందోళనకు దిగడం జరిగింది. టీ డ్కో లబ్ధిదారులకు జరిగే మేలు ఏమిటో తెలీదు గానీ పాలకొల్లు మాత్రం ఈ గొడవలతో ఉద్రిక్తతగా మారు తోంది.

## సమస్యల పరిష్కారానికి గడప గడపకు వెళ్తున్నాం : ఆళ్ల నాని
## -8వ డివిజన్ లో ఉత్సాహంగా గడప గడపకు

ప్రభాతవార్త-ఏలూరు : ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా పటిష్ట కార్యాచరణతో ముందుకు వెళుతున్నామని మాజీ ఉపముఖ్యమంత్రి, వైఎస్ఆర్ సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆళ్ల నాని పేర్కొన్నారు. 121 రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన బుధవారం స్థానిక ఎనిమిదో డివిజన్ లో పర్యటించారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించాలని యంత్రాంగాన్ని ఆదేశించారు. ఈ సందర్భంగా తమ డివిజన్ కి విచ్చేసిన ఆళ్ళ నానికి అశేష ప్రజానీకం అడుగడుగునా ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆళ్ల నాని స్థానిక రామాలయంలో స్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో నగర మేయర్ షేక్ నూర్జహాన్, కార్పొరేటర్ వంకదారు ప్రవీణ్ కుమార్, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవులు, డిప్యూటీ మేయర్ లు ఎన్ సుధీర్ బాబు, గుడిదేసి శ్రీనివాసరావు, వైసీపీ నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్, జిల్లా కోశాధికారి మంచెం మైబాబు, నగర్ కమిషనర్ వెంకటకృష్ణ, పలువురు కార్పోరేటర్లు, నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## నాలుగున్నర ఏళ్లయినా మంత్రుల ముఖం చూడని చాట్రాయి మండలం



ప్రభాతవార్త చాట్రాయి : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలలో అవుతున్నప్పటికీ ఏ ఒక్క శాఖ మంత్రి కూడా చాట్రాయి మండలంలో పర్యటించిన పాపాన పోలేదు. వెనుకబడిన చాట్రాయి మండలంలో అనేక సమస్యలు ఉండగా ప్రజల గోడు పట్టించుకునేందుకు ఒక మంత్రి కూడా మండలానికి రాకపోవడం శోచనియమని పలువురు పలువురు అంటున్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు స్థానిక శాసనసభ్యులతో పాటు మంత్రులు కూడా కీలకపాత్ర వహించాల్సి ఉండగా ఏ శాఖ మంత్రికి పర్యటనకు ఖాళీ లేకపోవడం అసమర్థ పాలనకు అర్థం పడుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. అసలు ఏ శాఖకు ఏ మంత్రం కూడా తెలియని పరిస్థితుల్లో ప్రజలు ఉన్నారంటే అతిశయోక్తి లేదు. మెట్ట ప్రాంతమైన చాట్రాయి మండలంలో అనేక సమస్యలు కొలువుతూనే ఉన్నాయి. ముఖ్యంగా చింతలపూడి ఎత్తిపోతల పథకం పేజ్2 పనులను నిలిపివేయటం వల్ల మెట్ట ప్రాంత రైతాంగానికి తీరని లోటు జరిగిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేలాది ఎకరాలకు నీరు అందే విధంగా తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని రూపొందిస్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎక్కడ పనులు అక్కడే నిలిచిపోయాయని దీనికి ఆ ప్రభుత్వమే జవాబు చెప్పాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మెట్ట ప్రాంతం సస్యశ్యామలం అయ్యేందుకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడేదని పాలకుల నిర్లక్ష్యానికి రైతులు నష్టపోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం మంత్రులు పర్యటన చేస్తే ఈ సమస్య వారి దృష్టికి వస్తే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేవారిని అప్పుడైనా పరిష్కారానికి నోచుకునేదని పలువురు అంటున్నారు. సాగునీటిని అందించే పథకాలను నిర్వీర్యం చేయటంపై ఈ ప్రాంత రైతాంగం వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆగ్రహంతో ఉంది. రైతు వ్యతిరేక ప్రభుత్వంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలన కొనసాగిందని రైతాంగానికి ఎటువంటి మేలు చేయకుండా నాలుగున్నర ఏళ్ళు కాలక్షేపం చేశారని పలువురు దుయ్యపడుతున్నారు. రైతులకు మేలు చేయని ప్రభుత్వంపై కక్ష తీర్చుకునే దిశగా రైతాంగం సమాయుక్తమవుతోంది. ఇదిలా ఉండగా మండల కేంద్రంలో బస్టాండ్ లేక ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం మండల కేంద్రానికి వందలాదిమంది ప్రజలు వస్తూ ఉంటారు. బస్టాండ్ లేకపోవడంతో నిలువు కాళ్ళ మీద నడిరోడ్డు మీద నిలబడి ఉండాల్సిన దుస్థితి ఏర్పడింది. మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని గత 15 సంవత్సరాల నుండి మండల ప్రజలు కోరుతున్నప్పటికీ పట్టించుకునే నాధుడే కరువయ్యారనే పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాడు స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా ప్రతి మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని



ప్రకటించడంతో తాసిల్దార్ కార్యాలయం వద్ద స్థలం కూడా చేయడం జరిగింది. ఫైర్ స్టేషన్ నిర్మాణం చేయాలని నాడు నూజివీడు శాసనసభ్యులుగా ఉన్న డాక్టర్ చిన్నం రామకోటయ్య ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞాపనలు చేశారు. కానీ నాటి నుండి నేటి వరకు ఆ సమస్య పరిష్కారం కాలేదు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించగా చాట్రాయిలో కూడా మంజూరైనట్లు అధికారులు రెండు సంవత్సరాల నుండి హడావిడి చేశారు కానీ క్రియ మాత్రం జరగలేదు. మండలంలో అన్ని గ్రామాల్లో డ్రైనేజీ సమస్య ఎక్కువగా ఉండటంతో మురుగునీరు నిల్వ ఉండి దోమలు అధికమై ప్రజలు జ్వరాలు బారిన పడుతున్నారు. ఈ విధంగా చాట్రాయి మండలంలో అనేక సమస్యలు ఉన్నప్పటికీ ఏ శాఖ మంత్రి అయినా వస్తే విన్నవించుకుందామని అనుకున్నప్పటికీ ఒక్క శాఖ మంత్రి కూడా ముఖం చూపించకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరో ఐదు మాసాలలో ఎన్నికలు వస్తుండగా ఓట్లు కోసం వస్తారని అప్పుడు తమ పని తాము చేసుకుంటామని బహిరంగంగా చెప్తున్నారు.

## డ్రెస్ ఇండియా ఆధ్వర్యంలో శ్రీవిద్య హై స్కూల్లో నోట్ బుక్స్ పంపిణీ



లింగపాలెం ప్రభాతవార్త నవంబర్ 15: లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామంలో శ్రీవిద్య హై స్కూల్ నందు స్కూలు విద్యార్థిని విద్యార్థులకు ,భారతీయ జనతా పార్టీ చింతలపూడి నియోజకవర్గ కో కన్వీనర్, డ్రేస్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ డిడ్ల ఆంజిలో గారు 700 నోట్స్ బుక్స్ పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో శ్రీవిద్య సంస్థల చైర్మన్ చలసాని రత్నాకర్ గారు ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు ఆర్ఎస్ఎస్ చక్రధర్ రావు గారు లింగపాలెం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కుర్ర వెంకట సుబ్రహ్మణ్యేశ్వర వరప్రసాద్ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## ప్రధానమంత్రి ఉజ్వల యోజన ఉచిత గ్యాస్ కనెక్షన్ పంపిణీ చేసిన
### చింతలపూడి నియోజకవర్గ కో కన్వీనర్ డిడ్ల ఆంజోల



లింగపాలెం ప్రభాతవార్త నవంబర్ 15.... బి జె పి నాయకులు భారత ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఉజ్వల యోజన ఉచిత గ్యాస్ కనెక్షన్లు బుధవారం లింగపాలెం లో ఉన్న ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ దగ్గర 4 123 రూపాయలు విలువ గల గ్యాస్ కనెక్షన్లు లబ్ధిదారులకు ఇవ్వటమైనది ఈ సందర్భంగా ప్రధానమంత్రికి ధన్యవాదములు, ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ చింతలపూడి నియోజకవర్గ కోకన్వీనర్ ఆంజిలో దిడ్ల లింగపాలెం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కుర్ర వెంకట సుబ్రహ్మణ్యేశ్వర వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## లక్కవరంలో జగనే ఎందుకు కావాలంటే...!

**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** మండలంలోని లక్కవరంలో బుధవారం మా నమ్మకం నువ్వే జగనన్న పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, ఎంపీపీ కొదమ జ్యోతి, మండల వైసీపీ అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, మండల సచివాలయాల కన్వీనర్ గురజాల పార్థసారథి, సర్పంచ్ గెల్లా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.


## బీజేపీలోకి మైసన్నగూడెం గ్రామస్తులు

**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** మండలంలోని మైసన్నగూడెంలో బుధవారం బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి సమక్షంలో 50మంది గ్రామస్తులు బీజేపీలో చేరారు. వారికి తపన చౌదరి బీజేపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కిషోర్, మండల అధ్యక్షుడు పారేపల్లి సత్యనారాయణ, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కుర్రు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు జిల్లా మహిళా సమాఖ్య నూతన కార్యవర్గం

**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** ఏపీ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్ష, కార్యదరుుశలుగా వరక శ్యామల, మన్నవ యామిని ఎన్నికయ్యారు. జంగారెడ్డిగూడెంలో జరిగిన ఏలూరు జిల్లా ప్రథమ మహిళా సభలో నూతన కార్యవర్గం ఏర్పడింది. కార్యనిర్వాహక అధ్యక్షురాలిగా కొండేటి బేబి, గౌరవాధ్యక్షురాలిగా కొమ్మన అన్నపూర్ణ, కార్యనిర్వాహక కార్యదర్శిగా అడ్డగర్ల లక్ష్మీ ఇందిర ఎన్నికయ్యారు. వీరితో పాటు మరికొందరు కూడా కార్యవర్గానికి ఎన్నికయ్యారు. నూతన కమిటీని పలువురు పార్టీ నాయకులు, మహిళా సమాఖ్య నాయకులు అభినందించారు.

## అత్తిలి అన్న కాంటీన్ వద్ద 428 వ రోజు అన్నదానం



అత్తిలి – నవంబర్ 15( ప్రభాత వార్త ): అత్తిలి తెలుగు దేశం పార్టీ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న అన్న కాంటీన్ 428 వ రోజుకు చేరుకుంది. అత్తిలి కి చెందిన వైట్ల లక్ష్మీనరసమ్మ జ్ఞాపకార్థం మనుమడు రెడ్డి జగదీష్ కుటుంబ సభ్యుల సహకారంతో పేదలకు అన్నదానం చేసారు. టీడీపీ మండల అధ్యక్షుడు అనాల ఆదినారాయణ , ఏఎంసీ మాజీ చైర్మన్ పోలిశెట్టి చంటి , ఆల్తి సత్యనారాయణ , పోలిశెట్టి రంగారావు పూతినీడి శ్రీనివాస్ , కొరిపల్లి ప్రసాద్ , బోడపాటి సూర్యచంద్రరావు , కాసా వీరభద్రుడు వెంకటేశ్వరరావు వర్రి శ్రీనివాస్ , దాసరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మండపాక లో జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం



అత్తిలి – నవంబర్ 15( ప్రభాత వార్త ):ఆంధ్రప్రదేశ్ కి జగన్మోహన్ రెడ్డి ఎందుకు కావాలంటే కార్యక్రమం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో , తణుకు మండలం మండపాక గ్రామ మొదటి సచివాలయం పరిధిలో , తణుకు మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు బోడపాటి వీర్రాజు నేతృత్వంలో నిర్వహించారు. బోడపాటి వీర్రాజు జండా ఆవిష్కరణ చేసిన అనంతరం మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ప్రతి గడపకు పథకాలను అందేలా జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, ఎప్పటికి ఇలానే ఉండాలని ప్రజలు మళ్ళీ సి యమ్ జగన్ ఉండాలని కోరుకుంటున్నారని తెలిపారు.రాత్రికి అక్కడే బసచేసి, ప్రజలతో మమేకవుతామని తెలిపారు. జడ్పిటిసి ముళ్ళపూడి అన్నపూర్ణ , జేఏసీ కన్వీనర్ కరిబండి రాజేష్ , ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు జంగం ఆనంద్ కుమార్ ,సొసైటీ అధ్యక్షురాలు విజయ మూర్తి , ఏఎంసీ మాజీ చైర్మన్ ఉండవల్లి జానకి , కన్వీనర్లు సబ్బరపు రామారావు , కడలి శ్రీరాములు , వేల్పూరి రమేష్ గృహ సారధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయండి
### -సభా ప్రాంగణాన్ని పరిశీలించిన జెసి లావణ్య, ఎస్పీ ప్రశాంతి





ప్రభాతవార్త–ఏలూరు/నూజివీడు 15 : ఈ నెల 17వ తేదీన నూజివీడులో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలనీ జేసీ బి.లావణ్య వేణి అధికారులను ఆదేశించారు. నూజివీడులో బుధవారం ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి భద్రతా ఏర్పాట్లను ఎస్పీ డి.మేరీ ప్రశాంతి, ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావుతో కలిసి జేసీ పరిశీలించారు. ఈ సందర్భంగా హెలిపాడ్, సభాస్థలి వద్ద, వేదిక, ప్రజల కోసం చేసిన ఏర్పాట్లను జేసీ పరిశీలించారు. సభాస్థలి వద్ద అధికారులతో ముఖ్యమంత్రి పర్యటనకు సంబందించి భద్రతా ఏర్పాట్లను ఎస్పీ, ఎమ్మెల్యేలతో కలిసి జేసీ సమీక్షించారు. ఈ సందర్భంగా జేసీ లావణ్య వేణి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నెల 17వ తేదీ ఉదయం 10. 25 ని.లకు హెలికాప్టర్ లో నూజివీడు చేరుకుంటారని, హెలిపాడ్ నుండి సభాస్థలికి కారులో రోడ్డు మార్గాన చేరుకుంటారన్నారు. అసైన్మెంట్ ల్యాండ్ పట్టాలను లబ్దిదారులకు అందించి అనంతరం, ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారన్నారు. అనంతరం మధ్యాహ్నం 1.55 ని.లకు నూజివీడు నుండి హెలికాప్టర్ లో తాడేపల్లి బయలుదేరి వెళ్తారన్నారు. బహిరంగ సభకు ప్రజలు పెద్దఎత్తున వచ్చే అవకాశం ఉన్నందున, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని, ఎటువంటి తొక్కిసలాట జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు, విఐపి, ప్రజల వాహనాలకు ప్రత్యేకంగా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. ఎస్పీ డి.మేరీ ప్రశాంతి మాట్లాడుతూ నూజివీడు పట్టణంలో ముఖ్యమంత్రికి స్వాగతం పలికేందుకు పెద్ద ఎత్తున ప్రజలు రోడ్లపైకి వేచి అవకాశం ఉన్నందున పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు ఉండాలని, నూజివీడు పట్టణంలోని ముఖ్యమైన కూడలి ప్రాంతాలలో మరింత భద్రతా ఏర్పాట్లు చేయాలనీ పోలీసు అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి బహిరంగ సభకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరవుతారని, వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలనీ కోరారు. నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ శ్రీపూజ, జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్, ఆర్డీఓ ఎన్ ఎస్ కె.ఖాజావలి, ఆర్అండ్బి, ఆర్ డబ్ల్యూఎస్. సూపెరింటెండింగ్ ఇంజినీర్లు జాన్ మోషే, సత్యనారాయణ, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ వై.రామకృష్ణ, డిఎస్పీ అశోక్ కుమార్ గౌడ్, మునిసిపల్ కమీషనర్ అబ్దుల్ రషీద్, వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, కౌన్సిలర్ శీలం రాము, తహశీల్దారు ఎల్లారావు, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.


వార్త
విలేకరులు కావలెను
వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.
ఏలూరు జిల్లా...
ఏలూరు అర్బన్, ఏలూరు ఎడ్యుకేషన్, పెదవేగి, దెందులూరు, పెదపాడు, చింతలపూడి, ఉంగుటూరు, భీమడోలు, ద్వారకా తిరుమల రూరల్, నూజివీడు అర్బన్, కలిదిండి, బుట్టాయగూడెం.
పశ్చిమ గోదావరి జిల్లా...
భీమవరం అర్బన్, భీమవరం క్రైం, తాడేపల్లిగూడెం అర్బన్, తాడేపల్లిగూడెం రూరల్, పెంటపాడు, తణుకు, ఇరగవరం, పెనుగొండ, ఆచంట, యలమంచిలి, వీరవాసరం, ఆకివీడు
ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది అడ్రస్‌కు సంప్రదించవలెను.
వార్త ప్రధాన కార్యాలయం, తాడేపల్లిగూడెం, జువ్వలపాలెం, పెంటపాడు మండలం
ఫోన్: 94403 74577


## పుస్తకం విద్యార్థికి మంచి స్నేహితుడు



అత్తిలి – నవంబర్ 15( ప్రభాత వార్త ):విద్యార్థికి పుస్తకం మంచి స్నేహితుడని పుస్తకాల పట్ల శ్రద్ధ తీసుకోవాలని అత్తిలి మండల విద్యాధికారి ఎం.వి ఎల్ కె ప్రసాద్ అన్నారు. అత్తిలి శాఖా గ్రంధాలయంలో గ్రంధాలయ వారోత్సవాలు సందర్భంగా పుస్తక ప్రదర్శనను ఎంఈఓ ప్రారంభించారు. బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని జి .విజయలక్ష్మి మాటాడుతూ విజ్ఞానానికి , విద్యా వికాసానికి గ్రంధాలయాలు ఎంతో తోడ్పడతాయన్నారు. డ్రగ్స్ వినియోగంపై అవగాహన కల్పించారు. గ్రంధాలయాధికారి .డి .కృష్ణారావు , హెచ్ వి .రవికిశోర్ బాబు దానకృష్ణ , పావని , శ్రీదేవి పాల్గొన్నారు.

## టీడీపీ జనసేన ఆత్మీయ సమావేశం



అత్తిలి – నవంబర్ 15( ప్రభాత వార్త ):తణుకు నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ , జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్రరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం–జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం కాకతీయ కళ్యాణ మండపం నందు నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో తెలుగుదేశం–జనసేన కమిటీ ఏర్పాటు చేసుకుని ఒక దిశ నిర్దేశం చేస్తున్నారని అన్నారు. అక్టోబర్ 30న ఏలూరులో జిల్లాస్థాయి తెలుగుదేశం–జనసేన పార్టీల నియోజకవర్గం ఇన్చార్జిలతో ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు.రాబోయే రోజుల్లో తెలుగుదేశం జనసేన పార్టీలు కలిసి ఏ విధంగా ముందుకు వెళ్లాలి అనే అంశంపై ఈ సమావేశంలో చర్చించడం జరిగిందని అన్నారు. తణుకు నియోజకవర్గంలో విజయం కోసం తెలుగుదేశం–జనసేన కూటమి పని చేస్తుందని అన్నారు. చంద్రబాబు నాయుడు ని అక్రమంగా అరెస్టు చేసినప్పుడు పవన్ కళ్యాణ్ సంఘీభావం తెలపడం చాలా ఆనందం అని అన్నారు. తణుకు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్రరావు మాట్లాడుతూ రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కనపెట్టి రాజారెడ్డి రాజ్యం నడుస్తుందని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే జనసేన–టీడీపీ కూటమికి అధికారం రావాలని అందుకు ఇరు పార్టీ నేతలతో కృషి చేయాలన్నారు.గ్రామ మండల నియోజకవర్గ స్థాయిలో రానున్న ఎన్నికల్లో టిడిపి–జనసేన కూటమి విజయానికి ఇరుపార్టీ నాయకులు,కార్యకర్తలు ఏకతాటిపైకి రావాలని అన్నారు. తణుకు మాజీ మున్సిపల్ చైర్మన్ పరిమి వెంకన్న బాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మంత్రి రావు వెంకటరత్నం బాబు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ దొమ్మేటి వెంకట సుధాకర్, తెలుగుదేశం పార్టీ నర్సాపురం పార్లమెంటు ఉపాధ్యక్షులు బసవ రామకృష్ణ, తణుకు పట్టణ పార్టీ అధ్యక్షులు కలగర వెంకట కృష్ణ, అత్తిలి మండల పార్టీ అధ్యక్షులు ఆనాల ఆదినారాయణ, ఇరగవరం మండల పార్టీ అధ్యక్షులు గోపిశెట్టి రామకృష్ణ, తణుకు మండల పార్టీ అధ్యక్షులు పితాని మోహన్ రావు, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండేటి శివ,నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు గుబ్బల శ్రీనివాస్,మాజీ చైర్మన్లు తోట సూర్యనారాయణ, దాసం బాబ్జి, పోలిశెట్టి చంటి, క్లస్టర్ ఇంచార్జ్ వేంద్ర నాగరాజేశ్వరావు, గారపాటి బాబ్జి, పూతినిడి శ్రీనివాస్, అడ్డాడ శ్రీనివాస రాజు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్సులు సాదే శామ్యూల్ రాజ్, అబ్బాదసరి లాజర్,నరసాపురం పార్లమెంట్ ఎస్ సి సెల్ అధ్యక్షులు చుక్క సాయి బాబ, జనసేన పార్టీ తణుకు పట్టణ అధ్యక్షులు కొమ్మిరెడ్డి శ్రీనివాస్ , అత్తిలి మండల పార్టీ అధ్యక్షులు దాసం ప్రసాద్ , తణుకు మండల పార్టీ అధ్యక్షులు చిక్కాల వేణు, ఇరగవరం మండల పార్టీ అధ్యక్షులు ఆకెటి కాశీ, కట్నం విషాలి, తెలగరెడ్డి లక్ష్మీ, తులసి, తామరపు చిన్న పాల్గొన్నారు.

## మద్దిలో లక్ష చామంతి పూలతో విశేష అర్చన



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి వారి ఆలయంలో కార్తీక మాస మహోత్సవాలు సందర్భంగా బుధవారం ఆలయ అర్చకుల లక్ష చామంతి పూలతో విశేష అర్చన నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు, అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయం వద్ద భక్తులు హనుమాన్ చాలీసా పారాయణ చేశారు. ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావులు భక్తులకు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఈ నెల 16 నుంచి 30వ వార్షిక సప్తాహ మహోత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

## కొల్లేరు అభయారణ్య ప్రతిపాదిత సున్నిత పర్యావరణ ప్రాంతంపై సమావేశం



నిడమర్రు, నవంబరు 15, ప్రభాతవార్త : నిడమర్రు వెలుగు కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం కొల్లేరు అభయారణ్య ప్రతిపాదిత సున్నిత పర్యావరణ ప్రాంతంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ కొల్లేరు అభయారణ్య ప్రతిపాదిత సున్నిత పర్యావరణ ప్రాంతంపై ప్రజలకు కలిగే ప్రయోజనాలు, ఇబ్బందులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలంలోని ప్రజలు ఈ విషయంపై అవగాహన చేసుకుని, తమ అభిప్రాయాలు, అభ్యంతరాలను రాతపూర్వకంగా జిల్లా కలెక్టర్‌కు తెలియజేయాలన్నారు. పలువురు సర్పంచ్‌లు తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కాగా, అడవికొలను గ్రామస్తులు ఈ మేరకు తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. పోసింశెట్టి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీకి శక్తివంతంగా పనిచేయాలి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రాబోయే రోజుల్లో బీజేపీ శ్రేణులు చాలా శక్తివంతంగా పనిచేయాలని, సమయం కేటాయించి పార్టీని ముందుకు తీసుకెళ్ళి ఏలూరు పార్లమెంట్‌లో బీజేపీ విజయం సాధించేలా కృషి చేయాలని రాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యదర్శి గారపాటి తపన చౌదరి పిలుపునిచ్చారు. మండలంలోని మైసన్నగూడెంలో జరిగే కార్తీక వన సమారాధన మహోత్సవానికి ముఖ్య అతిథిగా తపన చౌదరి జంగారెడ్డిగూడెం విచ్చేసి, నూతనంగా ఎన్నికైన బీజేపీ పట్టణ కార్యవర్గాన్ని అభినందించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు కొప్పాక శ్రీనివాసరావు, పట్టణ బీజేపీ కార్యవర్గ సభ్యులను తపన చౌదరికి పేరు పేరునా పరిచయం చేశారు.

## కార్తీక వన సమారాధనలు సమైక్యతకు దోహదం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : కార్తీక వన సమారాధనలు సమైక్యతకు దోహదపడతాయని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామంజనేయ చౌదరి అన్నారు. మండలంలోని మైసన్నగూడెంలో బుధవారం బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కుర్రు నాగరాజు ఆధ్వర్యంలో కార్తీక వన భోజన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న గారపాటి సీతారామాంజనేయ చౌదరి, సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ వన భోజనాలను ప్రారంభించారు. అనంతరం 300 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంత శ్రీరామ్ మాట్లాడుతూ యాంత్రిక జీవనంలో కార్తీక మాసం కొత్త శోభను తీసుకొస్తుందని, ఆత్మీయులందరూ ఒక చోటకు చేరడం వల్ల బంధాలు, బాంధవ్యాలు బలపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు చౌటుపల్లి విక్రమ కిషోర్, జంగారెడ్డిగూడెం మండల అధ్యక్షుడు పారేపల్లి సత్యనారాయణ, అర్జుల మురళీ, పెద్ద సంఖ్యల్లో గ్రామస్తులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు దాతల సహకారం ఉంటే మరింత అభివృద్ధి
### - కైకలూరు నూతన తాహసిల్దార్ కార్యాలయం ప్రారంభం



కైకలూరు,నవంబర్ 15: (ప్రభాతవార్త) :ప్రజల కోసం పనిచేసే కైకలూరు తాసిల్దార్ కార్యాలయం ప్రజా కార్యాలయం అని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ పేర్కొన్నారు.బుధవారం కైకలూరు మండల తాహసిల్దార్ కార్యాలయాన్ని శాసన మండలి సభ్యులు జయ మంగళ వెంకటరమణ ,స్థానిక శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు లతో కలిసి ఏలూరు జిల్లా కలెక్టర్ వె .ప్రసన్న వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కైకలూరు నియోజకవర్గం శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కైకలూరు తాహసిల్దార్ కార్యాలయాన్ని ప్రజల కోసం పనిచేసే కార్యాలయం అని ఇది ప్రజా కార్యాలయం అని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన సర్వీస్ సేవలు అందించడం కోసం కోసం కార్యాలయాన్ని నిర్మించుకోవడం జరిగిందన్నారు .18 నెలల క్రితం తాహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించినప్పుడు కార్యాలయ పరిస్థితిని శాసనసభ్యుల వారి దృష్టికి తీసుకువచ్చి భవనాన్ని పూర్తిచేసే బాధ్యత చేపట్టాలని కోరడం జరిగిందని, దీనికి శాసనసభ్యులు వెంటనే స్పందించి దాతల సహకారంతో కార్పొరేట్ కార్యాలయం స్థాయిలో కార్యాలయాన్ని తీర్చిదిద్దారని తెలిపారు. ప్రభుత్వ నిధులతో పాటు ప్రజలు, వివిధ సంస్థలు, దాతలు ముందుకు వచ్చి చేయూతనిస్తే మరిన్ని మంచి భవనాలు నిర్మించుకోవచ్చునన్నరు. స్థానిక శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు ,ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణ కైకలూరు నియోజకవర్గం అభివృద్ధిలో ముందుంటున్నారని తెలిపారు. కైకలూరులో జగనన్న గ్రీన్ లేఔట్ పూర్తయిన తర్వాత రాష్ట్రంలోనే మోడల్ జగనన్న లేఔట్ గా గుర్తింపు వస్తుందని తెలిపారు.

## సమగ్ర కుల గనన పక్కగా జరగాలి
### జె సి సుందర రామిరెడ్డి



భీమవరం నవంబరు 15 ప్రభాతవార్త : సమగ్ర కుల గణనను పక్కాగా రూపొందించుటకు అధికారులు సన్నద్ధం కావాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి అన్నారు.బుధవారం స్థానిక కలెక్టరేట్ జిల్లా జాయింటు కలెక్టర్ ఛాంబర్ నందు సమగ్ర కుల గణనను పక్కగా తయారు చేయుటకు అవసరమైన కార్యాచరణపై జిల్లా జాయింటు కలెక్టరు సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సమగ్ర కుల గణన సర్వే ఈ నెల 27 వ తేదీ నుండి డిసెంబరు 10 వ తేదీ లోపుగా పూర్తి చేయాల్సి ఉందని, జిల్లాలో డిసెంబరు 03 వ తేదీ లోపుగా పూర్తి చేయుటకు లక్ష్యంనిర్దేశించుకోవాలన్నారు.జిల్లాలోని వార్డు సచివాలయాలయాల్లో పనిచేస్తున్న 5,830 మంది సిబ్బందితో పాటు, 9,600 మంది వాలంటీర్లు సేవలు వినియోగించుకోవాలన్నారు. టోల్ ఫ్రీ నెంబరుతో జిల్లా కలెక్టరు కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చెయ్యాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని ఆయన ఆదేశించారు. అన్ని వర్గాలలోని నిరుపేదలకు సామాజిక, సాధికారత సురక్షను కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సమగ్ర కుల గణన కార్యక్రమాన్నిచే పుట్టిందన్నారు. పట్టణాలు, గ్రామాల్లో ప్రతి ఇంటింటికీ డోరు టు డోరు వెళ్ళి కుటుంబ సభ్యుల సమగ్ర కుల గణన సర్వే చెయ్యలన్నారు. ఈసమావేశంలో జిల్లా వార్డు, గ్రామ సచివాలయ అధికారి, ఇంచార్చి జిల్లా సహకార శాఖ అధికారి కెసిహెచ్ అప్పారావు, సిపివో కె. శ్రీనివాస రావు, జిల్లా పంచాయతీ శాఖ అధికారి జివికె మల్లిఖార్జున రావు, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి జి.గణపతి రావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె శోభారాణి, జిల్లా ట్రైబల్ వెల్ఫేరు శాఖాధికారి డి పుష్పరాణి, డ్వామా ఏవో వై.యన్ యస్.ప్రసాద్ యాదవ్,, తహశీల్దార్లు జి అనితాకుమారి ( మొగల్తూరు ) , పియన్ డి ప్రసాదు ( తణుకు), యంపిడివోలు సి హెచ్ త్రిశూల ఫణీ ( యలమంచిలి), జి జ్యోతిర్మయి ( గణపవరం), తదితరులు పాల్గొన్నారు.


## మండపాక లో జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం

అత్తిలి – నవంబర్ 15( ప్రభాత వార్త ):ఆంధ్రప్రదేశ్ కి జగన్మోహన్ రెడ్డి ఎందుకు కావాలంటే కార్యక్రమం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో , తణుకు మండలం మండపాక గ్రామ మొదటి సచివాలయం పరిధిలో , తణుకు మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు బోడపాటి వీర్రాజు నేతృత్వంలో నిర్వహించారు. బోడపాటి వీర్రాజు జండా ఆవిష్కరణ చేసిన అనంతరం మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ప్రతి గడపకు పథకాలను అందేలా జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, ఎప్పటికి ఇలానే ఉండాలని ప్రజలు మళ్ళీ సి యమ్ జగన్ ఉండాలని కోరుకుంటున్నారని తెలిపారు.రాత్రికి అక్కడే బసచేసి, ప్రజలతో మమేకవుతామని తెలిపారు. జడ్పిటిసి ముళ్ళపూడి అన్నపూర్ణ , జేఏసీ కన్వీనర్ కరిబండి రాజేష్ , ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు జంగం ఆనంద్ కుమార్ ,సొసైటీ అధ్యక్షురాలు విజయ మూర్తి , ఏఎంసీ మాజీ చైర్మన్ ఉండవల్లి జానకి , కన్వీనర్లు సబ్బరపు రామారావు , కడలి శ్రీరాములు , వేల్పూరి రమేష్ గృహ సారధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.




# చలో తణుకు బిసి సదస్సు జయప్రదం చేయండి



భీమవరం నవంబర్ 15 ప్రభాతవార్త : నవంబర్ 17వ తేదీన తణుకు పట్టణం కమ్మ కమ్యూనిటీహాలులో నిర్వహించనున్న పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం పార్లమెంట్ బీసీ సదస్సును అన్ని రాజకీయపార్టీల బీసీ సోదరులు జయప్రదంచేయాలని తెదేపా రాష్ట్ర కార్యదర్శి వెంద్ర శ్రీనివాస్ తెలిపారు. భీమవరం పట్టణం చంద్రిక ల్మినీ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వేంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందు జగన్ ప్రతిపక్ష నేతగా బీసీలకు అనేక హామీలు వాగ్దానాలను ప్రకటించి అధికారం వచ్చిన తరువాత ఆ వాగ్దానలను హామీలను విస్మరించారన్నారు. ఉమ్మడి జిల్లా జనసేన కార్యదర్శి భీమవరం పట్టణ అధ్యక్షుడు చేనమల్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ బీసీలకు కులాలు వారిగా కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తానన్న ముఖ్యమంత్రి జగన్ తాను ఇచ్చిన మాటను తప్పారని కేవలం పదవులు ఇచ్చి కుర్చీలు ఇవ్వలేని స్థితిలో ఉన్నారని విమర్శించారు. తెదేపా డ్వాక్రా అంగన్వాడి రాష్ట్ర ప్రధానకార్యదర్శి మేరగాని నారాయణమ్మ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బీసీలకు ఆదరణ పథకం ద్వారా వృత్తి పరికరాలను పనిముట్లను అందించి వారి సంక్షేమ అభివృద్ధికి సబ్సిడీతో కూడిన రుణాలను మంజూరు చేశరని వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో బీసీల సంక్షేమం అభివృద్ధిని మరిచిపోయినందున భవిష్యత్తు కార్యచరణ గురించి తణుకులో బీసీ సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో భీమవరం మండల టిడిపి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రేపు వెంకన్న కౌరు పృథ్విశంకర్ భీమవరం మండల జనసేన ఇన్చార్జి మోకా శ్రీనివాస్ జనసేన నాయకులు నాగిడి ఏడుకొండలు కట్టా నాగేశ్వరరావు టిడిపి నాయకులు పామర్తి వెంకటరామయ్య గంటా త్రిమూర్తులు మద్దుల రాము చెల్లబోయిన గోవింద్ కొండ్రు శ్రీనివాస్ బొక్క సూరిబాబు జంపన ధనరాజ్ పడమట సోమేశ్వరరావు పంతం సతీష్ మల్లువలస రాము లంకి చిన్ని దొంగ వెంకటేశ్వరరావు నేదునూరి గంగాధర్ విజ్జురోతు రాఘవులు యలమంచిలి శ్రీనివాస్ బొక్క శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.



బస్సు యాత్రపై అవగాహన కార్యక్రమం.
అత్తిలి - నవంబర్ 15( ప్రభాత వార్త ):

## నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** మండలంలోని 14 రైతు భరోసా కేంద్రాల ద్వారా గురువారం ధాన్యం కొనుగోలు ప్రారంభమవుతాయని మండల వ్యవసాయాధికారి కేవీఎన్.పోశారావు విలేఖర్లకు తెలిపారు. గుర్వాయిగూడెంలోని ఆర్‌బీకేలో చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగుతుందన్నారు. జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, ఎంపీపీ కొదమ జ్యోతి, ప్రజాప్రతినిధులు, రైతులు హాజరవుతారని ఆయన తెలిపారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాల, ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు కల్పించాలి

**బుట్టాయగూడెం, నవంబరు 15, ప్రభాతవార్త :** గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, హాస్టల్స్‌లో, స్కూళ్లల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, హాస్టల్‌లో నైట్ వాచ్‌మెన్‌లను నియమించాలని, హస్టల్స్‌లో వంట పని వారికి పర్మినెంట్ ఉద్యోగం కల్పించాలని, ఏజెన్సీలో మంచి వైద్యం పేదలకు అందాలని తదితర డిమాండ్లతో బుధవారం పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజుకు, ఐటీడీఏ పీవో ఎం.సూర్యతేజకు పలు విద్యార్థి, యువజన సంఘాలు వినతిపత్రాలు సమర్పించారు. ప్రగతిశీల యువజన సంఘం, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యు), నాయకులు తగరం బాబూరావు, కట్టం నాగేశ్వరరావు,



యు.భూషణం, జి.ప్రసాద్‌రెడ్డి, వినోద్‌లు పాల్గొని పలు సమస్యలను వినతి పత్రంలో పేర్కొన్నారు.

## రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం - టిడిపి ఇంచార్జ్ ముద్రబోయిన

నూజివీడు, నవంబరు15 ప్రభాతవార్త: రాష్ట్రంలో అభివృద్ధి, ఉద్యోగాలు, పరిశ్రమలు, ఉపాధి శూన్యం టిడిపి నూజివీడు ఇంచార్జ్ ముద్రబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. అవినీతి, అక్రమాలను పశ్నించినవారిపై అక్రమ కేసులు పెట్టడం, వైకాపా నైజం అని ఆయన అన్నారు. బుధవారం ముసునూరు మండలం సూరేపల్లి గ్రామంలో బాబు షురిటి - భవిష్యత్తుకు గ్యారెంటి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ ఎంపీ మాగంటి బాబు,చింతలపూడి మాజీ ఎమ్మెల్యే గంటా మురళి తో ముద్దరబోయిన కలిసి సూరేపల్లి గ్రామంలో టిడిపి వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు నూతన విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతన్నలను కూలీలుగా మార్చిన ఘనత వైకాపాకే దక్కుతుందని విమర్శించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించిన లేక తెలుగుదేశం పార్టీతో కలసి నడిచిన సంక్షేమ పథకాలను నిలుపుదల చేస్తామని నాయకులు, వాలంటీర్లు ప్రజలను మానసిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రజలకు మాయమాటలు చెప్పడానికి, అసాధ్యపు వాగ్దానాలు చేయడానికి జగన్ వస్తున్నారని, జాగ్రత్తగా ఉండాలన్నారు. రాష్ట్రంలో దళితులను మోసగించిన ఘనుడు జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. రాష్ట్రంలో రహదారులు నిర్మించకపోవడంతో చాలామంది ప్రమాదాలకు గురయ్యి ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇసుక దందా ఆపాలంటూ దళిత జాతికి చెందిన వరప్రసాద్, నర్సీపట్నం



ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ సుధాకర్ కరోనా సమయంలో మాస్కు ఇవ్వండని అని అడిగితే మానసికక్షోభకు గురి చేసి పిచ్చివాడిని చేసి నడిరోడ్డుపై లాఠీలతో కొట్టించారని దుయ్యబట్టారు. చంద్రబాబు ను ప్రజాస్వామ్యబద్ధంగా, ధైర్యంగా ఎదుర్కోలేక తప్పుడు కేసులతో జైలుకు పంపిన సైకో జగన్‌రెడ్డి అన్నారు. జగన్‌పై దాదాపు 36 కేసులు ఉన్నాయని ఇందులో 11 సీబీఐ కేసులు ఉన్నాయన్నారు . పదేళ్లుగా బెయిల్‌పై ఉన్నారని, వాటిని తప్పించుకోవడానికి ఇప్పటి వరకు కోర్టుల్లో 3 వేలసార్లు వాయిదాలు తీసుకున్న ఘనుడన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, మండల, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అత్తిలి 4 వ సచివాలయం వద్ద వైసీపీ కార్యక్రమం





.అత్తిలి - నవంబర్ 15( ప్రభాత వార్త ):అత్తిలి పట్టణం సచివాలయం - 4పరిధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందించిన ప్రజాసంక్షేమమే ఫలాలును, పారదర్శకమైన పరిపాలన గూర్చి లబ్ధిదారులకు తెలియజేస్తూ ప్రచార చేశారు. ఈ సందర్భంగా సచివాలయం వద్ద ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి డిబిటి, నాన్ డిబిటి ద్వారా లబ్ధిదారులకు అందించిన పథకాలు సూచిక శిలాఫలకాన్ని, పార్టీ జెండాను వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పైబోయిన సత్యనారాయణ ఆవిష్కరించారు. అత్తిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బుద్ధరాతి భరణిప్రసాద్ , మండల ప్రజా పరిషత్తు అధ్యక్షులు మక్కా సూర్యనారాయణ , జిల్లా కోఆప్షన్ సభ్యులు మహ్మద్ హాభీబుద్దీన్ , మండల ప్రచార కమిటీ అధ్యక్షులు మద్దాల శ్రీనివాస్ ,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కోరుకొల్లు వెంకట్రావు ,బిసి సెల్ అధ్యక్షులు రంభ సూరిబాబు ,పట్టణ అధ్యక్షులు పోలినాటి చంద్రావు , సేవదళ అధ్యక్షులు కంకటాల సత్యనారాయణ , మహిళా విభాగం అధ్యక్షురాలు కాకర్ల విశాలాక్షి ,సచివాలయ కన్వీనర్ పొలనటి చంద్రరావు, గ్రామ సర్పంచ్ గంటా విజేత పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ పై వ్యాసరచన పోటీలు



పెనుమంట్ర, నవంబర్-15, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు రోటరీ హాల్ నందు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం పంచ గ్రామాల పాఠశాలల నుండి 150 మంది విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ ప్లాస్టిక్ నిషేధం అనే అంశంపై వ్యాసరచన పోటీలు జరిగాయి. శ్రీ వేణుగోపాల జిల్లా పరిషత్ స్కూల్, వివేకానంద స్కూల్, విద్యార్థి స్కూల్, సరస్వతి విద్యానికేతన్, అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ కాలేజ్, బసంతి దేవి బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మానవతా పెనుమంట్ర శాఖ అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. మానవత ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ చిర్ల శ్రీనివాస్ రెడ్డి, మానవత కార్యదర్శి శ్రీనివాసుల మురళీకృష్ణ, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గుడిమెట్ల రామారెడ్డి, గ్రంథాలయ అధికారి పిటి శివకుమార్, రీడర్స్ ఫారం కమిటీ కోశాధికారి చిర్ల వంశీ హరినాథ రెడ్డి పాల్గొన్నారు. 16వ తేదీ నుండి పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తామని గ్రంథాలయ వారోత్సవ కమిటీ అధ్యక్షులు చిర్ల శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు.

## మొగల్తూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఉప జిల్లావైద్య అధికారి

మొగల్తూరు నవంబర్ 15 ప్రభాతవార్త :మొగల్తూరు మండలం మొగల్తూరు గ్రామంలో ప్రాధమిక ఆరోగ్యకేంద్రాన్ని పశ్చిమగోదావరి జిల్లా ఉపజిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ వి ప్రసాద్ బుధవారం సందర్శించించి అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు ముఖ్యంగా మాత శిశు మరణంలు రాకుండా వైద్య ఆరోగ్య సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకుని ముఖ్యంగా ప్రతి గర్భిణీ ని 12 వారంలు లోపు నమోదు చేసి తప్పనిసరిగా 4 సార్లు గర్భిణీ పరీక్షలు జరిగేటట్లు చూడాలి అని రక్త హీనత ఉన్నవారికి 102 తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఆసుపత్రికి తీసుకొచ్చి ఐరన్ అండ్ ఇంజక్షన్ చేయించాలి అని గర్భిణీ పరీక్షలు వివరాలు పై ఆరోగ్య కార్యకర్తలకు చూసించారు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం నందు జరుగుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమం లు అమలు జరుగుతున్న తీరుని వైద్యాధికారి డాక్టర్ దినేష ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముత్యాలపల్లిలో జరుగుతున్న ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ ని పరిశీలించి వైద్య ఆరోగ్య



సేవలు ఏ విధంగా గా అందుతున్నాయో డాక్టర్ కె లక్ష్మి పార్వతి ని అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమం లో ఎం పి హెచ్ ఓ కె రమేష్ రెడ్డి ఎ యస్ యస్ యన్ మూర్తి యనసత్యవతి ఆరోగ్య పర్యవేక్షకులు శ్రీ బెజవాడ శ్రీనివాసు యమ్ వి సావిత్రి వై విజయలక్ష్మి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు

## యువత క్రీడలు పట్ల ఆసక్తి పెంచుకోవాలి.పుప్పాల వాసు బాబు

గణపవరం ప్రభాతవార్త నవంబర్ 15: గణపవరం చింతలపాటి మూర్తిరాజు ప్రభుత్వ డిగ్రీ కాలేజిలో నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలోని అంతర కళాశాలల చదరంగం పోటీలలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవ సభలో ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల వాసుబాబు ముఖ్య అతిథిగా విచ్చేసి,ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంత గొప్ప కార్యక్రమంలో పాల్గొంటున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రోత్సాహం అందిస్తున్నదని, ఆంధ్రప్రదేశ్ ని క్రీడాంధ్ర ప్రదేశ్ గా చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ప్రతి విద్యార్థి, విద్యార్థినులు అన్ని స్థాయిలలోని వారు చదరంగంపై మక్కువ పెంచుకునే విధంగా పాఠశాల స్థాయి నుండే చదరంగం ఆటలు ఉపయోగపడుతాయని అన్నారు.చదరంగం ఆట వలన మెదడు చాలా చురుకుగా పనిచేసి చదువులో ముందు ఉండుటకు దోహదం చేస్తుందని, చదరంగం అనేది మైండ్ తో ఆడే ఆట అని బలంతో కాదని అందుకే ఇందులో గెలిచిన వారిని గ్రాండ్ మాస్టర్ అంటున్నారు. ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి నిర్మల కుమారి అధ్యక్షత వహించారు. ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల వాసు బాబుకు పూల మొక్కతో ఘనంగా విద్యార్థులు స్వాగతం పలికారు.ఈ పోటీలలో విజేతలైన అమ్మాయిలు ఆరుగురు, జిషిత డి, ఎం గాయత్రి, కే విష్ణు శ్రీ సాయి ప్రియ,విశ్వ శ్రీ,హర్షిత భాను తేజశ్రీ అబ్బాయిలు ఆరుగురు దివ్య తేజ, కిరణ్ సుందర్, మణికుమార్, ఎస్ వరప్రసాద్, జి. గంగాధర్, ఎం నవీన్ డిసెంబర్ నెల నాలుగో వారంలో తమిళనాడులో జరగబోయే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ కాంపిటీషన్స్ లో పాల్గొంటారు.ఆదికవి నన్నయ యూనివర్సిటీ టీం ఛాంపియన్షిప్



మెన్ విభాగంలో మెన్ ఫస్ట్ ప్లేస్ పి ఆర్ జె సి కాకినాడ, రెండో స్థానం ఎస్వికెపి పెనుగొండ, మూడోస్థానం బివి రాజు భీమవరం, ఉమెన్ విభాగంలో మొదటి స్థానం ఎస్ వి కే పి పెనుగొండ, రెండవ స్థానం బి.ఆర్ అండ్ జికెఆర్ ఛాంబర్స్ కాలేజ్, మూడో స్థానం బివిఆర్ రాజు కాలేజ్ భీమవరం గెలుపొందారు. డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ లో పీడీగా పనిచేస్తున్న స్వాతి ఆధ్వర్యంలో నిర్వహించారు. పశ్చిమగోదావరి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ సెక్రటరీ ఆదిరెడ్డి సత్యనారాయణ ముందుండి ఈ పోటీలకు సంబంధించిన అన్ని విషయాల్లో సహాయ సహకారాలు అందించారు. కళాశాల ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్ కమిటీ సెక్రటరీ కాకర్ల విష్ణు శ్రీనివాసరావు, శ్రీరామ్, సత్యనారాయణ రాజు, అవంతి సత్తిబాబు విద్యార్థినీ విద్యార్థులకు అవసరమైన భోజన వసతి ఏర్పాట్లను చేయడం జరిగింది. ఈ సమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి.మధు రాజు ఐక్యూఎస్సీ కోఆర్డినేటర్ డాక్టర్ జివి రావు, డాక్టర్ సిహెచ్ చైతన్య డాక్టర్. షేక్ పర్వీన్,డాక్టర్. జి వెంకటరమణ, ఎన్ వి ఎన్ బి శ్రీనివాసరావు అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు అందరు పాల్గొన్నారు.

## నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

పెనుమంట్ర, నవంబర్-15, ప్రభాతవార్త: పెనుమంట్ర మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నేడు మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం ఎంపీపీ పి పద్మజ కె వి యన్ రెడ్డి (వాసు) అధ్యక్షతన నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అహ్వానితులుగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఛైర్మెన్ శ్రీమతి వెలగల వెంకట రమణ, జెడ్ పి టి సి సభ్యులు శ్రీమతి కర్రి గౌరి సుభాషిణి, ఎంపీటీసీ సభ్యులు గ్రామ సర్పంచ్ లు మరియు ఇతర ప్రజా ప్రతినిదులు పాల్గొంటారని తెలిపారు.

## స్వామిత్వ సర్వేను వేగవంతం చేయాలి..

ఉండి. నవంబర్15. ప్రభావత వార్త : స్వామిత్వ సర్వేను వేగవంతం చేయాలని కలిగొట్ల ఇంచార్జ్ కార్యదర్శి ఎస్. శంకర్ పిలుపునిచ్చారు. స్థానిక సచివాల కార్యాలయంలో సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో శంకర్ మాట్లాడుతూ ఇండ్లు, ఇళ్ల స్థలాల సమిత్వ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వేల అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సర్వేకు సంబంధించి పలు సూచనలు సలహాలు వాలంటీర్లకు ఇచ్చారు. ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సర్వే పట్ల నిబద్ధత పాటించాలని సూచించారు. ప్రతి స్థల యజమానిని సందర్శించి వివరాలను అడిగి తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సర్వేను పూర్తిగా చేసే విధంగా వాలంటీర్లు ముందు సాగాలని తెలిపారు.

# మొక్కుబడిగా గ్రంథాలయ వారోత్సవాలు

చాట్రాయి, నవంబర్15, ప్రభాతవార్త : గ్రంథాలయ వారోత్సవాలు చాట్రాయి మండలంలో మొక్కుబడిగా సాగుతున్నాయి. నవంబర్ 14 నుండి 20వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించి గ్రంథాలయాల గురించి విద్యార్థులకు తెలియ చెప్పాల్సి ఉండగా చాట్రాయి మండలంలో మాత్రం ఫోటోలతో సరిపెడుతున్నారు. మండల కేంద్రమైన చాట్రాయి లో ఉన్న గ్రంథాలయాల్లో కార్యక్రమాలు జరిగిన సంగతి గ్రామంలో ఎవరికి తెలియదని పలువురు చెబుతున్నారు. ప్రైవేట్ కళాశాల దగ్గర్లో ఉన్నప్పటికీ విద్యార్థులకు కనీస సమాచారం లేదని పలువురు తెలియజేస్తున్నారు. అసలు గ్రంథాలయం ఎప్పుడు తెరుస్తారో ఎప్పుడు మూస్తారో ఎవరికి తెలియకుండా ఉందని ఇక వారోత్సవాలు సంగతి చెప్పే పని లేదని పలువురు విద్యార్థులు వాపోతున్నారు. గ్రంథాలయం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని గ్రంథాలయాలు ద్వారా విజ్ఞానం పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడతాయని మేధావులు చెప్తున్నప్పటికీ చాట్రాయి మండలంలో మాత్రం జీతాలతో సరిపెట్టుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

# పెదనిండ్రకొలనులో బాలోత్సవం

నిడమర్రు, నవంబరు 15, ప్రభాతవార్త : నిడమర్రు మండలం పెదనిండ్రకొలను గీతాంజలి లిటిల్ చాంప్స యుపీ ఇంగ్లీష్ మీడియం స్కూలులో బాలోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు స్కూలు సెక్రటరీ, కరస్పాండెంట్ వి.రాము అధ్యక్షత వహించి మాట్లాడుతూ చిన్న వయస్సులో పిల్లలు ఇతరులను అనుకరిస్తారన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని మంచి విషయాలె తులసుకునేలా వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. లేకుంటే వారి విద్యాభవిష్యత్ కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులుగా మారి విద్యార్థులకు అర్థమయ్యేలా విద్యాబోధన చేయాలన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

భీమవరం నవంబర్ 15 ప్రభాతవార్త : భీమవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని 7 వ వార్డు బి.వి.రాజు కాలనీ,గాంధీనగర్లో నిర్వహించారు.ఈకార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ ఇన్చార్జి జిల్లా టిడిపి అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ రానున్న చంద్రబాబు ప్రభుత్వ పాలనలో పేద మధ్య తరగతి మహిళలందరూ ఆర్టీసీ బస్సులలో జిల్లా వ్యాప్తంగా ఉచిత ప్రయాణం చేయవచ్చునని ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు వంటగ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వనున్నామని మహిళల సంక్షేమానికి అభివృద్ధికి అభ్యున్నతికి మహాశక్తి పథకాల ద్వారా చంద్రబాబు విశేష కృషి చేయనున్నారని రానున్న ఎన్నికలలో ప్రతి మహిళ తెదేపా జనసేన అభ్యర్థులకు ఓటువేసి గెలిపించి చంద్రబాబుని ముఖ్యమంత్రి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ టిడిపి కార్యదర్శి గూదూరి



సుబ్బారావు క్లస్టర్ ఇంచార్జ్ పాల శ్రీరామదాసు యూనిట్ ఇన్చార్జీ చల్లబోయిన సుబ్బారావు మిర్తిపాటి గున్నేశ్వరరావు బూత్ ఇన్చార్జులు వాసర్ల ప్రభాకర్ కనకదుర్గ టిడిపి నాయకులు మద్దులరాము నేదునూరి గంగాధర్ తిలక్ వేమవరపు శ్రీనివాస్ దొంగ వెంకటేశ్వరరావు పెనుమత్స సుబ్బరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## నేడు మందలపర్రులో వై ఏపీ నీడ్స్ జగన్

నిడమర్రు, నవంబరు 15, ప్రభాతవార్త : మండలంలోని మందలపర్రు సచివాలయం పరిధిలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైసీపీ మండల అధ్యక్షుడు సంకు సత్యకుమార్ తెలిపారు. పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# రానున్న ఎన్నికల్లో టిడిపిదే విజయం



పెనుమంట్ర, నవంబరు-15, ప్రభాతవార్త: రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే పక్క రాష్ట్రంలో వాళ్లు కూడా పగలబడి నవ్వుకుంటున్నారని నరసాపురం పార్లమెంటు టిడిపి దేవాంగ బీసీ సాధికార సమితి కన్వీనర్ రొబ్బి భాస్కరరావు అన్నారు. బుధవారం ఆయన పెనుమంట్రలో మాట్లాడుతూ . రాష్ట్రం బాగుపడాలన్న, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు.మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పై అక్రమ కేసులు బనయించడం సిగ్గుచేటు అన్నారు. రానున్న ఎన్నికల్లో ఎన్ని కుట్రలు పన్నిన విజయం టిడిపిదే అని అన్నారు.

## కార్పొరేషన్ కో-ఆప్షన్ సభ్యురాలిగా కొంపల్లి తాయారు
### ఏకగ్రీవ ఎన్నిక : మేయర్ నూర్జహాన్

ప్రభాతవార్త-ఏలూరు : ఏలూరు నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యురాలిగా మాజీ కార్పొరేటర్ కొంపెల్లి తాయారు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ప్రకటించారు. నగరపాలక సంస్థ కౌన్సిల్ ప్రత్యేక సర్వసభ్య సమావేశం నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు అధ్యక్షతన బుధవారం కౌన్సిల్ సమావేశ మందిరంలో జరిగింది. మాజీ డిప్యూటీ మేయర్ గంపల బ్రహ్మావతి వ్యక్తిగత కారణాల వలన కో-ఆప్షన్ సభ్యురాలిగా రాజీనామా చేయడంతో ఖాళీ అయిన స్థానానికి మాజీ కార్పొరేటర్ కొంపెల్లి తాయారు ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. దీంతో





బుధవారం జరిగిన కౌన్సిల్ సర్వసభ్య సమావేశంలో తాయారు పేరును 34వ డివిజన్ కార్పొరేటర్ ఎర్రంశెట్టి సుమన్ ప్రతిపాదించగా 16వ డివిజన్ కార్పొరేటర్ జుజ్జవరపు విజయనిర్మల బలపరచడంతో ఆమె ఎన్నిక ఏకగ్రీవం అయింది. కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్.పెదబాబు, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, నూక పేయి సుధీర్ బాబులు మాట్లాడుతూ మాజీ డిప్యూటీ సీఎం ఏలూరు శాసనసభ్యులు ఆళ్ల నాని ఆశీస్సులతో కో-ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన కొంపెల్లి తాయారు నగర అభివృద్ధికి మంచి సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు. నూతనంగా ఎన్నికైన కొంపెల్లి తాయారును నూర్జహాన్ తో పాటు తోటి కార్పొరేటర్లు అధికారులు అభినందించారు.

## ఆత్మబంధువుల సేవలు స్ఫూర్తిదాయకం -డిప్యూటీ సీఎం కొట్టు

తాడేపల్లిగూడెం, నవంబర్ 15,లిప్రభాతవార్త :స్వచ్ఛంద సేవా సంస్థ ఆత్మబంధువుల సేవలు స్ఫూర్తిదాయమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవదాయ ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ అన్నారు. ఏపీ ఎన్ఐటీ సమీపంలో జాతీయ రహదారిని అనుకుని సర్వీస్ రోడ్డు ప్రక్కన ఆత్మబంధువులం స్వచ్ఛంద సేవా సంస్థ నూతనంగా నిర్మించిన బస్సు షెల్టర్ ను బుధవారం డిప్యూటీ సీఎం కొట్టు సత్య నారాయణ చేతుల మీదుగా ప్రారంభించి ప్రయాణికులకు అంకితం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణానికి చెందిన ఆత్మబంధువులం స్వచ్ఛంద సంస్థ అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయి అన్నారు. ఇతర స్వచ్ఛంద సంస్థలు కూడా దీనిని ఆదర్శంగా తీసుకుని మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. వైద్య శిబిరాలు నిర్వహణలో ఆత్మ బంధువులం సంస్థ ప్రత్యేకతను సంతరించుకుందన్నారు. వినూత్న రీతిలో ప్రయాణికుల కోసం ఇక్కడ బస్టాండ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆత్మ బంధువులను ప్రశంసించారు. సుదూర ప్రాంతాల నుంచి తాడేపల్లిగూడెం వచ్చే ప్రయాణికులకు ఇది ఎంతో అనువుగా ఉంటుందన్నారు. ఇక్కడ ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా పోలీసులు నిరంతరం సహారా కాయాలని ఆదేశించారు. అలాగే బస్ షెల్టర్ ఏర్పాటు చేసిన ప్రాంతానికి ఏబీఎఫ్ జంక్షన్ గా నామకరణం చేశారు. ఈ సెంటర్లో లైటింగ్




ఏర్పాటుకు నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్ తో మాట్లాడారు. బస్సులు ఆగేలా తగు చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఆర్ఎం, డిఎం లను ఆదేశించారు. ఈ సంస్థ చేపట్టే సేవా కార్యక్రమాలకు తన వంతు ఆర్థిక సహాయాన్ని కూడా అందిస్తానని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం కొట్టు ప్రకటించారు. ఆత్మబంధువులం సేవా సంస్థ వ్యవస్థాపకులు, ప్రధాన కార్యదర్శి శీతాల ఉషాకిరణ్ మాట్లాడుతూ తమ సంస్థ చేపట్టే పలు సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ షెల్టర్ నిర్మించడం జరిగిందన్నారు. తమ సంస్థ సభ్యులే స్వచ్ఛందంగా సుమారు 3,30,000 రూపాయలు విరాళం వేసుకుని ఈ షెల్టర్ నిర్మాణానికి వెచ్చించడం జరిగిందన్నారు. ప్రస్తుతం బాదంపూడి నుంచి ప్రత్తిపాడు సాక్షి జంక్షన్ వరకు మధ్యలో ఎటువంటి షెల్టర్ లేనందున ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి పట్టణానికి నడిబొడ్డున ఉన్న ఎన్ఐటీ కి సమీపంలో ఈ బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని సంకల్పించమన్నారు.

## దత్తత బేబి వైదేహిని మంచి విద్యావంతురాలిగా తీర్చిదిద్దండి : కలెక్టర్



ప్రభాతవార్త-ఏలూరు : దత్తతతీసుకున్న తల్లిదండ్రులు బేబీ వైదేహిని బాగా చదివించి మంచి భవిష్యత్ కల్పించాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ హితవు పలికారు. ఏలూరు శిశు గృహంలో ఉన్న 5 నెలల వయస్సు గల బేబీ వైదేహిని స్థానిక కలెక్టరేట్ లో బుధవారం సాయంత్రం తిరుపతికి చెందిన సి. రామ సుబ్బారాయుడు, చంద్రకళ దంపతులకు జిల్లా మేజిస్ట్రేట్ మరియ జిల్లా కలెక్టర్, జిల్లా దత్తత అధికారి సమక్షంలో దత్తత ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ బేబీ వైదేహికు ఆలనా పాలనతో పాటు మంచి విద్యనందించి విద్యావంతురాలుగా తీర్చిదిద్దాలని సూచించారు. చట్ట ప్రకారం అన్ని అర్హతతో దత్తత అర్జీ దారులు 2019 సంవత్సరంలో ఆడ పిల్ల కోసం కొరకు దరఖాస్తు చేసుకోగా బుధవారం బేబీ వైదేహిను దత్తత స్వీకరణ మార్గదర్శకాలకు అనుగుణంగా వారికి అప్పగించారు. సి.రామ సుబ్బారాయుడు స్విమ్స్ లో సూపరింటెండెంట్ గా పనిచేస్తుండగా వారి భార్య ఏసిడిపిఓగా పనిచేస్తున్నారు. .

# 'గ్లోబల్ ఇండియన్ అవార్డు' అందుకున్న తొలి భారతీయురాలు..



తన పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దే తల్లులుంటారు. అందరూ నా పిల్లల్లాంటివారే! వారికి మంచి భవిష్యత్తు ఇవ్వాలనుకుంటారు కొందరు. ఆ రెండో కోవకి చెందినవారే సుధామూర్తి పుస్తకాలు రచించినా, దాతృత్వం ప్రదర్శించినా.. ఆమె దృష్టెప్పుడూ భావితరాలపైనే! దానికి గుర్తింపుగానే తాజాగా ప్రతిష్ఠాత్మక గ్లోబల్ ఇండియన్ అవార్డు అందుకున్నారామె. 'సుధమ్మా.. అకస్మాత్తుగా నీకు రెక్కలొచ్చాయనుకో ఏం చేస్తావ్?' అని సుధామూర్తిని ఆమె తాత అడిగితే ' వెంటనే పక్క ఊళ్లో ఉన్న గ్రంథాలయానికి ఎగిరెళ్లి.. అక్కడున్న పుస్తకాలన్నీ చదివేస్తా'నని చెప్పారట. ఆ సమాధానానికి మురిసిపోయిన ఆవిడ తాతగారు పెద్దయ్యాక ఏదైనా గ్రంథాలయానికి కొన్ని పుస్తకాలను విరాళంగా ఇస్తావా తల్లీ' అనడిగారు. ఆయనకు ఇచ్చిన మాటకోసం పుస్తకాలు ఇవ్వడం కాదు. భావితరాల కోసం వేల గ్రంథాలయాలనే కట్టించారామె. విద్యావంతుల కుటుంబం పుస్తకం, చదువు విలువ ఆవిడకు బాగా తెలుసు. పెళ్లయ్యేనాటికి భర్త నారాయణమూర్తి నిరుద్యోగి. అలాంటి ఆయన దిగ్గజ సంస్థ 'ఇన్ఫోసిస్'ని నెలకొల్పినా.. సంపదలో తులతూగుతున్నా సుధామూర్తి మాత్రం నిరాడంబర జీవితానికే ప్రాధాన్యమిచ్చారు. 45 ఏళ్ల వయసులో ఇన్ఫోసిస్ ఫౌండేషన్‌ను ప్రారంభించి పేదల కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు. ఆర్థికంగా వెనకబడిన వారికి విద్య, వైద్య, సహకారం, గ్రామీణాభివృద్ధి, కళలు, సంస్కృతి, స్వయం ప్రతిపత్తి సాధించేలా శిక్షణ వంటి ఎన్నో కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నారు. ఇన్ఫోసిస్ ఫౌండేషన్‌కి పదవీ విరమణ చేసినా మూర్తి ఫౌండేషన్ ద్వారా సేవలు కొనసాగిస్తున్నారు. సంపదను ఖరీదైన జీవితాలకు కేటాయించడం కాదు. సేవకు వినియోగించినప్పుడే సార్థకత. దాన్నీ పిల్లల్ని పెంచినంత బాధ్యతగా చేయాలంటారీమె. అందుకు తనకు టాటానే ఆదర్శమంటారు. ఏమాత్రం వీలుచిక్కినా పుస్తకాలను చదివే సుధామూర్తి తన రచనలతో మంచి రచయితగా పేరు తెచ్చుకున్నారు. ఈమె సేవలకు మెచ్చి, కెనడా ఇండియన్ ఫౌండేషన్ ' గ్లోబల్ ఇండియన్ అవార్డు'తో సత్కరించింది. ఏటా తమ తమ రంగాల్లో చెరగని ముద్ర వేసిన భారతీయులని ఎంపిక చేసి ఈ పురస్కారాన్ని అందిస్తారు. దీన్ని అందుకున్న తొలి భారతీయురాలీమె. అవార్డుతోపాటు వచ్చిన రూ.30 లక్షలకు పైగా మొత్తాన్నీ దానమిచ్చి, తన దాతృత్వ గుణాన్ని మరోసారి ప్రదర్శించారామె. ❑

# దృక్పథం మారితే డిప్రెషన్ దూరం !



డాక్టర్ ఎస్.బి.సుధాకర్‌రెడ్డి,
సైకాలజిస్టు

## వ్యథ

ప్రశ్న: ఉన్నత లక్ష్యాలు కల మా అమ్మాయి ఇప్పుడు డిప్రెషన్ బారిన పడింది. రోజంతా దిగులుగా, దీనంగా కనిపిస్తోంది. తన గదిలో ఒంటరిగా కూర్చుని రీల్స్ చూస్తూనో లేదా పబ్జీ ఆడుతూనో గడుపుతుంది. చదువులో బాగా వెనకబడింది. నిద్ర, ఆహారంలో తేడాలు వచ్చాయి. కాలేజీలో కూడ ఆమె ప్రవర్తన బాగా లేదని ప్రిన్సిపాల్ ఫోన్ చేసి చెప్పారు. ఆమెకు ఏదైనా హితవు చెప్పాలని ప్రయత్నిస్తే విసుక్కుంటున్నది. తన బతుకు తనను బతకనీయమంటుంది. ఒక్కోసారి ఏడుస్తుంది. ఆత్మహత్య చేసుకుని చనిపోతే ఎవరికీ ఏ బాధ ఉండదు అంటూ వేదాంతం మాట్లాడుతుంది. మాకు అబ్బాయి, ఒక అమ్మాయి, అబ్బాయి బిటెక్ పూర్తిచేసి లండన్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. అమ్మాయి బి.టెక్ రెండవ సంవత్సరం చదువుతున్నది మావారు ఒక ప్రైవేటు కంపెనీలో మేనేజర్‌గా ఉన్నారు. అమ్మాయి విషయం పట్టించుకునే తీరిక మా వారికి లేదు. మా అబ్బాయి దూరంగా ఉన్నాడు. ఎప్పుడైనా ఫోన్‌చేసినపుడు క్షేమసమాచారాలు అడిగి నిట్టూర్పువిడిచి వదిలేస్తారు. దీనితో నేను ఒక్కతే ఆమెతో వేగాల్సివస్తోంది. మంచి మాటలు చెపితే ఆమె పట్టించు కోవడంలేదు. నెలక్రితం నా స్నేహితురాలి సలహా మేరకు అమ్మాయిని సైకియాట్రిస్టు వద్దకు తీసుకుని వెళ్ళాను ఆయన అన్ని పరీక్షలు చేసి ఆమె డిప్రెషన్‌తో బాధ పడుతోందని చెప్పిమందులు రాసిచ్చారు. అవి వేసుకుంటే మత్తుగా ఉంటోందని నాలుగురోజు వాడి మానేసింది. అమ్మాయికి గ్రహ దోషం ఏదైనా ఉందేమో అన్న ఉద్దేశ్యంతో తాయత్తు కూడ కట్టించాను. అయినా ప్రయోజనం లేదు. ఆమె ఎలాగైనా ఐఐటిలో సీట్టు తెచ్చు కోవాలన్న లక్ష్యంతో ఉండేది. అందుకే ఇంటర్‌లో రాత్రి పగలు పట్టుదలగా చదివింది. అయితే పరీక్షల సమయంలో తల నొప్పి, వాంతులు, విరేచనాలు రావడం వల్ల సరిగా రాయలేక పోయింది. దీంతో ఆమె కోర్కె ప్రకారమే పేరున్న ఇంజనీరింగ్ కాలేజీలో చేర్పించాము. శక్తికి మించి ఖర్చుపెట్టి చదివిస్తున్నాము. మొదటి ఏడాది కొంత బాగానేచదివింది స్నేహితుల ప్రభావంతో సోషియల్ మీడియాకు అలవాటు పడింది. చదువు పక్కన పెట్టి స్మార్ట్ ఫోన్‌తో కాలం గడపడం అలవాటు చేసుకున్నది. ఇప్పుడు అదొక వ్యసనంగా మారి, కృంగు బాటుకు గురవుతున్నది. ఈ దశలో ఆమెను మార్చడానికి తగిన మార్గం చెప్పండి.

- ఒక సోదరి,
హైదరాబాద్



జవాబు: అమ్మా యవ్వన దశలో వచ్చే అనేక మార్పుల వల్ల కొందరు యువతలో డిప్రెషన్ తలెత్తుతుంటుంది. అనుకున్న లక్ష్యాలు సాధించలేకపోవడం అందులో ఒక అంశం అలాగే హార్మోన్లలో వచ్చేమార్పులు, స్నేహితులతో పోల్చుకోవడం, జీవనశైలిలో వచ్చే తేడాలు తదితర అంశాలు కూడ డిప్రెషన్‌కు దారితీయవచ్చు. మానసిక ఒత్తిడి డిప్రెషన్ నుంచి బయటపడటానికి లేదా ఉపశమనం పొందడానికి కొందరు వ్యసనాలకు గురవుతుంటారు. కొన్ని సందర్భాలలో స్నేహితుల ప్రభావం వల్ల కూడ వ్యసనాలకు ఆకర్షితులు అవుతుంటారు. కొన్ని సందర్భాలలో ఆశ బారెడు సామర్థ్యం మూరడు అన్నట్టు లక్ష్యాల సాధనకు తగిన సామర్థ్యం లేక చతికలపడి కృంగి పోతారు. అంటే డిప్రెషన్‌కు గురికావడానికి అనేక అంశాలు మూలాలుగా ఉంటాయని అర్థం చేసుకోవాలి. ఆధునిక సమాజంలో వచ్చిన అనేక పోకడల వల్ల యువతలో మానసిక సమస్యలు తలెత్తుతున్నాయి. నిద్రలేమి, పోషకాహారలేమి, శారీరక శ్రమలేకపోవడం, ఎండతగలలేక పోవడం, ఒంటరితనం, అతి గారాభం, అత్యాశలు లాంటి పలు అంశాలు యువతకు శాపాలుగా పరిణమిస్తున్నాయి. జీవితం అంటే డబ్బు సంపాదించడం విలాసవంతంగా గడపడం అన్న దృక్పథం పెరిగి పోతున్నది. మానవ సంబంధాలు, విలువలు, సామాజిక స్పృహ మృగ్యం అవుతున్నది. కుటుంబం సంబంధాలు కూడ దెబ్బదింటున్నాయి. స్వార్థ ప్రయోజనాలకోసం తపించడం ఎక్కువ అవుతున్నది. అన్ని వెరసి కొంత మంది యువతీ, యువకులలో మానసిక సమస్యలకు మూలాలుగా మారుతున్నాయి. ఇక మీ అమ్మాయి విషయానికి వస్తే ఆమె సమస్యకు నిద్రలేమి, ఆహారలేమి, లక్ష్యం నెరవేరకపోవడం కారణంగా చెప్పవచ్చు. ఆమె ఐఐటిలో చదవాలన్న కోర్కెతో నిద్రలేని రాత్రులు గడిపిందని అర్థం అవుతుంది. రాత్రిమేలుకోవడానికి కొందరు కదుపు మాద్చుకుంటుంటారు. అలాగే టీలు,కాఫీలు ఎక్కువగా తాగుతూ ఉంటారు. దీనివల్ల హార్మోన్ల అసమతుల్యత తలెత్తుతుంది. దీనివల్ల హార్మోన్ల అసమతుల్యత తలలెత్తుతుంది. శరీరం నీరసించి పోతుంది. పరీక్షల సమయంలో భయం, ఆందోళన, ఒత్తిడి పెరిగి సామర్థ్యం క్షీణిస్తుంది. పరీక్షల సమయంలో తలనొప్పి, వాంతులు, విరేచనాలకు నిద్రలేమి, మానసిక ఒత్తిడి ప్రధాన కారణం అన్నది కాదనలేని వాస్తవం. దీనివల్ల ఆమె పరీక్షలు సరిగా రాయలేకపోయింది. మీరూ ఎంతపేరున్న కళాశాలలో చదివించినా ఐఐటిలో సీటు సాధించలేక పోయానన్న ఆత్మన్యూనత దిగులు ఆమెను ఆవహించి ఉంటుంది. దీనివల్ల చదువులో కొంత వెనకబడి ఉంటుంది. ఈ నేపథ్యంలో అందనిద్రాక్ష పుల్లన అన్నట్టు ఆమె చదువుపట్ల విరక్తి పెంచుకుని ఫ్మార్ట్ ఫోన్ వ్యసనానికి బానిస అయి ఉంటుంది. క్రమంగా డిప్రెషన్‌కు గురయి ఉంటుంది. ముందు ఆమె దృక్పథం మార్చడానికి ప్రయత్నం చేయండి. ఐఐటి ఒకటే జీవితం కాదన్న భావన కల్పించండి. నిద్ర, ఆహారం, వ్యాయామం, మానవ సంబంధాలు పెంపొందించండి. సైకియాట్రిస్టు ఇచ్చిన మందులు క్రమం తప్పకుండా వాడండి. అవసరమైతే కౌన్సెలింగ్ చేయించండి. దృక్పథం మారి డిప్రెషన్‌ను ఢీ కొట్టవచ్చని గమనించండి. ❑

# షిరిడీ మసీదులో శ్రీరామనవమి



సాయిబాబా చేష్టలన్నీ వింతగా ఉంటాయి. తాను నివసించే పాడుబడిన మసీదును 'ద్వారకామాయి' అన్నాడు. ఉర్సు ఉత్సవాన్ని శ్రీ రామనవమి రోజు (ప్రతి శ్రీరామనవమినాడు) జరపటానికి అంగీకరించాడు. ఫకీరు దుస్తుల్లో ఉండే తాను శ్రీరామునిగా దర్శనమిచ్చాడు. 1912 శ్రీ రామనవమి ఇంకా కొద్ది రోజులుండనగా కొందరికి పగటిపూట శ్రీరామనవమి ఉత్సవం జరిపించితే ఎలా ఉంటుందన్న ఆలోచన కలిగింది, ఎందుకంటే సాయంకాలం నుండి ఉర్సు ఎలాగూ చేస్తారు కాబట్టి. సాయి అంగీకరించారు. సాయి అంగీకరించారంటే ఆ పని సానుకూలమయినట్టే. 1912, మే 27 బుధవారంనాడు షిరిడీలో ప్రథమ శ్రీరామనవమి జరిగింది. అప్పటికప్పుడు అనుకున్నారు కాబట్టి కొన్ని, కొన్ని సమస్యలు రాక తప్పవు. అయినా వాటిని గూర్చి పట్టించుకోనక్కర లేదు. రామనవమి జరిపించాలనే శ్రీ కృష్ణ భీష్మ ఆలోచనకు, కాక మహాజని మద్దతిచ్చాడు. హరిదాసు దొరకకుంటే, భీష్మయే హరిదాసు అయ్యాడు. ఇక హరికథా వస్తువు విషయానికి వస్తే, కాకా మహాజని విరచిత గాథయే ఉన్నది. ఇక రాధాకృష్ణమాయి ఊయలనిచ్చింది, ప్రసాదం కూడా చేసి ఇచ్చింది. హరికథ మొదలుపెట్టబోతున్నారు. మరో విషయం : సాయి కంట్లో గులాల్ పడ్డది. సాయి నరసింహ అవతారం ఎత్తాడా అనిపించింది చూచేవారికి, ఊయలను విరగకొడతాడేమోనని, ఊయలను ఊడదీయబోతుంటే, సాయి వారించాడు. అదెట్లా విప్పుతారు దాని అవసరం ఇంకా ఉన్నది అన్నాడు. అలా సాయి అనగానే ఆయన అంతర్యం అందరకూ తెలిసి పోయింది. నిన్న శ్రీరాముడిని నేడు శ్రీకృష్ణుడిని అర్చించుకోవటం అందరికీ ఆనంద హేతువైంది. కుండలో అటుకులు, బెల్లం పెట్టి, దానిని ఉట్టిలో ఉంచి, ఉత్సాహంతో ఎగిరెగిరి కొట్టి అందులోని అటుకులు, బెల్లం తినటం మధురమైన సన్నివేశం. ఉత్సవం పూర్తి కాగానే, ఊయలను విప్పివేశారు. సాక్షీభూతుడుగా చూస్తున్నాడు సాయిరామకృష్ణ !

- యం.పి.సాయినాథ్

ఆధ్యాత్మికం

# అల్లంతో ఆరోగ్యం..

వెక్కిళ్లుఆగకుండా వస్తుంటే చిన్న అల్లం ముక్కను తింటే ఫలితం ఉంటుంది.
- అల్లం ముక్క, తేనె కలిపిన మిశ్రమాన్ని రోజూ తీసుకుంటే శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి.
- అల్లంలో యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచుతాయి.
- జీర్ణక్రియ జరిగే సమయంలో క్యాలరీలు బాగా కరిగేలా చేస్తుంది.
- వ్యాయామాలు చేయడం వల్ల తలెత్తే నొప్పుల నుంచి అల్లం శరీరానికి సాంత్వననిస్తుంది. ❑

# అటుకులతో స్వీట్ రెసిపి..



కావల్సినవి : అటుకులు - అర కప్పు, (మిక్సీ పట్టుకుని పొడిలా చేసుకోవాలి ) మైదా- 2 కప్పులు, పంచదార- అరకప్పు, నెయ్యి- 6 టేబుల్ స్పూన్లు నెయ్యి-6 టేబుల్ స్పూన్లు నీళ్లు-కావాల్సినన్ని , నువ్వులు-కొద్దిగా, నూనె-డీప్ ఫ్రైకి సరిపడా

తయారీ విధానమిలా : ముందుగా ఒక బౌల్ తీసుకుని అందులో పంచదార, కొద్దిగా నీళ్లు పోసుకుని పంచదార కరిగేవరకు కలుపుకోవాలి. ఇప్పుడు అందులో నెయ్యి వేసుకుని బాగా కలుపుకోవాలి. తర్వాత మైదాపిండి, అటుకుల పొడి, నువ్వులు వేసుకుని ముద్దలా చేసుకుని సుమారు గంటన్నర సేపు పక్కన పెట్టుకోవాలి. తర్వాత ఆ ముద్దను చిన్న చిన్న ఉండలుగా చేసుకుని చపాతీల్లా ఒత్తుకుని నచ్చిన షేప్‌లో కట్ చేసుకోవాలి. వాటిని నూనెలో దోరగా వేయించుకుంటే సరిపోతుంది. ❑

# అందమైన బంగారు జడ కుచ్చులు









పట్టువస్త్రాలు.. మెడలో నగలు.. కురులకు అందమైన జడకుచ్చులు.. పండగల వేళ అమ్మాయిలకు మనసైనవి. బంగారు బొమ్మలా మెరిసే ఆ మగువ కురులకు జడ గంటలు మాత్రం సాధారణంగా ఉంటే ఏం బాగుంటుంది చెప్పండి. అందుకే వచ్చాయా బంగారు జడకుచ్చులు. రాళ్లు, పూసలను అమర్చుకుని భలే అందంగా ఉన్నాయి కదూ! నగలతో పోటీపడుతూ భిన్న డిజైన్లలోనూ దొరుకుతున్నాయి. వెండిలో మెచ్చిన డిజైన్ చేయించుకుని, బంగారు హంగులు అద్దించుకుంటున్నవారూ ఉన్నారు. మరి మీ ఎంపికేది?
















# పసి చర్మం పొడిబారకుండా!



చంటిపిల్లలు ఇంట్లోఉంటే వచ్చే ఆనందం అంతా ఇంతా కాదు. అలాగే పసిపిల్లల విషయంలో మరికొన్ని బాధ్యతలూ మనపై ఉంటాయి. ముఖ్యంగా బుజ్జాయి చర్మాన్ని ఈ కాలంలో జాగ్రత్త గా సంరక్షించుకోవాలి. లేకపోతే పొడిబారడం, దురద, ఇన్ఫెక్షన్ల బారినపడే అవకాశాలెక్కువ..

**మాయిశ్చరైజింగ్ చేయాల్సిందే....** చంటి పిల్లల చర్మం తేలిగ్గా తేమను కోల్పోతుంది. అందుకే స్నానం చేయించిన వెంటనే పాపాయి నాణ్యమైన మాయిశ్చరైజర్ రాయటం తప్పనిసరి అలర్జీలురాని, ఎటువంటి పరిమళాలు లేని మాయిశ్చరైజర్‌ని మాత్రమే అప్లై చేయాలి. పెట్రోలియం జెల్లీ, కొబ్బరినూనె వంటివీ ఎంచుకోవచ్చు. పాపాయికి సంబంధించిన ఉత్పత్తుల్లో పరిమళాలు, రంగులు, ఆల్కహాల్ వంటివి లేకుండా జాగ్రత్తపడాలి. ఇవి పాపాయి చర్మానికి ఇరిటేషన్ కలిగిస్తాయి. గరుకుని వద్దు... పిల్లలకు మురికి, చెమట పట్టే అవకాశాలు తక్కువ. అందుకే ఎక్కువసార్లుస్నానం చేయించటం, సబ్బుతో రాయటం వంటివి చేయకూడదు. అలా చేస్తే వారి చర్మంలో సహజ నూనెలు పోయి, చర్మం పొడిబారుతుంది. డైపర్ వేసిన చోట మురికిగా అనిపిస్తే గోరువెచ్చని నీటితో క్లెన్సర్ లేదా గాఢత తక్కువ ఉన్న సబ్బుతో కడిగేస్తే సరి. ఆ తర్వాత మెత్తని తువ్వాలుతో అద్దుతూ తుడవాలి . పెద్దవాళ్లువాడే టాల్కమ్ పౌడర్లు వంటివి వాడకపోతనే మంచిది. ఎందుకంటే వి చర్మ రంధ్రాలను మూసేసి ఇన్ఫెక్షన్లు కలుగచేసే ప్రమాదం ఉంటుంది.

**మచ్చలు సాధారణమే...** కొందరు పిల్లల్లో మాడుపై మందమైన మచ్చలు ఏర్పడతాయి. వాటిని క్రాడిల్ క్యాప్ అంటారు. ఇవి ప్రమాదకరమైనవి కావు కానీ చిన్నారులకు అసౌకర్యాన్ని కలిగిస్తుంటాయి. ఆలివ్ ఆయిల్‌ని ఇవి వచ్చిన చోట రాసి, కాసేపు అలా వదిలేసి తలస్నానం చేయించాలి. ❑

# ఒత్తిడా.. వంట చేయండి ..

కెరియర్ కోసమని ఇంటినీ, కన్నవాళ్లనీ వదిలి వేరే ప్రాంతాలకు వెళుతున్న అమ్మాయిలే ఎక్కువ. ఆఫీసులో చకచకా పనులు చక్కబెట్టేస్తారు. తీరా ఇంటికి చేరేసరికి ఒంట్లో శక్తి అంతా పీల్చేసినట్లు నీరసించిపడిపోతారు. ఆకలైతే ఆర్డరిచ్చి తెప్పించుకోవడమో, స్నేహితులతో కలిసి బయటకు వెళ్లడమో చేస్తారు. అనారోగ్యం కదా! అలాకాకుండా మీరే ప్రయత్నించండి అంటున్నారు నిపుణులు. ఎందుకంటే...



- తర్వాత అత్తారింట్లో పనికొస్తుంది చాలామంది చెప్పే కారణమిదే. మీరు మాత్రం నా కోసం అనుకోండి. చిన్నవైనా పర్లేదు. మీకు నచ్చినవంటలే నేర్చుకోండి. పొట్ట టనిండుగా ఉంటేనే మెరుగైన ఆలోచనలు వచ్చేది. స్వయంగా చేసుకున్నదైతే మరింత సంతృప్తి దొరుకుతుంది దానికి మించిన ఆనందమేం ఉంటుంది.
- ఒత్తిడి అనిపించినప్పుడు అరోమా థెరపీ అంటూ సువాసనలు చూడమంటారు. వంటకాల నుంచి వచ్చే వాసనా దాన్ని దూరం చేయగలదట.
- బొమ్మలు గీయడం, డైన్నైనా రూపొందించడం వంటివన్నీ సృజనాత్మకతలో భాగంగా చూస్తాం కదా! వంట కూడా అదే కోవలోకి వస్తుంది. ఆకర్షించే రూపాలు, రంగులు, రుచులు.. ఔ దాన్ని ప్రదర్శించే మార్గాలే! కొత్త ఆలోచనలు పుట్టుకొస్తుంటే మెదడులోని భారం హుష్‌మని ఎగిరిపోతుంది.
- ఏ స్నేహంలోనైనా స్వార్థం ఉండొచ్చేమో కానీ.. ఫుడ్ ఫ్రెండ్స్‌లో దానికి తావుండదు. అంటున్నారు. అధ్యనాలు. కొత్త వంటకాలు వెతికే క్రమంలో ఇలాంటి స్నేహాలకు అవకాశాలెక్కువ. చూడండి. ప్రాణ స్నేహితులు దొరకొచ్చేమో! అప్పుడప్పుడూ స్నేహితులను పిలిచి మీ ప్రావీణ్యం చూపించారంటే కితాబులూ అందుకోవచ్చు.
- ఇవన్నీ సింగిల్ అమ్మాయిలకు రోజూ వంటిల్లే లోకంగా బతికే గృహిణుల సంగతేంటి అంటారా? ఎంతసేపూ ఆయనకు, పిల్లలకు నచ్చినవి అంటూ వండుతుంటాం కదా! మీరూ నాకోసం సూత్రాన్ని పాటించండి. ప్రతిసారీ నాకు నచ్చుతుందా అని ఆలోచించుకోండి చాలు అప్పుడు పై సూత్రాలు మీకూ వర్తిస్తాయి. ❑

# ప్రపంచకప్ ఫైనల్‌కు భారత్

## న్యూజిలాండ్‌పై 70 పరుగుల తేడాతో భారత్ భారీ విజయం

### సెమీస్‌లో చెలరేగిన రోహిత్ జట్టు

### విరాట్ కోహ్లీ, శ్రేయస్ శతకాల హోరు

### వాంఖడేలో భారత్ పరుగుల వరద



**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** వన్డే ప్రపంచ కప్ తొలి సెమీస్‌లో న్యూజిలాండ్‌పై భారత్ భారీ విజయాన్ని సాధించింది. భారత్ 70 పరుగుల తేడాతో కివీస్‌ను మట్టికరిపించింది. ఆకాశమే హద్దుగా రోహిత్ సేన చెలరేగి 397 పరుగుల భారీ లక్ష్యసాధన ముందు ఉంచడంతో కివీస్ జట్టుకు ఒక్కసారిగా దిమ్మతిరిగినట్లయింది. న్యూజిలాండ్ 10 వికెట్లతో 328 పరుగులు చేసి సెమీస్‌లో భారత్ చేతిలో చిత్తు చిత్తు అయింది. కివీస్ బ్యాటర్ డారిల్ మిచెల్ 134 పరుగులు చేసి స్కోరును ముందుకు తీసుకెళుతున్న తరుణంలో షమీ బౌలింగ్‌తో దానికి అడ్డుకట్ట వేశాడు. అలాగే కేన్ విలియమ్సన్ 73 బంతుల్లో 69 పరుగులు చేయగా, గ్లైన్ ఫిలిఫ్స్ 33 బంతుల్లో 41 పరుగులు చేసి న్యూజిలాండ్ స్కోరును పెంచే దిశగా ప్రయత్నించినా పరాజయం తప్పలేదు. ముంబైలోని వాంఖడే వేదికగా బుధవారం భారత్, న్యూజిలాండ్ మధ్య సెమీ ఫైనల్ మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌కు వచ్చిన భారత్ న్యూజిలాండ్ ఎదుట కొండంత స్కోరును నిలిపింది. ఇన్నింగ్స్ ఆరంభం నుండే భారత్ దూకుడు మంత్రాన్ని జపించింది. విరాట్ కోహ్లీ 113 బంతుల్లో 117 పరుగులు, 9 ఫోర్లు, 2 సిక్సర్లతో రికార్డు సెంచరీకి తోడు శ్రేయస్ అయ్యర్ 70 బంతుల్లో 105 పరుగులు, 4 ఫోర్లు, 8 సిక్సర్లతో వీర విహారం చేశారు. దీంతో నిర్ణీత 50 ఓవర్లలో 4 వికెట్లు మాత్రమే కోల్పోయి 397 పరుగుల భారీ స్కోరు చేసింది. ఈ ఇద్దరితో పాటు, ఇన్నింగ్స్ ఆరంభించిన రోహిత్ శర్మ 29 బంతుల్లో 47 పరుగులు, 4 ఫోర్లు, 4 సిక్సర్లతో ధాటిగా ఆడగా, శుభ్‌మన్ గిల్ 66 బంతుల్లో 79 పరుగులు, 8 ఫోర్లు, 3 సిక్సర్లు చేసి నాటౌట్‌గా నిలవడం, కెఎల్ రాహుల్ 39 బంతుల్లో 20 పరుగులు, 5 ఫోర్లు, 2 సిక్సర్లు కొట్టడంతో న్యూజిలాండ్ ఎదుట భారత్ భారీ లక్ష్యాన్ని నిలిపింది. ఇక సూర్యకుమార్ యాదవ్ ఒక బంతితో 2 పరుగులు చేశాడు. కాగా ఇన్నింగ్స్ మొదటి నుండి భారత్ జట్టు పరుగుల జోరు పెంచింది. ట్రెంట్ బౌల్డ్, సౌథీలతో పాటు, కివీస్ బౌలర్లలయను దెబ్బతీయడానికి రోహిత్ ఆది నుండి హిట్టింగ్‌కు దిగాడు. బౌల్డ్ వేసిన తొలి ఓవర్లోనే రెండు ఫోరుల బాదిన హిట్‌మ్యాన్ తదుపరి సౌథీ వేసిన నాలుగో ఓవర్లో కూడా 4, 6 కొట్టాడు. కెప్టెన్ దూకుడును చూసి గిల్ కూడా బ్యాట్ ఝుళిపించాడు. ఈ ఇద్దరి దూకుడుతో 5.2 ఓవర్లలోనే భారత్ స్కోరు 50 పరుగులు దాటింది. అయితే ధాటిగా ఆడుతున్న రోహిత్‌ను సౌథీ పెవిలియన్ చేర్చాడు. రోమిత్, గిల్‌లు తొలి వికెట్‌కు 8.2 ఓవర్లలోనే 71 పరుగులు జోడించారు. రోహిత్ ఔటయ్యాక బాదుడు బాధ్యతలను గిల్ తీసుకున్నాడు. 41 బంతుల్లో అర్ధ సెంచరీ చేసుకున్నాక బ్యాట్ ఝుళిపించిన గిల్ కండరాలు పట్టేయడంతో 22వ ఓవర్లో గ్రౌండ్ వీడాడు. కోహ్లీతో కలిసి గిల్ రెండో వికెట్‌కు 86 బంతుల్లో 93 పరుగులు జోడించాడు. గిల్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరగడతో క్రీజులోకి వచ్చిన శ్రేయస్ కూడా బాదుడు మంత్రాన్ని జపించాడు. కోహ్లీ తనదైన శైలిలో ఇన్నింగ్స్‌ను నిర్మిస్తుంటే అయ్యర్ మాత్రం కివీస్ స్పిన్నర్లను లక్ష్యంగా చేసుకుని భారీ షాట్లు ఆడాడు. ఇదే క్రమంలో కోహ్ 59 బంతుల్లో అర్థ సెంచరీని పూర్తి చేసుకుని గేర్ మార్చాడు. ఓవర్‌కు ఫక్షర్ తగ్గకుండా ధాటిగా ఆడాడు. మరోవైపు శాంట్నర్ వేసిన 37వ ఓవర్లో రెండో బంతికి సింగిల్ తీసిన శ్రేయస్ అర్ధ సెంచరీ చేశాడు. ఈ ఇద్దరి దూకుడుతో భారత్ స్కోరు 40 ఓవర్లకే 287 పరుగులకు చేరింది. ఫెర్గూసన్ వేసిన 42వ ఓవర్లో నాలుగో బంతికి రెండు పరుగులు తీయడంతో కోహ్లీ సెంచరీ పూర్తయింది. వన్డేలలో కోహ్లీకి ఇది 50వ సెంచరీ. తద్వారా సచిన్ వన్డేలలో సాధించిన 49 సెంచరీల రికార్డును బ్రేక్ చేశాడు. సెంచరీ ముగిసిన వెంటనే సౌథీ వేసిన 44వ ఓవర్లో భారీ షాట్ ఆడబోయి కాన్వేకు క్యాచ్ ఇచ్చాడు. ఇక అర్ధ సెంచరీ తర్వాత అయ్యర్ దూకుడు పెంచాడు. రచిన్ రవీంద్ర వేసిన 45వ ఓవర్లో రెండు సిక్సర్లు బాదిన అయ్యర్ సౌథ వేసిన 48వ ఓవర్లో తొలి బంతికి భారీ సిక్సర్ బాది 99 పరుగుల్లోకి వచ్చాడు. తర్వాత బంతికే సింగిల్ తీసి సెంచరీ పూర్తి చేశాడు. అయ్యర్‌కు ఇది బ్యాక్ టు బ్యాక్ సెంచరీ. ఈ మెగా టోర్నీలో రెండోది 67 బంతుల్లోనే అయ్యర్ సెంచరీ పూర్తయింది. బౌల్డ్ వేసిన 49 ఓవర్లో నాలుగో బంతికి బౌండరీ బాదిన అయ్యర్ మరుసటి బంతికే మిచెల్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. ఆఖరోలన కెఎల్ రాహుల్ 20 బంతుల్లో 39 నాటౌట్, 5 ఫోర్లు, 2 సిక్సర్లుతో ధాటిగా ఆడటంతో భార్ స్కోరు 390 మార్క్ దాటింది.

## వన్డేలో అత్యధిక సిక్సర్లతో
# రోహిత్‌శర్మ రికార్డు
### ప్రపంచ క్రికెట్‌లో ఒకే ఒక్కడు



**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** భారత క్రికెట్ జట్టు కెప్టెన్, హిట్ మ్యాన్ రోహిత్ శర్మ అరుదైన ఘన సాధించాడు. వన్డే ప్రపంచ కప్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాడిగా రికార్డులకు ఎక్కాడు. వాఖండే వేదికగా న్యూజిలాండ్‌తో బుధవారం జరిగిన వన్డే ప్రపంచ కప్ సెమీ ఫైనల్ మ్యాచ్‌లో మూడు సిక్సర్లు బాదిన తరువాత రోహిత్ ఈ ఘనత అందుకున్నాడు. ఈ క్రమంలో వెస్టిండీస్ విధ్వంసకర వీరుడు క్రిస్ గేల్ రికార్డుకు బ్రేకులు వేశాడు. వన్డే ప్రపంచ కప్‌లలో 34 ఇన్సింగ్స్‌ల్లో గేల్ 49 సిక్సులు కొట్టగా రోహిత్ శర్మ కేవలం 27 ఇన్నింగ్స్‌ల్లోనే 50 సిక్సర్లు కొట్టడం విశేషం. కాగా నడ్డే ప్రపంచ కప్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాళ్లుగా భారత్ జట్టుకు చెందిన రోహిత్ శర్మ 51 సిక్సర్లు, క్రిస్ గేల్ (వెస్టండీస్) 40 సిక్సర్లు, గ్లెన్ మాక్స్‌వెల్ (ఆస్ట్రేలియా) 43 సిక్సర్లు, ఏబీ డివిలియర్స్ (దక్షిణాఫ్రికా) 37 సిక్సర్లు, డేవిడ్ వర్నర్ (ఆస్ట్రేలియా) 37 సిక్సర్లు కొట్టి రికార్డులకు ఎక్కారు.

# వరల్డ్ కప్ కోసం ఎదురు చూపులు

### దేశ వ్యాప్తంగా పూజలు, హోమాలు, యాగాలు

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** ఈ ఏడాది వన్డే ప్రపంచ కప్ ఎంతో రసవత్తరంగా సాగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటి వరకూ లీగ్ దశ మ్యాచ్‌లు జరగ్గా ఇక నుండి అసలు పోరు మొదలైంది. ఇందులో భాగంగా ఎంపికైన నాలుగు మూడు జట్లు సెమీస్‌లో తలపడనున్నాయి. ఈ క్రమంలో ముంబాయి వాంఖడే స్టేడియం వేదికగా భారత్, న్యూజిలాండ్ మధ్య బుధవారం తొలి సెమీస్ జరిగింది. ఇందులో భారీ విజయం సాధించిన భారత్ జట్టు ఇక ఫైనల్‌కు వెళ్లనుంది. దీంతో దేశ మంతటా ఉన్న క్రికెట్ అభిమానులు వివిధ రకాలుగా తమ అభిమానాన్ని తెలుపుతున్నారు. ఇప్పటికే ముంబాయి వాంఖడే వేదికకు పెద్ద ఎత్తున అభిమానులు తరలివచ్చారు. ప్లకార్డులు, వరల్డ్ కప్ నమూనా, పోస్టర్లను చేత పట్టుకుని భారత్ జయహో అంటూ నినాదాలు చేశారు. ఇక రోహిత్ సేన గెలుపొంది వరల్డ్ కప్‌ను కైవసం చేసుకోవాలని కోరుతూ దేశ వ్యాప్తంగా క్రికెట్ అభిమానులు గుళ్లు, మసీదులు, చర్చిలతో పాటు, ఇతర మతాలకు చెందిన వారు తమ తమ దేవుళ్లను ప్రార్థనలు చేన్నారు. వివిధ ప్రాంతాల్లో హోమాలు, గంగా హారతులు, యాగాలు, క్రతువులు, పూజలు చేస్తున్నారు. ఇందులో భాగంగా మధురైలోని జల్లికట్టు రోటరీ క్లబ్‌కు చెందిన క్రికెట్ లవర్స్ ఆ క్లబ్ వేదికగా ప్రత్యేక పూజలు, హోమాలు చేస్తున్నారు. దేవుడి ముందు వరల్డ్ కప్ జట్టులో ఉన్న ప్లేయర్ల ఫొటోలు ఉంచి పూజలు నిర్వహిస్తున్నారు. ఇక వారణాసిలోని కొందరు అభిమానులు ఘాట్స్ వద్దకు వచ్చి గంగా దేవికి హారతులు ఇస్తున్నారు. క్రికెట్ బ్యాట్‌లతో పాటు, జాతీయ జెండాలు పట్టుకుని భారత్ టీమ్ గెలవాలంటూ ర్యాలీలు, ఊరేగింపులు జరుపుతున్నారు. అలాగే ఒడిశాలోని సైకత శిలిపన సుదర్శన్ కూడా తనదైన శైలిలో అభిమానాన్ని చాటుకున్నారు. పూరీ బీచ్ ఒడ్డున ఓ భారీ బ్యాట్ రూపంలో ఉన్న సైకత శిల్పాన్ని రూపొందించారు. దాని కింద భారత్ జటుకు ఆల్ ద బెస్ట్ అంటూ క్యాప్షన్ ఇచ్చారు.

# వరల్డ్ కప్‌లో రెండు సార్లు విశ్వ విజేత

### ఎనిమిది సార్లు సెమీస్ ఆడిన భారత్

### నాలుగు సార్లు గెలుపు, నాలుగు సార్లు ఓటమి

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** వన్డే ప్రపంచ కప్‌లో భారత్ సెమీఫైనల్స్‌లో విజయం సాధించింది. ముంబైలోని వాఖం డే స్టేడియంలో బుధవారం జరిగిన మ్యాచ్‌లో భారత్ 70 పరు గుల తేడాతో న్యూజిలాండ్‌ను మట్టి కరిపించింది. దీంతో ఇప్పటి వరకూ మొత్తం 8 వన్డేవరల్డ్ కప్‌మ్యాచ్‌లకు సంబంధించి సెమీస్ లో భారత్ పాల్గొన్నట్లయింది. వీటిల్లో నాలుగు సార్లు గెలుపు సాధించగా, మరో నాలుగు సార్లు భారత్ జట్టు ఓటమి పాలైంది. ఈ నేపథ్యంలో గత ఏడు సార్లు సెమీస్ ఎలా సాగిందో తెరచి చూస్తే వన్డే ప్రపంచ కప్‌లో జరిగిన టోర్నీల్లో భారత్ ఇప్పటి వర కూ మూడు సార్లు సెమీస్ గండం నుండి బయటపడి రెండు సారులన విశ్వ విజేతగా నిలిచింది. 1983 ప్రపంచ కప్ సెమీస్‌లో బలమైన ఇంగ్లాండ్ జట్టుపై 6 వికెట్ల తేడాతో కపిల్ డెవిల్స్ సంచ లన విజయం సాధించింది. ఆ తర్వాత ఫైనల్స్‌లో అరివీర భయం కరమైన వెస్టిండీస్ జట్టును చిత్తు చేసి తొలిసారి ప్రపంచ కప్‌ను ముద్దాడింది. 2003 సంవత్సరంలో జరిగిన వన్డే వరల్డ్ కప్ పోటీ ల్లో సౌరబ్ గంగూలీ సారథ్యంలో భారత్ జట్టు సెమీస్‌లో అడుగు పెట్టగా, ఆ మ్యాచ్‌లో కెన్యాను 91 పరుగుల తేడాతో ఓడించింది. కానీ తుది పోరులో మాత్రం ఆస్ట్రేలియా చేతిలో ఓటమిని చవి చూసింది. ఇక 2011 వరల్డ్ కప్‌లో ధోనీ సేన సెమీస్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై 29 పరుగుల తేడాతో గెలుపొంది, అదే ఊపు లో ఫైనల్లో శ్రీలంక జట్టును ఓటమిపాల్చేసి కప్పు కైవసం చేసు కుంది. అయితే 1987, 1996, 2015, 2019 సంవత్సరాల్లో జరిగిన వన్డ వరల్డ్ కప్ టోర్నీలో సెమీ ఫైనల్స్‌లో భారత్‌కు నిరాశ ఎదురైంది. 1983లో తొలిసారిగా వరల్డ్ కప్‌ను అందుకుని జోరు మీదున్న కపిల్‌సేన తదుపరి 1987 సంవత్సరంలో జరిగిన ప్రపంచ కప్ సెమీస్‌లో ఇంగ్లాండ్ చేతిలో 35 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఇక 1996 సంవత్సరంలో జరిగిన సెమీస్‌లో శ్రీలంక చేతిలో భారత్ పరాభవాన్ని ఎదుర్కొంది. 252 పరుగుల ఛేదనలో 34.1 ఓవర్లలో 120/8ను స్కోర్ చేసి భారత్ ఓటమి ఖాయమైన సమయంలో ఈడెన్ గార్డెన్స్‌లోని స్టాండ్స్‌లో ఉన్న ప్రేక్షకులు సీట్లకు నిప్పు పెట్టారు. అంతే కాకుండా మైదానంలో నీళ్ల సీసాలు, ఇతర వస్తువులను విసిరారు. దీంతో ఆ మ్యాచ్‌ను నిలిపివేసిన రిఫరీ శ్రీలంక జట్టును విజేతగా ప్రకటించాడు. కాగా గత రెండు ప్రపంచ కప్‌ల్లోనూ సెమీస్‌లోనే భారత్ ఓటమితో నిష్క్రమించాల్సి వచ్చింది. 2015 సంవత్సరంలో ధోనీ కెప్టెన్సీలో సెమీస్‌లో 95 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా చేతిలో ఓడమిపాలైంది. 329 పరుగుల ఛేదనలో 233 పరుగులకే భారత్ జట్టు కుప్పకూలింది. 2019 సంవత్సరం వరల్డ్ కప్‌లో విరాట్ కోహ్లీ సారథ్యంలో భారత్ జట్లు న్యూజిలాండ్‌పై 240 పరుగుల ఛేదనలో విజయానికి చేరువై ఆగిపోయింది. 18 పరుగుల తేడాతో కోహ్లీ సేన ఓటమి పాలైంది. 2015, 2019లోనూ ఛేదనలో అర్థ సెంచరీలతో పోరాడిన ధోనీ రెండు సార్లు రనౌట్‌గా వెనుదిరిగాడు.

# బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్ జోడీకి చుక్కెదురు

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** జపాన్ మాస్టర్స్ సూపర్-500 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్ జోడీకి తొలి రౌండ్‌లోనే చుక్కెదురైంది. భారత్ జోడీలోని సాత్విక్ సాయిరాజ్, చిరాగ్‌శెట్టిలు టాప్ సీడ్‌గా బరిలోకి దిగినా ఫలితం దక్క లేదు. ఈ బ్యాడ్మింటన్ టోర్నీకి జరిగిన మ్యాచ్‌లో 21-16, 18-21, 16-21 స్కోర్‌తో చైనీస్ తైపీకి చెందిన ప్రపంచ 21వ ర్యాంక్ జోడీలు చింగ్ యావో, యాంగ్ పొ హాన్ చేతిలో సాత్విక్, చిరాగ్‌లు ఓటమిని చవిచూశారు. గత ఏడాది ఫ్రెంచ్ ఓపెన్‌లో చైనీస్ తైపీ డోజీని ఓడించిన భారత్ జోడి అదే జోరును ఈ సారి కనపరచలేకపోయారు. పలుమార్లు ఆధిక్యం చేతులు మారిన నేపథ్యంలో ఎట్టకేలకు తైపీ జోడీ బ్యాడ్మింటన్ టోర్నీలో గేమ్‌ను గెలుచుకుని సమ ఉజ్జీగా నిలిచింది. ఇక నిర్ణయాత్మక మూడో గేమ్‌లో 6 పాయింట్ల వరకూ నువ్వా నేనా అన్నట్లు సాగినా ఆపై తైపీ జోడీకి ఎదురు లేక పోయింది. సింగిల్స్‌లో ప్రణయ్, లక్ష్య సేన్, ప్రియాంశు రజవత్, పివి సింధు బరిలోకి దిగారు.

# వాణిజ్యం

# ఎంఎస్‌సిఐలోకి టాటా మోటార్స్, పేటిఎం!

**ముంబై, నవంబరు 15:** మోర్గాన్ స్టాన్లీ కేపిటల్ ఇంటర్నేషనల్, ఎంఎస్‌సిఐ ఇండెక్స్‌లను రీజిగ్ చేసింది. భారతదేశం నుంచి తొమ్మిది స్టాక్‌లను దాని ఎమర్జింగ్ మార్కెట్స్ ఇండెక్స్‌కు జోడించింది. నవంబరు రెజిగ్‌లో ఎటువంటి స్టాక్‌లు తొలగించబడని మార్కెట్ల లో హాంకాంగ్‌తో పాటు భారతదేశం మాత్రమే ఉన్నాయి. భారతదేశానికి చెందిన టాటా మోటార్స్ ఇండెక్స్‌లో చోటు కల్పించనున్నారు. కొత్త మార్పులు నవంబరు 30, 2023 నుంచి అమల్లోకి వస్తాయి. ఎంఎస్‌సిఐ తన ప్రకటనలో పూర్తి కంపెనీ మార్కెట్ కేపిటలైజేషన్ ద్వారా ఎంఎస్‌సిఐ ఎమర్జింగ్ మార్కెట్స్ ఇండెక్స్‌కు మూడు అతిపెద్ద స్టాక్‌లను జోడించారు. టాటా మోటార్స్ ఇండియా, అమ్మన్ మినరల్ ఇంటర్నేషనల్ టిబికె పిటి సిజిఎన్ పవర్ కోఎ (చైనా) జోడించారు. టాటా మోటార్స్ టాటా గ్రూప్ ఆటోమొబైల్ కంపెనీ. ఆటో దిగ్గజం బుధవారం నాటు ఇంట్రాడే గరిష్ఠ స్థాయి రూ.661.45కు చేరింది. బిఎస్ఇలో యేడాది గరిష్ఠ స్థాయి రూ.677.90 కి చేరుకుంది. స్టాక్ గ్రీన్‌లో





ట్రేడవుతోంది. దీని మార్కెట్ విలువ రూ.2.19 లక్షల కోట్లకు పైగా ఉంది. ఇంకా ఫిన్‌టెక్ దిగ్గజం వన్97 కమ్యూనికేషన్స్ అకా పేటిఎం కూడా జాబితాలో ఉంది. ఇండస్ఇండ్ బ్యాంకు కేవలం ప్రైవేట్ బ్యాంకు మాత్రమే కాదు, జాబితాలో చేసిన ఏకైక భారతీయ బ్యాంక్‌గా ఉంది. ఇతర స్టాక్‌ల విషయానికి వస్తే ఎపిఎల్ అపోలో ట్యూబ్స్, మాక్రోటెక్ డెవలపర్లు, పెర్సిస్టెంట్ సిస్టమ్స్, పాలిక్యాబ్ ఇండియా, సుజ్లాన్ ఎనర్జీ ఉన్నాయి. ఇప్పటి వరకు 2023లో మల్టీ బ్యాగర్‌గా ఉద్భవించిన సుజ్లాన్ ఎనర్జీ మార్కెట్ విలువ యేడాది గరిష్ఠ స్థాయి రూ.40.50కి చేరుకుంది. ప్రపంచ పెట్టుబడి సంఘం కోసం సాధనాలు, సేవలు ఎంఎస్‌సిఐ గ్లోబల్ స్టాండర్డ్, ఎంఎస్‌సిఐ గ్లోబల్ స్మాల్ క్యాప్, ఎంఎస్‌సిఐ మైక్రో క్యాప్ ఇండెక్స్‌లు, ఎంఎస్‌సిఐ ఫ్రాంటియర్ మార్కెట్లు, ఎంఎస్‌సిఐ ఫ్రాంటియర్ మార్కెట్స్ స్మాల్ క్యాప్‌లతో సహా ఎంఎస్‌సిఐ ఈక్విటీ ఇండెక్స్‌ల కోసం నవంబర్ 2023 ఇండెక్స్ రివ్యూ ఫలితాలను ప్రకటించింది.

## కృత్రిమ మేధలోకి శాంసంగ్ 'గాస్'

**న్యూఢిల్లీ, నవంబరు 15:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) హవా నడుస్తున్న సమయంలో దాదాపు అన్ని సంస్థలు సొంతంగా 'ఏఐ' డివైజ్‌లను తయారు చేయడం ప్రారంభించాయి. తాజాగా ప్రముఖ ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల సంస్థ శాంసంగ్ కూడా ఏఐ సేవల్ని అందించేందుకు సిద్ధమైంది. యూజర్ల పనుల్ని సులభతరం చేయడంలో భాగంగానే గాస్ పేరుతో ఏఐ సేవల్ని ఆవిష్కరించింది. సియోల్‌లో జరిగిన శాంసంగ్ డెవలపర్ కాన్ఫరెన్స్ వార్షిక టెక్ సమావేశంలో కంపెనీ గాస్ ఏఐ మోడల్‌ను లాంచ్ చేసింది. గాస్ లాంగ్వేజ్, గాస్ కోడ్, గాస్ ఇమేజ్ వంటి సబ్ మోడల్స్‌లో ఏఐ సేవలు రానున్నాయి. ఇ-మెయిల్స్ రాయడం, కంటెంట్‌ను అనువదించడం వంటి పనులను సులభతరం చేయడం కోసం ఈ ఏఐ ఉపయోగపడుతుందని కంపెనీ తెలిపింది. అంతేకాకుండా ఈ సాంకేతికతతో వినియోగదారులు సృజనాత్మక పనులు చేయడానికి సాయపడుతుందని పేర్కొంది. అయితే శాంసంగ్ నుంచి రానున్న ట్యాబ్స్, స్మార్ట్‌ఫోన్లు, శాంసంగ్ ఎస్24లో ఈ ఏఐ సేవల్ని తీసుకురానున్నట్లు వెల్లడించింది. శాంసంగ్ ఎస్‌డిసి ఈవెంట్ మొదటిసారి 2014లో ప్రారంభమైంది. భవిష్యత్తులో తీసుకురానున్న సాంకేతికతలు, సేవల గురించి యేటా జరిగే ఈవెంట్లో ప్రకటిస్తుంది. ఈ యేడాది జరిగిన ఈవెంట్‌లో ఏఐ సేవల్ని గురించి ప్రస్తావించింది. వీటితో పాటూ గెలాక్సీ మొబైల్స్‌లో యుఐ ఫీచర్‌లు, నాలెడ్జ్ గ్రాఫ్‌ల గురించి కూడా చర్చించినట్లు తెలిపింది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు


**ముంబై, నవంబర్ 15:** సెన్సెక్స్ 742.06 పాయింట్ల భారీ లాభంతో 65,675.93వద్ద స్థిరపడింది. నిఫ్టీ 231.90 పాయింట్లు పెరిగి 19,675.45 వద్ద ముగిసింది. దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం భారీ లాభాలతో ముగిశాయి. ఉదయమే ఉత్సాహంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు రోజంతా ఆ జోరును కొనసాగించాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు మార్కెట్లకు దన్నుగా నిలిచాయి. అమెరికాలో అక్టోబర్ నెల ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడం సూచీల్లో సెంటిమెంట్‌ను పెంచింది. మరోవైపు యూకేలోనూ



గత నెల ద్రవ్యోల్బణం రెండేళ్ల కనిష్ఠానికి పడిపోయింది. వీటితోపాటు రిలయన్స్, ఇన్ఫోసిస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టైటన్ వంటి దిగ్గజ షేర్లు రాణించడమూ మార్కెట్లకు కలిసొచ్చింది. ఉదయం సెన్సెక్స్ 65,461.54 దగ్గర భారీ లాభాలతో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 65,747.65 దగ్గర గరిష్ఠాన్ని 65,373,50 వద్ద కనిష్ఠాన్ని నమోదు చేసింది. చివరకు 742.06 పాయింట్ల భారీ లాభంతో 65,675.93 దగ్గర స్థిరపడింది. నిఫ్టీ 19,651.40 దగ్గర ప్రారంభమై ఇంట్రాడేలో 19,693.20-19,579.65 మధ్య కదలాడింది. చివరకు 231.90 పాయింట్లు పెరిగి 19,675.45 దగ్గర ముగిసింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.13 వద్ద నిలిచింది. సెన్సెక్స్ 30 సూచీలో బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంక్, పవర్‌గ్రిడ్ షేర్లు మాత్రమే నష్టాల్లో ముగిశాయి. టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్, విప్రో, టాటా స్టీల్, టీసీఎస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంక్, జేఎస్ డబ్ల్యూస్టీల్, భారతీ ఎయిర్ టెల్, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు లాభాల్లో ముగిసాయి.

# టీచర్ శిక్షణకు యేటా బిలియన్ డాలర్లు వెచ్చించాలి

**బెంగళూరు, నవంబర్ 15:** నూతన విద్యా విధానం వేగంగా ఫలితాలిచ్చేలా చర్యలు తీసుకోవాలని ఇన్ఫోసిస్ నారాయణమూర్తి సూచించారు. అందుకోసం ఉపాధ్యాయుల శిక్షణ చాలా కీలకమని వివరించారు. ప్రాథమిక, మాధ్యమిక పాఠశాల ఉపాధ్యాయుల శిక్షణ కోసం ఏటా1బిలియన్ డాలర్లు వెచ్చించాలని ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు ఎన్ఆర్ నారాయణమూర్తి సూచించారు. 20ఏళ్లపాటు ఇది కొనసాగితే.. అద్భుతమైన ఫలితాలు సాధించొచ్చని అభిప్రాయపడ్డారు. 'ఇన్ఫోసిస్ సైన్స్ ఫౌండేషన్ ' బుధవారం నిర్వహించిన 'ఇన్ఫోసిస్ ప్రైజ్ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రతి సంవత్సరం ఈ పౌండేషన్ ఆరు రంగాల్లో విశేష కృషి చేసిన వారికి అవార్డులు అందిస్తోంది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానం వేగవంతమైన ఫలితాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని నారాయణమూర్తి సూచించారు. అందుకోసం భారత్ సహ ప్రపంచవ్యాప్తంగా సైన్స్, సాంకేతిక, గణితం, ఇంజినీరింగ్ రంగాల్లో విజయవంతమైన 10వేల మంది పదవీ విరమణ పొందిన




అధ్యాపకులను తీసుకురావాలని ఆయన తెలిపారు. వారితో దేశవ్యాప్తంగా 2,500 'ట్రైన్ ది టీచర్' కళాశాలలను నెలకొల్పాలని చెప్పారు. ఈ శిక్షణా కార్యక్రమాలు ఏడాది పొడవునా కొనసాగాలని సూచించారు. ప్రతి నలుగురు శిక్షకులు ఏటా 100 మంది ప్రాథమిక, 100 మంది మాధ్యమిక పాఠశాల ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వొచ్చని తెలిపారు. దీనికోసం ఏడాదికి 1బిలియన్ డాలర్ల చొప్పున 20 ఏళ్లకు 20 బిలియన్ డాలర్లు ఖర్చు చేయాల్సి ఉంటుందని చెప్పారు.

స్వయంగా ఒక ఉపాధ్యాయుడి కొడుకైన నారాయణ మూర్తి అధ్యాప కులు, పరిశోధకులకు మెరుగైన వేతనాలివ్వాలని సూచించారు. జపాన్, అమెరికా, ఆస్ట్రేలియా, ఐరాపా సమాఖ్య దేశాల తరహాలో నూతన ఉత్పత్తులు, సేవలు, ప్రక్రియలను అభివృద్ధి చేసే స్థాయికి భారత్ ఎదగాలని ఆకాంక్షించారు. కష్టపడేత్వం, ప్రామాణిక ఉత్పాదకత, క్రమశిక్షణ, ఆతృతతో కూడిన ఆలోచనా విధానం నుంచే ఆవిష్కరణలు సాధ్యమవుతాయని, వాటిని అలవర్చుకునే ప్రయత్నం చేయాలని ప్రోత్సహించారు. మరోవైపు భారత్ వేగంగా అభివృద్ధి చేందాలంటే యువత వారానికి కనీసం 70గంటలు పని చేయాలని నారాయణ మూర్తి ఇటీవల చేసిన వ్యాఖ్యలు పెద్ద ఎత్తున చర్చకు తెరతీసిన విషయం తెలిసిందే. 'ఇన్ఫోసిస్ సైన్స్ ఫౌండేషన్' ఏటా ఆరురంగాల్లో అవార్డులు ఇస్తోంది. విజేతలకు లక్ష డాలర్ల నగదుతో పాటు బంగారు పతకాన్ని బహుకరిస్తారు. ఈ సారి వివిధ విభాగాల్లో అవార్డులు పొందినవారి వివరాలివే. ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్, సచ్చిదానంద త్రిపాఠి, ఐఐటీ కాన్పూర్‌లో సస్టెయినబుల్ ఎనర్జీ ఇంజినీరింగ్ ఆచార్యులు, హ్యూమానిటీస్, జాహ్నవి,బెంగళూరు సైన్స్ గ్యాలరీ వ్యవస్థాపక డైరెక్టర్. లైఫ్ సైన్సెస్ అరుణ్ కుమార్ శుక్లా, ఐఐటీ కాన్పూర్‌లో బయోలాజికల్ సైన్సెస్, బయో సైన్సెస్ ఆచార్యులు, ఫిజికల్ సైన్సెస్ ముకుంద్ థట్టై, నేషనల్ సెంటర్ ఫర్ బయోలాజికల్ సైన్స్‌లో బయోకెమిస్ట్రీ.

# మార్కెట్లోకి వొడాఫోన్ 5జి నెట్‌వర్క్!

**ముంబై, నవంబరు 15:** దేశంలోని మూడో అతిపెద్ద టెలికం కంపెనీ వొడాఫోన్ ఐడియా యూజర్లకు గుడ్‌న్యూస్ చెప్పింది. త్వరలో భారత మార్కెట్లో 5జి నెట్‌వర్క్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెస్తున్నట్లు తెలిపింది. 5జి సేవలను ప్రారంభించనున్నట్లు వొడాఫోన్ ఐడియా కంపెనీ అధికారికంగా ప్రకటించలేదు. కానీ అధికారిక వెబ్‌సైట్ ప్రకారం, ఢిల్లీ, పుణెలోని నిర్దిష్ట ప్రాంతాల్లోని ప్రజలు ఇప్పటికే 'విఐ 5జి రేడీ సిమ్' ఉపయోగించి కనెక్షన్ పొందవచ్చు అని పేర్కొంది. దేశంలో వొడాఫోన్ ఐడియా 5జి సేవలకు ఊతం ఇచ్చేలా వొడాఫోన్ ఐడియా ఆగస్టులో 26జిహెచ్, 3.3జిహెచ్‌జెడ్ బ్యాండ్‌లను ఉపయోగించి పుణెలో 5జి సేవలను విజయవంతంగా పరీక్షించింది. అయితే గత యేదాది జులై నెలలో జరిగిన 5జి స్పెక్ట్రమ్ వేలంలో 17 టెలికం సర్కిళ్లను సొంతం చేసుకుంది. కానీ వాటిల్లో 15 సర్కిళ్లలో 5జి నెట్‌వర్క్‌ని అందించలేమని ఆ సంస్థ సిఇఒ అక్షయ్ మూంద్రా తెలిపారు. ఈ నేపథ్యంలో ఇండియా మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసి) ఈవెంట్లో వొడాఫోన్ ఐడియా నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కుమార్ మంగళం బిర్లా మాట్లాడుతూ, దేశంలో 5జి సేవల్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అంతేకాకుండా దశల వారీగా 4జి, 5జి సేవల్ని కస్టమర్లకు అందించేందుకు తాము కట్టుబడి ఉన్నామని అన్నారు. ఈ తరుణంలో వొడాఫోన్ 5జి సేవలు రానున్నాయనే నివేదికలతో టెలికం రంగంలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకోనున్నాయి.





# ఎస్ బ్యాంకు స్టాక్ ర్యాలీ..

**ముంబై, నవంబరు 15:** వరుసగా రెండవ రోజూ ఎస్ బ్యాంకు షేర్లలో ర్యాలీ కొనసాగింది. ఎస్ బ్యాంకు షేరు బుధవారం ఎన్ఎస్ఇలో ఒక్కో షేరు స్థాయికి రూ.19.65కు పెరిగింది. రెండు రోజుల్లో 12శాతం పెరుగుదల నమోదుచేసింది. స్టాక్ మార్కెట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఎన్‌పిఎ పోర్ట్‌ఫోలియోకు సంబంధించి సానుకూల పరిణామాల కారణంగా ఎస్‌బ్యాంకు షేరు ధర పెరుగుతోందని చెబుతున్నారు. జెపి ఫ్లవర్స్ ఎఆర్‌సికి ఎన్‌పిఎ పోర్ట్‌ఫోలియో అమ్మకం ద్వారా రూ.120 కోట్లు అందిస్తున్నట్లు ఎస్ బ్యాంకు ఇండియన్ ఎక్చేంజీలకు తెలియచేసిందని మార్కెట్ నిపుణులు తెలిపారు. 'ప్రైవేట్ రుణదాత భారతీయ స్టాక్ మార్కెట్ ఎక్చేంజీలకు ఎన్‌పిఎ పోర్ట్‌ఫోలియో అమ్మకం నుంచి రిడెంప్షన్ మొత్తాన్ని అందచేసినట్లు తెలియచేయడంతో బుధవారం ఎస్‌బ్యాంకు షేర్ ధర పెరిగింది. జెపి ఫ్లవర్స్ ఎఆర్‌సి, ప్రైవేట్ బ్యాంకు గత సంవత్సరం డిసెంబర్‌లో అభివృద్ధిలో గురించి తెలియచేసింది. కానీ ఇప్పుడు ఆ ఎన్‌పిఎ పోర్ట్‌ఫోలియో విక్రయం నుంచి రూ.120 కోట్ల రసీదు గురించి తెలియచేసింది' అని కూడా అన్నారు. ఎస్ బ్యాంకు షేర్లలో మరింత పెరుగుదలను అంచనా వేస్తూ, ఛాయిస్ బ్రోకింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుమీత్ బగాడియా మాట్లాడుతూ 'ఎస్‌బ్యాంకు షేర్లు ప్రస్తుతం ఒక్కో షేరు శ్రేణికి రూ.18.50 నుంచి రూ.22 వరకు ఉన్నాయి. ముగింపు ప్రాతిపదికన ఎగువ అడ్డంకిని ఉల్లంఘిస్తే, ఎస్ బ్యాంకు షేరు ధర సమీపకాలంలో ఒక్కో షేరు స్థాయికి రూ.25 వరకు పెరగవచ్చు. పోర్ట్‌ఫోలియోలో ఎస్ బ్యాంకు షేర్లను కలిగి ఉన్నవారు ఒక్కో షేరు స్థాయికి రూ.18 చొప్పున స్టాప్ లాస్‌ను కొనసాగించడం ద్వారా స్టాక్‌ను కొనసాగించవచ్చు.





Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.